
పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,చర్మవ్యాధులతోపాటు అన్ని రకాల రోగాలకు వనమూలికలతో వైద్యసేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము
నారాయణపేట రోడ్డు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :25 సంచిక :11 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు మంగళవారం 19 మే 2026 పేజీలు :12 వేల రూ5 /-


### జూన్ 25 నుండి జూలై 24 వరకు

## మీ ఓటు-మీ బాధ్యత..

**హైదరాబాద్, మే 18:**ఎన్నికల సంఘం ప్రస్తుతం ఓటర్ల జాబితాను అత్యంత శాస్త్రీయంగా పునర్వ్యవస్థీకరించే పనిలో ఉంది. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా, బోగస్ ఓట్లను తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సాగుతోంది. ముఖ్యంగా తెలంగాణలో జూన్ 25 నుండి జూలై 24 వరకు బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటినీ సందర్శించి ఓటర్ల వివరాలను ధృవీకరించనున్నారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 ఏళ్లు నిండిన వారందరూ కొత్తగా ఓటు నమోదు చేసుకోవడానికి అర్హులు.మీ ఇంటికి వచ్చే బూత్ లెవల్ అధికారి వద్ద మీ కుటుంబ సభ్యుల వివరాలు ఉన్న ప్రీ-ఫిల్డ్ ఫారమ్‌లు ఉంటాయి. మీ పేరు, తండ్రి/భర్త పేరు, పుట్టిన తేదీ , అడ్రస్ సరిగ్గా ఉన్నాయో లేదో చెక్ చేయండి. ఇంట్లో ఎవరైనా మరణించినా లేదా పెళ్లయి వేరే ప్రాంతానికి వెళ్లినా ఆ వివరాలను అధికారులకు తెలిపి జాబితా నుండి తొలగించాలి. మీరు 2002 తర్వాత మొదటిసారి ఓటు నమోదు చేసుకుంటున్నట్లయితే, పుట్టిన తేదీ , నివాస ధృవీకరణ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలి.



మీ ఓటును కాపాడుకోవడానికి 5 ముఖ్య సూత్రాలు

1. **ఆన్‌లైన్ వెరిఫికేషన్:** మీ ఓటు ఉందో లేదో తెలుసుకోవడానికి వెంటనే [voters.eci.gov.in](https://voters.eci.gov.in) వెబ్‌సైట్ లేదా Voter Helpline App ద్వారా చెక్ చేసుకోండి.
2. డ్రాఫ్ట్ రోల్ తనిఖీ: జూలై 31న విడుదలయ్యే - మిగతా3లో

### తెలంగాణలో

## నూకల జగడం..

**నల్గొండ మే 18:**నూకల జగడం ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. అటు రైతులకు, ఇటు రైస్ మిల్లర్లకు మధ్య ఇది తీవ్ర ఆందోళనకు కారణమవుతున్నది. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేస్తున్నా, తాము దింపుకోలేమంటూ కుండబద్దలు కొట్టినట్టుగా రైస్ మిల్లర్లు చెబుతున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, రైస్ మిల్లర్లకు ఎదురయ్యే కష్టాలను తొలగిస్తూ..సాఫీగా ధాన్యం కొనుగోళ్లు జరిపేలా చూసి, కావాల్సిన బియ్యాన్ని సేకరించాల్సిన కేంద్ర ప్రభుత్వం.. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పట్టించుకోకుండా, అసంబద్ధంగా రూపొందించిన నిబంధనల ఫలితమే.. ఈ నూకల జగడం. వాస్తవ పరిస్థితులను తెలిపినా, అటు కేంద్రం నుంచిగానీ.. ఇటు రాష్ట్రం నుంచిగానీ సానుకూల స్పందన రాకపోవడంతో చేసేదేమీ లేక రైస్ మిల్లర్లు సహాయనిరాకణకు దిగుతున్నారుఒక క్వింటాలు ధాన్యాన్ని మిల్లింగ్ చేసి ఎంతమేర బియ్యాన్ని ఇవ్వాలనేదానిపై రెండు రకాల పద్ధతులు ఉన్నాయి. ఇందులో పాత పద్ధతిలో అయితే.. ముడి బియ్యం (రా రైస్) విషయంలో 25 శాతం బ్రోకెన్ (నూక శాతం)తో



కలుపుకుని 67 శాతం బియ్యం ఇవ్వాలని నిబంధన ఉంది.అంటే క్వింటాలు ధాన్యం మిల్లింగ్‌చేసి 67 కిలోల రా రైస్ ఇవ్వాలన్నమాట. ఇందులో 25 శాతం వరకు నూకలు ఉండవచ్చు. అదే బాయిల్డ్ రైస్ విషయంలో అయితే 15 శాతం నూకలతో - మిగతా3లో

### యాదగిరిగుట్టకు

## ఎంఎంటీఎస్ విస్తరణ

**హైదరాబాద్, మే 18:**తెలంగాణలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన ఉప్పుగూడ, మలక్‌పేట రైల్వే స్టేషన్లలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అమృత్ భారత్ పథకం కింద రూ. 26 కోట్లతో ఉప్పుగూడ స్టేషన్‌ను డిసెంబర్ కల్లా ఆధునీకరిస్తామన్నారు. అలాగే ఎంఎంటీఎస్ రెండో దశలో భాగంగా భాగ్యనగరం నుంచి యాదగిరిగుట్ట వరకు రైలును పొడిగించనున్నట్లు ప్రకటించారు. గత 12 ఏళ్లలో రాష్ట్రంలో 347 కి.మీ. కొత్త రైల్వే లైన్లు వేసినట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణలో రైల్వే రంగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన దక్షిణ మధ్య రైల్వే



ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్‌లోని ఉప్పుగూడ రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న ప్రయాణికుల మౌలిక వసతుల కల్పన, ఆధునికీకరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కేంద్ర - మిగతా3లో

### వరి ధాన్యం,మొక్కజొన్న సేకరణలో

## ఇబ్బందులు కలగకుండా చూడాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం...

**కరీంనగర్:**ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ,మేడిపల్లి సత్యం, లైబ్రరీ చైర్మన్ సత్తు మల్లేష్ ,జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,అడిషనల్ కలెక్టర్,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,వివిధ విభాగాల అధికారులు, రైస్ మిల్లర్ అసోసియేషన్,లారీ అసోసియేషన్ ప్రతినిధులు.పాల్గొన్నారు.సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూరైస్ మిల్లర్ అసోసియేషన్,లారీ అసోసియేషన్ ప్రతినిధులు దాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తయ్యేలా సహకరించాలి.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు రాకుండా నాలుగు రోజుల క్రితం




ముఖ్యమంత్రి జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరగడానికి మొత్తం వ్యవస్థ పని చేస్తుంది.అధికారులు ధాన్యం కొనుగోలు లో నిమగ్నం అయి ఉన్నారు.కరీంనగర్ జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నులు అంచనా వేశాం 314 ధాన్యం కొనుగోలు సెంటర్లలో ఇప్పటికే 3 లక్షల మెట్రిక్ ధాన్యం వచ్చింది.జిల్లాకి నిర్దేశించిన లక్ష్యంగా ధాన్యం సేకరణ 100 శాతం పూర్తి చేయాలి. ఇప్పటి వరకు 1.58 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు పూర్తి చేశాం మిగిలిన 1.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలి.ఇప్పటి వరకు జిల్లాలో సేకరించిన ధాన్యంలో 63 శాతం 237.39 కోట్లు బ్యాంకుల ద్వారా పేమెంట్ జరిగింది.జిల్లా అధికార యంత్రాంగం సంపూర్ణ సహకారం - మిగతా3లో

### కవిత అరెస్ట్ అయితే కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేశారా

#### బీజేపీ రామచందర్ రావు

**హైదరాబాద్:**బండి భగీరథ్ అరెస్ట్ నేపథ్యంలో కేంద్రమంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చేయాలన్న బీఆర్ఎస్ డిమాండ్ పై బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. లిక్కర్ కేసులో కవిత అరెస్ట్ అయితే కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. ఈ-ఫార్ములా, కాళేశ్వరం కేసుల్లో ఇరుక్కుంటారనే భయంతో బీజేపీ పై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో ఇంటర్ ఫలితాల్లో అవకతవకల వల్ల 29 మంది ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు.



### సీఎంలతోనే

## హోంశాఖలు..



**హైదరాబాద్, మే 18:**ఈ దేశంలో కొత్త ట్రెండ్ పాలనలో సాగుతోంది. ముఖ్యమంత్రులే హోం వంటి పవర్ ఫుల్ శాఖలను స్వయంగా చూస్తున్నారు. నిజానికి రాష్ట్రాలలో కానీ కేంద్రంలో కానీ కీలకమైన శాఖగా నంబర్ టూగా హోం శాఖ ఉంటుంది. లా అండ్ ఆర్డర్ తో ముడి పడి ఉన్న ఈ శాఖ ఎంతో ఇంపార్టెంట్ గా ఉంటుంది. రాజకీయంగా కూడా ఈ శాఖకు ఉన్న గ్లామర్ వేరుగా ఉంటుంది. ఒక విధంగా చెప్పాలీ అంటే హోం మంత్రి అంటే వెయిటింగ్ చీఫ్ మినిస్టర్ అని గతంలో చెప్పుకునే వారు. సీనియర్ మోస్ట్ లీడర్ కి ఈ శాఖ కట్టబెట్టేవారు. అయితే మారిన ట్రెండ్ లో చూస్తే ముఖ్యమంత్రులే ఇంతటి బరువైన శాఖను చూస్తున్నారు. తామే ఆ భారాన్ని మోస్తున్నారు. ముందే చెప్పినట్లుగా లా అండ్ ఆర్డర్ ఇపుడు రాజకీయాలను ప్రభుత్వాల తలరాతను శాసిస్తోంది. దాంతో పాటు ప్రభుత్వంలో నంబర్ టూ గా వేరెవరికో చాన్స్ ఇచ్చి తలనొప్పులు తెచ్చుకోవడం ఎందుకు అదేదో వన్ టూ రెండూ తామే ఉండాలన్న ఆలోచన కూడా ఇటీవల కాలంలో ఎక్కువగా వస్తోంది. అందులే దేశంలో సగం రాష్ట్రాలలో ముఖ్యమంత్రులే హోం మంత్రులుగా ఉంటున్నారు. దళపతిగా వెండి తెరను ఏలిన విజయ్ ముఖ్యమంత్రి అయ్యాక కీలక శాఖలను మంత్రులకు కేటాయించారు. ఆయనతో పాటు తొమ్మిది మంది మాత్రమే ఈ నెల 10న ప్రమాణం చేశారు. వారందరికీ తాజాగా ఆయన శాఖలు ప్రకటించారు. అందులో కీలకమైన హోం శాఖను విజయ్ తన వద్దనే ఉంచుకోవడం విశేషం. దాంతో ఆయన హోం, - మిగతా3లో

### నెల రోజుల పాటు

## టీఆర్ఎస్ జెండా పండుగ

**తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) జెండా గద్దె మోడల్ ఆవిష్కరణ**

**తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవి**

**హైదరాబాద్:**రాష్ట్రవ్యాప్తంగా ఒకే మోడల్ లో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) జెండా గద్దెలు నిర్మిస్తున్నామని పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత తెలిపారు. బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన స్టేట్ జనరల్ బాడీ సమావేశంలో జెండా గద్దెల మోడల్ ను ఆవిష్కరించారు. మూడు ఫీట్ల ఎత్తు, రెండు ఫీట్ల వెడల్పుతో పార్టీ జెండా గద్దెలు నిర్మించాలని సూచించారు. పార్టీ జెండా గద్దె బేస్ ఒక ఫీట్ ఎత్తులో ఉంటుందని పైభాగం మరో రెండు ఫీట్ల ఎత్తులో ఉంటుందని తెలిపారు. జెండా గద్దె బేస్ కు గ్రీన్ కలర్.. పై భాగంలో ఉండే జెండా గద్దె కు ఎల్లో కలర్, దాని మధ్యలో తెలంగాణ మ్యాప్ బ్లూ కలర్ లో ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ మ్యాప్ మధ్యలో ఇంగ్లీష్ అక్షరాల్లో టీఆర్ఎస్ అని రాయాలని సూచించారు. జెండా గద్దె బేస్ గ్రీన్ కలర్ మధ్యలో తెలుగులో తెలంగాణ రక్షణ సేన అని రాయాలని సూచించారు. పార్టీ జెండా కలర్ కోడ్స్ కూడా తాము ఇచ్చిన విధంగానే చూసుకోవాలని.. అప్పుడే రాష్ట్ర వ్యాప్తంగా జెండాలన్నీ ఏకరూపంలో ఉంటాయని వెల్లడించారు. ఈనెల 20వ తేదీ నుంచి జూన్ 20 వరకు జెండా పండుగను నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.






### కేబీఆర్ పార్కు వద్ద చెట్ల నరికివేత...

## సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ పార్కు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో తదుపరి విచారణ వరకు చెట్లను కొట్టేయవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. పార్కు పరిధిలో పర్యావరణపరంగా సున్నిత ప్రాంతంలో 25 నుంచి 30 మీటర్ల పరిధిలో ఉన్న చెట్లను కొట్టివేయవద్దని ఆదేశించింది. ఈ పనుల కోసం పార్కు పరిధిలో సుమారు 1,300 చెట్లు నరికేస్తున్నారని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. చెట్లు తొలగించడానికి ప్రణాళిక ఏమైనా ఉందా? చెట్లు తొలగించకుండా నిర్మాణం చేయవచ్చా? అని న్యాయస్థానం ప్రశ్నించింది. అలాంటి ప్రణాళిక ఏమీ లేదని పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ప్రభుత్వమే చెట్లను తొలగిస్తోందని ఆరోపించారు. వాదనల అనంతరం ప్రతివాదులుగా రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూలై 27కు వాయిదా వేసింది.



## సంపాదకీయం

# ఎన్నాళ్లీ లీకులు

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు మహారాష్ట్రలోని నాసిక్ వైద్యుడు డాక్టర్ శుభం ను సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు. విచారిస్తున్న క్రమంలో దారుణమైన నిజాలు బయటపడుతున్నాయి. శుభం వైద్యుడిగా కొనసాగుతున్నాడు. కానీ ఒక్కరోజు కూడా మెడికల్ కాలేజీకి వెళ్లలేదు. ఇతడి స్వస్థలం నందగావ్. ఇతడు నాసిక్ ప్రాంతంలో కోచింగ్ కారిడార్ ప్రాంతంలో ఎస్సార్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నాడు. దాని నేమ్ బోర్డు లో శుభం పేరు ముందు డాక్టర్ అని రాసి ఉంటుంది. స్థానికంగా అతడు తనను తాను డాక్టర్గా పరిచయం చేసుకున్నాడు. అంతేకాదు ఎంబిబిఎస్, బిడిఎస్, బిహెచ్ఎంఎస్ వంటి మెడికల్ కోర్సులలో అడ్మిషన్ల కోసం ప్రయత్నాల సాగించే విద్యార్థులకు అతడు సలహాలు ఇస్తుంటాడు. 2021లో భోపాల్ సమీపంలోని సత్యసాయి యూనివర్సిటీలో బ్యాచ్లర్ ఆఫ్ ఆయుర్వేదిక్ మెడిసిన్ అండ్ సర్జరీ కోర్సు ఇతడు రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అయితే పోలీసులు విచారణలో ఆ యూనివర్సిటీ వీసీని సంప్రదించారు. అప్పుడు అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. కేవలం అడ్మిషన్ సమయంలోనే శుభం యూనివర్సిటీ కి వెళ్ళాడు. ఆ తర్వాత తరగతులకు హాజరు కాలేదు.నీట్ క్వశ్చన్ పేపర్ లీకేజీ వ్యవహారం ముందుగా రాజస్థాన్లో వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత విచారణ జరుగుతున్న కొద్ది అనేక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పేపర్ ను శుభం పదిలక్షలకు కొనుగోలు చేశాడు. కొరియర్ లో ప్రశ్నపత్రం వస్తే.. దానిని పిడిఎఫ్ లాగా మార్చాడు. ఆ తర్వాత దానిని గురుగ్రామ్ ప్రాంతంలో ఒక వ్యక్తికి 15 లక్షలకు అమ్మాడు. ఈ పేపర్ మొత్తం అనేక రాష్ట్రాలను చుట్టింది. పలువురు విద్యార్థులు రెండు నుంచి ఐదు లక్షల వరకు వెచ్చించి కొనుగోలు చేశారు. అయితే క్వశ్చన్ పేపర్ లీకేజీ బయటపడడంతో.. శుభం పరారీ లో ఉన్నాడు. తర్వాత తనను ఎవరు గుర్తుపట్టకుండా ఉండడానికి గుండు చేయించుకున్నాడు. అయితే పోలీసులు డిజిటల్ ఆధారాలు సేకరించి అతడిని అరెస్ట్ చేశారు. శుభం సోదరుడిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నీట్ ప్రశ్నాపత్రం లీక్ అనేది ఈ పరీక్ష రాసిన విద్యార్థుల గుండెల్లో దిగి న బాకు మాత్రమే కాదు, లక్షలాది జీవితా ల్లో ఒక్కసారిగా వెలుగు ఆరిపోవడం లాంటి ది కూడా. నెలల తరబడి కాదు, ఏళ్లుగా నిద్ర మానేసి, ఫోన్లు దూరం పెట్టి, పండుగలు వదిలేసి, తమ యౌవనాన్ని ప్రశ్నాపత్రాల మధ్య బంధించిన పిల్లలకు పరీక్ష రద్దు అనే రెండు మాటలు వార్తలా వినిపించవు. అవి గుండెలమీద పడే బరువులా అనిపిస్తాయి.పాపం, పుణ్యం తెలియకుండా కష్టాన్ని మా త్రమే నమ్ముకొని ఈసారి బాగా రాశామని, మంచి ర్యాంకు వస్తుందని ఫలితాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు ఇప్పుడు మళ్లీ సందిగ్ధంలో పడ్డారు. విద్యార్థుల కంటే ఎక్కువగా వారి తల్లిదండ్రులు తల్లడిల్లిపోతు న్నారు. పైసా పైసా కూడబెట్టి పిల్లలను చదివించారు. కొందరు బంగారం అమ్మారు. మరికొందరు పొలాలు తాకట్టు పెట్టారు.మధ్యతరగతి కుటుంబాల్లో డాక్టర్ అవ్వాలనే కల ఒక వృత్తిపై ఆశ మా త్రమే కాదు. అది ఒక తరాన్నే మార్చే ఆశ యం. ఇప్పుడు వారిని వెంటాడుతున్నది పరీక్ష రద్దయిందనే బాధ మాత్రమే కాదు, మళ్లీ అదే స్థాయిలో రాయగలమా? అనే భ యం కూడా. ఒక పరీక్షను మళ్లీ నిర్వహించడం సాధ్యమే కావచ్చు. కానీ, ఒకసారి విరి గిపోయిన మనసును తిరిగి అదే ధైర్యంతో నిలబెట్టడం అంత సులభం కాదు. పేపర్ లీక్ అయిందని, నిర్వహణలో లో పాలు జరిగాయని, అవకతవకలపై అనుమానాలు వచ్చాయని అధికారిక కారణాలు విని పించవచ్చు. కానీ, ఇక్కడ అసలు ప్రశ్న ఇం కొకటి ఉంది. దేశంలో అత్యంత కీలకమైన పరీక్షలలో ఒకటైన నీట్ను కూడా నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహించలేకపోతే వి ద్యార్థులు ఇంకేం నమ్మాలి? పరీక్షల మీద నమ్మకం కూలిపోవడమనేది కేవలం విద్యావ్యవస్థ సమస్య కాదు. అది సమాజ నైతికత కదలిపోతున్నదని చెప్పడానికి సంకేతం.ఎందుకంటే పరీక్షలు కేవలం మార్కులు ఇ వ్వవు. నువ్వు కష్టపడితే ముందుకు వెళ్లగలవనే విశ్వాసాన్ని కూడా ఇస్తాయి. ఇప్పుడు అ దే విశ్వాసం ముక్కలవుతోంది. దేశవ్యాప్తం గా ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు నీట్ రాస్తున్నారు. వారిలో చాలా మంది సాధారణ కుటుంబాల నుంచి వచ్చినవారే. వాళ్లకు ప్రతిభ ఒక్కటే మూలధనం.కానీ, ఇప్పుడు ఎక్కడో, ఎవరో వ్యవస్థను మోసం చేస్తే తన కష్టం వృథా అవుతుందా? అనే భయం పెరుగుతోంది. ఇది ఏ విద్యార్థికైనా అత్యంత ప్రమాదకరమైన మానసిక స్థి తి. ఎందుకంటే ఆశ కోల్పోయిన యువత ఇ చ్చే నిశ్శబ్దం కన్నా భయంకరమైనది మరొకటి ఉండదు.నీట్ చుట్టూ ఇప్పుడు మరో పెద్ద ప్రశ్న నిలుస్తోంది. కోట్లాది విద్యార్థుల భవిష్యత్తును ఒకే రోజు, ఒకే పరీక్షతో నిర్ణయించడం నిజంగా న్యాయమేనా? ఒక గ్రామంలో తె లుగు మీడియంలో చదివిన విద్యార్థి, అత్యం త ఖరీదైన కోచింగ్ తీసుకున్న నగర విద్యార్థితో ఒకేస్థాయిలో పోటీ పడుతున్నాడని చెప్పడం సులభం. కానీ, వాస్తవ పరిస్థితులు అంత సమానంగా లేవు. ఒకరికి టెస్ట్ సిరీస్లు, ప్రత్యేక శిక్షణ, డిజిటల్ సదుపాయా లు ఉంటే, మరొకరికి కనీసం సరైన విద్యుత్ సదుపాయం కూడా ఉండకపోవచ్చు.అయినా ఇద్దరికీ ఒకే మెరిట్ కొలమానం వర్తింపజేయడం నిజంగా సమానత్వమేనా? మెరిట్ అనే పదం వినడానికి గొప్పగా ఉంటుంది. కానీ ఆ మెరిట్ వెనుక కుటుంబ పరిస్థితి ఏమిటి? ఆర్థిక స్థితి ఏమిటి? అవకాశాలు ఎంతవరకు అందుబాటులో ఉన్నాయి? అ నే ప్రశ్నలూ ఉంటాయి. కొందరు కార్పొరేట్ కోచింగ్ సెంటర్లలో లక్షలు ఖర్చు చేసి సిద్ధమవుతుంటే, మరికొందరు ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వనరుల మధ్య చదువుతు న్నారు. పరీక్ష అందరికీ ఒకటే కావచ్చు. కానీ, అవకాశాలు మాత్రం అందరికీ ఒకేలా లేవు.నీట్ వంటి పరీక్షలు వచ్చిన తర్వాత విద్య అంటే జ్ఞానం అనే భావన క్రమంగా బలహీనపడుతోంది. ఇప్పుడు చాలామంది విద్యా ర్థులు పాఠాన్ని అర్థం చేసుకోవడానికి కాదు, ప్రశ్నకు సరైన సమాధానం గుర్తుపెట్టుకోవడానికి మాత్రమే చదువుతున్నారు. పాఠశా లలు విద్య నేర్పే స్థలాలుగా కాకుండా, పరీక్షలకు సిద్ధం చేసే గదులుగా మారిపోతున్నా యనే విమర్శలు పెరుగుతున్నాయి. కోట్ల రూపాయల కోచింగ్ పరిశ్రమ విద్యార్థుల ఆశలను మాత్రమే కాదు, వారి భయాలను కూడా వ్యాపారంగా మార్చేసిందిఉదయం నుంచి రాత్రి వరకు టెస్టులు, ర్యాంకులు, పోలికలు, ఒత్తిళ్లు... ఇవన్నీ కలిసి విద్యార్థి బాల్యాన్ని మెల్లగా మింగేస్తున్నాయి. డాక్టర్ కావాలనే కల ఇప్పుడు చాలామందికి సేవాభావం కంటే బతుకుపోరాటంగా మారిపో యింది. ఈ వ్యవస్థలో పిల్లలు చదువుకుం టూ పెరగడం లేదు. కేవలం ఒత్తిడి మధ్య పెద్దవాళ్లు అవుతున్నారు.

నీట్ గురించి మాట్లాడేటప్పుడు మనం మార్కులు, ర్యాంకులు, సీట్ల గురించి ఎక్కువగా మాట్లాడతాం. కానీ, విద్యార్థుల మాన సిక ఆరోగ్యం గురించి చాలా తక్కువగా చర్చిస్తాం. ఒక విద్యార్థి సంవత్సరాల కష్టం ఒక్క పరీక్షపై ఆధారపడినప్పుడు, అతని మనసులో భయం కలగడం సహజం. 'ఫలితం రాకపోతే నా విలువ ఏమిటి?' అనే ప్ర శ్న చాలామంది పిల్లల్ని కుంగదీస్తోంది. బ యటికి కనిపించేది చదువు మాత్రమే.కానీ వారు తమ మనస్సులలో ఒంటరితనం, ఆందోళన, నిరాశతో కూడిన యుద్ధం చేస్తున్నారు. పరీక్ష రద్దు వార్త వచ్చిన క్షణంలో కొందరు ఆగ్రహం వ్యక్తం చేసి ఉండొచ్చు. కొందరు ఏడ్చి ఉండొచ్చు. కానీ, ఇంకా ప్రమాదకరమైన స్పందన మరొకటి ఉంది. అది నిశ్శబ్దం. ఎందుకంటే చాలామంది పిల్ల లు ఇప్పుడు అలసిపోయారు; కేవలం చదువుతో కాదు, నిరంతర ఒత్తిడితో. ఇప్పుడు చేయాల్సింది మళ్లీ పరీక్ష నిర్వహించడం మాత్రమే కాదు. ముందుగా విద్యార్థుల నమ్మకాన్ని తిరిగి నిర్మించాలి. తప్పు ఎక్కడ జరిగిందో స్పష్టంగా చెప్పాలి. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. విచారణలు పారదర్శకంగా జరగాలి. ఎందుకంటే రహస్యంగా జరిగే విచారణలు అనుమానాలను మరింత పెంచుతాయి. పరీక్షా నిర్వహ ణ వ్యవస్థను సాంకేతికంగా మరింత భద్రం గా మార్చాలి. ప్రశ్నాపత్రాల రవాణా నుంచి పర్యవేక్షణ వరకు ప్రతి దశలో డిజిటల్ ట్రాకింగ్ ఉండాలి.అంతకంటే ముఖ్యంగా, ఒకే పరీక్షతో జీవితాన్ని నిర్ణయించే విధానం గురించి దేశవ్యాప్తంగా పెద్ద చర్చ ప్రారంభం కావాలి. స్కూల్ విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలా? బహుళ దశల మూల్యాంకనం అవసరమా? రాష్ట్ర విద్యావ్యవస్థల పాత్ర పెరగాలా? అనే ప్రశ్నలపైనా చర్చ జరగాల్సిన అవసరం ఉంది.విద్యార్థులకు ప్రత్యేక మద్దతు, స్థానిక భాషల్లో నాణ్యమైన వనరులు అందుబాటులోకి రావాలి. అలాగే ప్రతి కీలక పరీక్ష తర్వాత విద్యార్థులకు, తల్లిదండ్రులకు మానసిక కౌన్సెలింగ్ సపోర్ట్ కూ డా అవసరం. ఎందుకంటే పిల్లలు విఫలమవుతున్నది చదువులో కాదు, ఒత్తిడిని ఒం టరిగా మోయడంలో.దేశ భవిష్యత్తు పరీక్షా హాళ్లలో కూర్చు న్న ఆ పిల్లల చేతుల్లోనే ఉంది.

# బిస్వా లోగో మార్పు...

**కోల్ కత్తా మే 18:**ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నవారికి సొంత రాష్ట్రం మీద విపరీతమైన ప్రేమ ఉండాలి. ఓటు వేసి గెలిపించిన ప్రజల మీద అపారమైన గౌరవం ఉండాలి. మాతృభూమి అభివృద్ధి కోసం రకరకాల పనులు చేయాలి. అలాంటివారు జనాల్లో ఉండిపోతారు. జనాల మదిలో శాశ్వతంగా నిలిచిపోతారు. కానీ కొంతమంది అధికారంలోకి రాకముందు మాతృ భూమిని ప్రేమిస్తారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ద్వేషాన్ని పెంచుకొని ఇష్టానుసారంగా ప్రవర్తిస్తారు. చివరికి జనాలు వద్దని ఓడిస్తే.. తలవంచుకుంటారు. ఇప్పుడు ఈ పరిస్థితి పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి వచ్చింది.బెంగాల్ రాష్ట్రాన్ని 15 సంవత్సరాల పాటు మమత బెనర్జీ పరిపాలించారు.. 15 సంవత్సరాల కాలంలో మమత ఎంత చేయాలో అంత చేశారు. మెజారిటీ ప్రజల మనోభావాలను దెబ్బతీశారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు తెర లేపారు. చివరికి తాను ముఖ్యమంత్రిగా ఉన్న పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ఔన్నత్యాన్ని కూడా దెబ్బతీశారు. ఇప్పుడు బిజెపి ప్రభుత్వం ఆ




మూలాలను తొలగిస్తోంది. శుభ్రమైన బెంగాల్ రాష్ట్రాన్ని నిర్మిస్తోంది. ఒక ముక్కలోఎచెప్పాలంటే బెంగాల్ రాష్ట్రంలో స్వచ్ఛభారత్ చేస్తోంది.మమత బెంగాల్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బిస్వా బంగ్లా అనే లోగోను ఏర్పాటు చేశారు. దీనిని రాష్ట్ర చిహ్నంగా ప్రకటించారు. 2013 సెప్టెంబర్ 16న బిస్వా బంగ్లా బ్రాండ్ లోగోను మమత మొదలుపెట్టారు. బి అనే బెంగాలీ అక్షరం చుట్టూ సంస్కృతి.. సంప్రదాయాలు.. చేతి వృత్తులకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా ఈ లోగో రూపొందించారు. పశ్చిమ బెంగాల్లో మమత పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ లోగో అధికారిక బ్రాండింగ్ చిహ్నంగా ఉండేది.బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ లోగో స్థానంలో కొత్త లోగోను తెచ్చారు.. మన దేశ జాతీయ చిహ్నమైనఅశోక స్తంభాన్ని ఆ లోగో స్థానంలో ఏర్పాటు చేస్తున్నారు. బెంగాల్ రాష్ట్రంలో ఉన్న సాల్ట్ లేక్ స్టేడియంలో బిస్వా బంగ్లా లోగోను తొలగించి దాని స్థానంలో జాతీయ చిహ్నాన్ని అమర్చారు. అయితే ఇదిఇక్కడితోనే ఆగిపోలేదు.. బెంగాల్ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విభాగాలలో ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిజిటల్ వేదికలలో కూడా దీనిని ఏర్పాటు చేస్తున్నారు. బిజెపి ప్రభుత్వం ఈ లోగోలో తెలుపు, నీలం రంగుల స్థానంలో కాషాయం రంగును జత చేసింది.

## ఉప్పల్ రింగ్ రోడ్డు మార్గంలో

# ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, మే 18:**ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల కారణంగా ఉప్పల్ రింగ్ రోడ్డు మార్గంలో నేటి నుంచి మూడు నెలల పాటు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. వరంగల్ వైపు వెళ్లే రహదారిని మూసివేయడంతో వాహనాలను జీఎస్ఐ, బీరప్పగడ్డ, ఉప్పల్ భగాయత్, ఓఆర్ఆర్ మార్గాలకు మళ్లించారు. ఉప్పల్, యాదగిరిగుట్ట బస్టాప్లను నల్లచెరువు కట్టకు మార్చారు. హబ్సిగూడ-నాగోల్ మార్గానికి ఎలాంటి ఆంక్షలు లేవు. భారీ వాహనాలను హయాత్నగర్, ఘట్కేసర్ ఓఆర్ఆర్ మీదుగా మళ్లించారు.హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులకు అలర్ట్. ఉప్పల్--నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు గాను ఉప్పల్ రింగ్ రోడ్డు పరిధిలో నేటి (ఆదివారం) నుంచి మూడు నెలల పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, రాచకొండ ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ప్రకటించారు. ఉప్పల్ సర్కిల్లో వరంగల్ వైపు వెళ్లే ప్రధాన రహదారిని ఆదివారం నుంచి తాత్కాలికంగా మూసివేయనున్నారు. నిర్మాణ సామగ్రి తరలింపు, పిల్లర్ల ఏర్పాటు పనుల దృష్ట్యా ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా భారీ ఎత్తున దారి మళ్లింపులు చేపట్టారు. ఇందులో భాగంగా ఉప్పల్ సర్కిల్లో ఉన్న వరంగల్ బస్టాప్, యాదగిరిగుట్ట బస్టాప్లను తాత్కాలికంగా



నల్లచెరువు కట్ట సమీపానికి మార్చారు.రామంతాపూర్ లేదా హబ్సిగూడ వైపు నుంచి వరంగల్ మార్గంలో వెళ్లే వాహనాలను జీఎస్ఐ వద్ద దారి మళ్లించనున్నారు. ఈ వాహనాలు పిస్తా హౌస్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ వెనుక భాగం నుంచి బీరప్పగడ్డ మీదుగా వరంగల్ జాతీయ రహదారిని చేరుకోవాల్సి ఉంటుంది. అలాగే నాగోల్, ఎల్బీనగర్ వైపు నుంచి వరంగల్ వెళ్లే వాహనాలు హయాత్నగర్ మీదుగా పెద్ద అంబర్పేట్ వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు పైనుంచి లేదా సర్వీస్ రోడ్డు మార్గంలో ఘట్కేసర్ వద్ద వరంగల్ జాతీయ రహదారికి చేరుకోవాల్సి ఉంటుంది. వరంగల్ వైపు నుంచి హైదరాబాద్ నగరంలోకి వచ్చే వాహనాలను మేఫీల్ హోటల్ వద్ద దారి మళ్లించనున్నారు. ఈ వాహనాలు ఉప్పల్ భగాయత్ మీదుగా నాగోల్ సర్వీస్ రోడ్డులోకి ప్రవేశించి నాగోల్ ఫ్లైఓవర్ వద్ద యూటర్న్ తీసుకుని నగరం లోపలికి రావాల్సి ఉంటుంది.వరంగల్ నుంచి వచ్చే భారీ సరుకు రవాణా వాహనాలను ఓఆర్ఆర్ మీదుగా హయత్నగర్కు మళ్లిస్తారు. అదేవిధంగా వరంగల్కు వెళ్లే భారీ వాహనాలను కూడా హయత్నగర్, ఓఆర్ఆర్ మీదుగా ఘట్కేసర్కు మళ్లించనున్నారు. ఇక పీర్జాదిగూడ వైపు నుంచి సికింద్రాబాద్ వెళ్లే వాహనాలు ఉప్పల్ జంక్షన్ రాకముందే ఉన్న లక్ష్మారెడ్డి కాలనీ మీదుగా ప్రయాణించి ఉప్పల్ మెట్రో స్టేషన్ వద్ద ఉన్న మాస్టర్ చెఫ్ రెస్టారెంట్కు చేరుకోవాలి. అక్కడ యూ-టర్న్ తీసుకుని సికింద్రాబాద్ వైపు వెళ్లాల్సి ఉంటుంది. పీర్జాదిగూడ నుంచి నాగోల్ వెళ్లాలన్నా.. నాగోల్ నుంచి వరంగల్ వైపు వెళ్లాలన్నా.. ఉప్పల్ భగాయత్ లేఔట్ మార్గాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు సూచించారు. కాగా, హబ్సిగూడ నుంచి నాగోల్ వైపు వెళ్లే వాహనాలకు ఎలాంటి ఆంక్షలు లేవని ఆ మార్గం యథాతథంగా కొనసాగుతుందని ఎంఎంసీ కమిషనర్ స్పష్టం చేశారు. రాబోయే మూడు నెలల పాటు వాహనదారులు పోలీసులకు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని కోరారు.

# ఒకప్పుడు అప్రతిహతం.. నేడు హతం!

దేశంలో కమ్యూనిజం సిద్ధాంతాలను బలోపేతం చేసిన కమ్యూనిస్టు పార్టీలు.. తాజా ఎన్నికలతో కనుమరుగయ్యాయి. ప్రజా పాలనలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన సీపీఐ, సీపీఎం పార్టీలు.. పలు రాష్ట్రాల్లో అధికారం చలాయించాయి. అయితే.. ఒక్కొక్క దశలో ఎదురైన అనేక సంఘర్షణల కారణంగా కాలానికి అనుగుణంగా దూసుకుపోయే తత్వాన్ని అలవరుచుకోని కామ్రెడ్లు.. ప్రజా క్షేత్రంలో తమను తామే ఓడించుకుని.. అధికారానికి దూరమయ్యారు. తాజాగా కేరళలో ఎల్డీఎఫ్ కూటమి సైతం ఓటమి పాలవడంతో దేశంలో ఎక్కడా కమ్యూనిస్టుల ప్రభుత్వం లేకుండా పోయింది. మొత్తం 36 రాష్ట్రాల్లో ఎక్కడా కమ్యూనిజం ప్రభావం కూడా కనిపించకపోవడం గమనార్హం. 1980వ దశకంలో, సీపీఐ(ఎం) నేతృత్వంలోని వామపక్ష పార్టీలు కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్లను ఏకకాలంలో పాలించాయి. లోక్సభలోనూ సత్తా చాటాయి. 2004లో 60కి పైగా సీట్లు గెలుచుకుని అత్యున్నత స్థాయికి చేరుకున్నాయి. భారత్-అమెరికా అణు ఒప్పందంపై లోక్సభలో దాదాపు 60 మంది ఎంపీలు ఉన్న వామపక్ష కూటమి మద్దతు ఉపసంహరించుకోవడంతో, మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం బలపరీక్షను ఎదుర్కోవలసి వచ్చింది. ఇది అప్పట్లో పెను సంచలనంగా మారింది.పశ్చిమ బెంగాల్లో 1977 నుండి 2011 వరకు వామపక్ష కూటమి అధికారంలో ఉంది. ఈశాన్య రాష్ట్రం త్రిపురను 1993 నుండి 2018 వరకు పాలించింది. ఇక, కేరళలో ప్రతి ఐదేళ్లగా అధికారంలో ఉన్న ఎల్డీఎఫ్ తాజా ఎన్నికల్లో అధికారం కోల్పోయింది. 1977లో పశ్చిమ బెంగాల్లో సీపీఐ(ఎం) అధికారంలోకి వచ్చింది. తద్వారా ఏ రాష్ట్రంలోనైనా ఏ పార్టీకి దక్కని సుదీర్ఘ నిరంతర పాలనకు నాంది పలికింది. జ్యోతి బసు 23 సంవత్సరాలకు పైగా ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2000లో బుద్ధదేబ్ భట్టాచార్య సీఎం అయ్యారు. ఆ తర్వాత వామపక్షాలు మరో 11 సంవత్సరాల పాటు బెంగాల్ను పాలించాయి.ఈశాన్య రాష్ట్రం త్రిపురలో 1993 నుండి 2018 వరకు వామపక్షాలు అధికారం దక్కించుకున్నాయి. 1993లో రాష్ట్రంలో వామపక్షాలు ఘనవిజయం సాధించాయి. అసెంబ్లీలోని 60 స్థానాలకు గాను సీపీఐ(ఎం) ఒక్కటే 44 స్థానాలను గెలుచుకుంది. 1998 వరకు దశరథ్ దేబ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆ తర్వాత మాణిక్ సర్కార్ బాధ్యతలు స్వీకరించి 20 సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగారు. త్రిపురలో 25 ఏళ్ల వామపక్ష కూటమి పాలన 2018లో బీజేపీ అనూహ్యంగా ఓడించడంతో ముగిసింది. 2023లో బీజేపీ విజయాన్ని పునరావృతం చేసింది.కేరళలో సీపీఐ(ఎం) పేలవమైన ప్రదర్శనతో వామపక్షాల చివరి కంచుకోట కూలిపోయింది. ప్రస్తుత ఓట్ల లెక్కింపు సరళి ప్రకారం, ఈ దక్షిణ రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ సునాయాసమైన ఆధిక్యాన్ని సాధించింది. 2016లో అధికారంలోకి వచ్చిన పినరయి విజయన్ నేతృత్వంలోని సీపీఐ(ఎం) లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్) ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోయింది. 1977 తర్వాత తొలిసారిగా భారతదేశంలో కమ్యూనిస్ట్ ముఖ్యమంత్రి లేక పోవడం గమనార్హం. మరో వైపు దేశవ్యాప్తంగా కార్మికులు, కర్షకుల ఉద్యమా లకు పెట్టింది పేరుగా ఈ పార్టి ప్రాభవం దక్కించుకుంది. గత వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమాల చరిత్ర మహోన్నతమైనది. రష్యా అక్టోబర్ విప్లవ ప్రభావంతోనే ఇండియాలో కూడా 1925లోనే రాడికల్ హ్యూమనిస్టు యయన్.రాయ్, దత్,యస్ఏ డాంగే, తదితర కార్మిక నేతల నేతృత్వంలో "కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా" సీపీఐ కి అంకురార్పణ జరిగింది. ఆనాటి బ్రిటిష్ వలసవాదులు కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించడంతో అప్పట్లో రహస్యంగా పనిచేయవలసి వచ్చింది. దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టులు ఎన్నెన్నో ఉద్యమాలు చేసారు. గ్రామీణ రైతాంగ ఉద్యమాలు మొదలు, పట్టణ పారిశ్రామిక కార్మికుల ఉద్యమాలు, సింగరేణి, ఆర్టీసీ కార్మికులు , ఉపాధ్యాయ, బ్యాంకు, రైల్వే, ఆర్టీసీ , ఎలక్ట్రిసిటీ , టెలిఫోన్, ప్రభుత్వ ఉద్యోగులైతేనేమి, బీడీ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులైతేనేమి, ఇళ్ల స్థలాల ఉద్యమాలైతే నేమి , జీతాలు, కూలీలు, బోనసులు, పని పరిస్థితుల మెరుగుదల మొదలైన వన్నీ కోట్లాది ప్రజలకు అందిన మేరకు అవన్నీ కమ్యూ నిస్టు ఉద్యమాల ఫలితాలే. లక్షలాది కమ్యూనిస్టు కార్యకర్తల , నాయకుల త్యాగాల ఫలితమే నేడు అమలులో ఉన్న ప్రావిడెంటు ఫండ్ , పెన్షన్, సెలవులు, 8 గంటల పని, తదితర సౌకర్యాలు. ఆదివాసీ గిరిజనులకు,పేదలకు కొన్నయినా భూములు దక్కాయంటే కమ్యూనిస్టులు, నక్సలైట్లు, మావోయిస్టులు, వేలాది మంది ప్రాణ త్యాగాలతో సాధించి పెట్టినవే. ఇంతటి మహత్తర ఉద్యమాల చరిత్ర వేల వేల పేజీలు వేలాది పుస్తకాలుగా డాక్యుమెంట్లుగా రికార్డయి వున్నాయి.నిజానికి కాంగ్రెస్ పార్టీ గురించి చాలా మంది చర్చిస్తారు. కానీ, కాంగ్రెస్ కంటే కూడా ముందుగానే గ్రామాల్లో పరిఢవిల్లిన పార్టీ సీపీఐ అంటే ఆశ్చర్యం వేస్తుంది. ఏ గ్రామానికి వెళ్లినా.. నాలుగు రోడ్ల కూడలిలో ఎర్ర జెండా ఎగరేసే దిమ్మెలు దర్శనమిస్తాయి.కనీసంలో కనీసం పది మంది అయినా.. నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో కనిపిస్తారు. అలా ఒకప్పుడు ప్రాభవాన్ని సంతరించుకున్న పార్టీ, పశ్చిమబెంగాల్, కేరళ, త్రిపుర తదితర రాష్ట్రాల్లో అధికారంలోకి కూడా వచ్చింది. నైజాం రాజరికం ఉన్న తెలంగాణ రాష్ట్రం లో భూస్వామ్య శృంఖలాలు తెంచడంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర కీలకమైనది.ఆంధ్రమహాసభ కార్యక్రమం లో రహస్యంగా ప్రవేశించి గ్రంథాలయ ఉద్యమం,రాత్రి బడులు లాంటి చిన్న చిన్న సంస్కరణలు ద్వారా రైతాంగ ఉద్యమానికి పునాదులు వేసింది.చివరకు అది 'తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం' గా మారి ఐదు లక్షల గ్రామాలకు ఎర్రజెండా విస్తరించింది."దున్నే వానికే భూమి"కీలక నినాదం ను ముందుకు తేవడం ద్వారా దేశంలో భూసంస్కరణలు అమలు జరపడానికి కమ్యూనిస్టుల పోరాటమే మూలం.సైద్ధాంతిక గందరగోళం మధ్య సరైన పంథాలో పయనం సాగించలేకపోయిన భారత కమ్యూనిస్ట్ పార్టీ 1964లో రెండుగా చీలింది. సీపీఐ నుంచి కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) సీపీఎం పార్టీ అవతరించింది. సీపీఐకి చంద్ర రాజేశ్వరరావు, నల్లమల్ల గిరి ప్రసాద్, సీపీఎంకు పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య లాంటి దిగ్గజాలు నేతృత్వం వహించారు. కమ్యూనిస్టు పంథా విషయంలో తిరిగి సీపీఎం పార్టీలో తలెత్తిన విభేదాల మూలంగా 1967లో మరో చీలికకు దారితీసి 'నక్సల్ బరీ 'గ్రామంలో తలెత్తిన తిరుగుబాటుతో (భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్టు, లెనినిస్ట్ పార్టీ ,సీపీఐ(ఎంఎల్)గా ఉనికిలోకి వచ్చింది.బెంగాల్ నక్సల్బరీ రైతాంగ ఉద్యమం విభేదాలలోనే చారుమజుందార్, కానుసన్యాల్, వినోద్ మిశ్రా లాంటి నేతలు నక్సలైట్ ఉద్యమానికి బాటలు వేశారు. ఆంధ్రప్రదేశ్ లో దేవులపల్లి వెంకటేశ్వరరావు,తరిమల నాగిరెడ్డి, చంద్ర పుల్లారెడ్డి,పైలా వాసుదేవరావు, కొండపల్లి సీతారామయ్య లాంటి నేతలు పనిచేశారు. కమ్యూనిస్టు ఉద్యమంలో నిజానికి1948 నుండే చీలికలు మొదలయ్యాయి. 1948లో శిబ్దాశ్ ఘోష్ విడిపోయి వేరే పార్టీని ఉద్యమాలను నిర్మించారు. అది నేటికీ బలమైన ట్రేడ్ యూనియన్ గా జాతీయ స్థాయిలో కొనసాగుతుంది. నేటికి కూడా కమ్యూనిస్టులు అనేక చీలికలు పేలికలు కావడంతో వారి ఉద్యమాలు కొన్ని ప్రాంతాలకే పరిమితమయ్యాయి. తెలుగు రాష్ట్రాల్లోనే సీపీఐ ఎంఎల్ లో అనేక చీలికలు కనిపిస్తాయి. జనశక్తి, ప్రజాపంథా, ప్రతిఘటన, ప్రజాప్రతిఘటన, లిబరేషన్, న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీ యూసీసీఆర్ఐ ఎంఎల్ ఇలా చెప్పుకుంటూ పోతే పదుల సంఖ్యలో చీలికలుగా కమ్యూనిస్టు పార్టీ ముక్కలుచెక్కలైంది.నేడు వివిధ పార్టీలుగా , గ్రూపులుగా ఉన్నప్పటికీ వారంత కమ్యూనిస్టు వారసులే అని పేర్కొనవచ్చు. రష్యా, చైనా తదితర తమ్యూనిస్టు దేశాలు కూడా మార్కెట్ ఎకానమీలో భాగమై ముందుకు సాగుతున్నారు. అంబేద్కర్, నెహ్రూ, లోహియా , కమ్యూనిస్టులు ఎంతో ఆశలు పెట్టుకున్న నేషనలైజేషన్ స్థానంలో యూ టర్న్ తీసుకొని ప్రపంచీకరణ పేరిట ప్రయివేటీకరణ ముందుకు సాగుతున్న దశ. ఎన్నో ఉద్యమాలతో సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానం స్థానంలో తిరిగి పన్నెండు, పద్నాలుగంటల పని విధానం చాపకింది నీరులా ముందుకు వస్తున్నది. సంఘటిత శక్తుల్లో నీరసం ఆవహించింది. వందేళ్లలో ఊహించని వారెందరో ఆర్థిక వ్యవస్థలో ఎదిగి రాజకీయాలను నిర్దేశిస్తున్నారు. కార్మిక వర్గాన్ని సమిష్టి పారిశ్రామిక వర్గంగా ఎదిగించాలనే ఆలోచన చేయకపోవడం వల్ల కమ్యూనిస్టు లకు సొంత వనరులు , సొంత లాబీలు తగ్గి పోయాయి. కమ్యూనిస్టు పార్టీలకు అనేక ఆంక్షలు ఉన్నా శ్రామికుల సమ్మెలు, రైతాంగ ఉద్యమాలలో పార్టీ గ్రూపులు పనిచేస్తూనే వస్తున్నాయి.

# త్వరలో హైదరాబాద్ మెట్రో రద్దీకి చెక్..

**ఇక ప్రయాణం సుఖమయం**

**హైదరాబాద్ మెట్రోకు 60 కొత్త కోచ్‌లు**

**ప్రయాణికుల రద్దీని తగ్గించేందుకు ప్రభుత్వ కీలక నిర్ణయం**

**బెంగళూరు బీఈఎంఎల్‌తో ఒప్పందానికి రంగం సిద్ధం**

**15 నెలల్లో కోచ్‌ల సరఫరాకు సంస్థ హామీ**

**పెరగనున్న రైళ్ల ఫ్రీక్వెన్సీతో ప్రయాణికులకు ఊరట**



హైదరాబాద్ నగరంలో మెట్రో ప్రయాణికులకు త్వరలోనే పెద్ద ఊరట లభించనుంది. నిత్యం ప్రయాణికుల రద్దీతో కిక్కిరిసిపోతున్న మెట్రో రైళ్లలో ఇబ్బందులకు చెక్ పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుమారు 60 కొత్త కోచ్‌లను కొనుగోలు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు అవసరమైన ప్రక్రియను వేగవంతం చేసింది. బెంగళూరుకు చెందిన ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ (బీఈఎంఎల్) నుంచి ఈ కోచ్‌లను కొనుగోలు చేయనున్నారు. ఈ వారంలోనే హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ, బీఈఎంఎల్ మధ్య అధికారిక ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని మూడు కారిడార్లలో మొత్తం 56 రైళ్లు సేవలందిస్తున్నాయి. ఒక్కో రైలుకు మూడు కోచ్‌లు మాత్రమే ఉండటంతో ప్రతిరోజూ ప్రయాణించే దాదాపు 5 లక్షల మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ఎల్బీనగర్ – మియాపూర్, నాగోల్ – రాయదుర్గం మార్గాల్లో రైళ్లలో నిలబడటానికి కూడా చోటు దొరకని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలోనే అదనపు కోచ్‌ల కొనుగోలు అనివార్యంగా మారింది. ఆర్డర్ ఇచ్చిన నాటి నుంచి కేవలం 15 నెలల వ్యవధిలోనే కొత్త కోచ్‌లను సరఫరా చేస్తామని బీఈఎంఎల్ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. గతంలో రద్దీని అధిగమించేందుకు నాగ్‌పూర్ మెట్రో నుంచి కొన్ని కోచ్‌లను లీజుకు తీసుకోవాలని ప్రయత్నించినా, సాంకేతిక కారణాలతో అది ముందుకు సాగలేదు. అయితే, ఇటీవల హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి రావడంతో కోచ్‌ల కొనుగోలుకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. దీంతో బీఈఎంఎల్‌కు ఆర్డర్ ఇచ్చే ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. 2015లో సుమారు రూ.1800 కోట్లతో దక్షిణ కొరియాకు చెందిన హ్యుందాయ్ రొటెమ్ సంస్థ నుంచి మెట్రో కోచ్‌లను కొనుగోలు చేశారు. ఇప్పుడు కొత్త కోచ్‌ల తయారీ కోసం హ్యుందాయ్ తమ సాంకేతికతను బీఈఎంఎల్‌కు బదిలీ చేసేందుకు అంగీకరించింది. దేశంలోని అనేక మెట్రో ప్రాజెక్టులకు విజయవంతంగా కోచ్‌లను సరఫరా చేసిన అనుభవం బీఈఎంఎల్‌కు ఉంది. ఈ 60 కొత్త కోచ్‌లు అందుబాటులోకి వస్తే, రద్దీ మార్గాల్లో రైళ్ల ఫ్రీక్వెన్సీ పెరగడంతో పాటు ప్రయాణికులకు సీటింగ్ సామర్థ్యం కూడా పెరుగుతుంది. ఫలితంగా మెట్రో ప్రయాణం మరింత సౌకర్యవంతంగా, సుఖవంతంగా మారనుంది.

# జూన్ 25 నుండి జూలై 24 వరకు మీ ఓటు-మీ బాధ్యత..

- మొదటి పేజీ తరువాయి



ముసాయిదా ఓటర్ల జాబితాలో మీ పేరు ఉందో లేదో తప్పనిసరిగా చూసుకోవాలి. పేరు లేకపోతే వెంటనే ఫారం-6 ద్వారా దరఖాస్తు చేయాలి.

3. మార్పులు చేర్పులు: ఓటు కార్డులో తప్పులుంటే ఫారం-8 ద్వారా సరిదిద్దుకోవచ్చు. అడ్రస్ మారినా ఇదే ఫారం ఉపయోగపడుతుంది.

4. డూప్లికేట్ ఓట్ల తొలగింపు: ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు ఉండటం నేరం. కాబట్టి మీ పాత నివాసంలో ఓటును తొలగించి, ప్రస్తుత నివాసంలో మాత్రమే ఉండేలా చూసుకోండి.

5. గుర్తింపు కార్డు మీ వద్ద ఓటర్ ఐడీ కార్డు ఉన్నంత మాత్రాన మీకు ఓటు ఉన్నట్లు కాదు. జాబితాలో పేరు ఉంటేనే మీరు ఓటు వేయగలరు. సాంకేతికత సాయంతో సులభంగా..మీరు ఇంటి వద్దే ఉండి కూడా ఓటర్ సేవలను పొందవచ్చు. ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా మీ అప్లికేషన్ స్టేటస్‌ను ట్రాక్ చేయవచ్చు. బూత్ లెవల్ అధికారుల ఫోన్ నంబర్లు కూడా ఈ యాప్‌లో అందుబాటులో ఉంటాయి. ఒకవేళ బీఎల్ఓలు మీ ఇంటికి రాకపోతే, మీరే స్వయంగా వారిని సంప్రదించి వివరాలు అందించవచ్చు. ఓటర్ల జాబితాలో మీ పేరును భద్రపరుచుకోవడం మీ బాధ్యత అని మర్చిపోవద్దు.

ముఖ్యమైన తేదీలు (తెలంగాణ/ఏపీ అంచనా):

ఇంటింటి సర్వే: జూన్ 25 - జూలై 24, 2026.

ముసాయిదా జాబితా విడుదల: జూలై 31, 2026.

అభ్యంతరాల స్వీకరణ: ఆగస్టు 30, 2026 వరకు.

తుది జాబితా ప్రచురణ: అక్టోబర్ 1, 2026

# వరి ధాన్యం,మొక్కజొన్న సేకరణలో ఇబ్బందులు కలగకుండా చూడాలి

- మొదటి పేజీ తరువాయి

అందిస్తుంది మిల్లులు , లారీలు యజమానులు సహకరించాలి ధాన్యం అనుగుణంగా లారీల సంఖ్య పెంచాలి.కొనుగోలు కేంద్రాల్లో,మిల్లుల వద్ద హామలీల కొరత లేకుండా చూసుకోవాలి.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుకు ధాన్యం తెచ్చి రోజుల తరబడి ఉండడం వల్ల రైతులకు ఇబ్బందులు వచ్చాయి.ధాన్యం కొనుగోలు లో హామలీల కొరత లేకుండా చూసుకోవాలి.ధాన్యం సేకరణలో రవాణా ఇబ్బందులు లేకుండా పోలీస్ , రవాణా శాఖ అధికారులు,లారీ అసోసియేషన్ సమన్వయం చేసుకొని పని చేయాలి.ధాన్యం సేకరణ లో గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి, ఏఈవో,మండల స్థాయిలో ఎంపీడీఓ, ఎమ్మార్వో,డివిజన్ స్థాయిలో ఆర్డీవో,జిల్లా స్థాయిలో సివిల్ సప్లయ్, డిసివో, మెప్మా, డిఆర్డిఏ,సహకార సంఘాల , రెవెన్యూ,పోలీస్, రవాణా శాఖ సమన్వయం చేసుకొని పని చేయాలి.

# పది రోజుల్లో రూ.100 పెరిగిన చికెన్



**హైదరాబాద్ మే 18:**తెలుగు రాష్ట్రాల్లో నాన్‌వెజ్ ప్రియులకు చికెన్ ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. రోజురోజుకు పెరుగుతున్న ధరలతో చికెన్ ప్రియులు షాకవుతున్నారు. ముఖ్యంగా మేలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో చికెన్ ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. సాధారణంగా మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే చికెన్ రేట్లు, కేవలం 10-15 రోజుల్లోనే కిలోపై రూ.100 వరకు పెరగడం సామాన్యుడికి పెద్ద భారంగా మారింది. ప్రస్తుతం మార్కెట్‌లో స్కిన్‌లెస్ చికెన్ ధర కిలో రూ. 350 నుండి రూ. 370 మార్కును దాటగా, కొన్ని ప్రాంతాల్లో రూ. 400 వరకు కూడా విక్రయిస్తున్నారు.ఫాం కేజీ కోడి ధర 115 రూపాయలు ఉంది.. డ్రెస్సెడ్ చికెన్ 220 -- 240 వరకు.. స్కిన్ లెస్ రూ.250 వరకు ఉంది.. హైదరాబాద్ నగరంలో కేజీ చికెన్ ధర రూ.270 వరకు విక్రయిస్తున్నారు. గుడ్లు డజన్ రూ. 72 వరకు ఉంది. అయితే.. ప్రాంతాల వారీగా చికెన్ ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.. ఆదివారం కూడా దాదాపుగా ఇవే ధరలు కొనసాగుతాయని కోళ్ల ఫాం యజమానులు, చికెన్ వ్యాపారస్థులు చెబుతున్నారు.వేసవి ఎండల తీవ్రత: ఈ ఏడాది వేసవి ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరగడం పౌల్ట్రీ రంగాన్ని దెబ్బతీసింది. విపరీతమైన వేడి తట్టుకోలేక కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. దీనివల్ల ఫారాలలో కోళ్ల ఉత్పత్తి, బరువు గణనీయంగా తగ్గిపోయాయి. ఎండల దెబ్బకు నష్టాలు వస్తుండటంతో పౌల్ట్రీ రైతులు కూడా కొత్త బ్యాచ్‌ల పెంపకంపై పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఉత్పత్తి తగ్గిపోవడంతో మార్కెట్‌కు కోళ్ల సరఫరా చాలా వరకు క్షీణించింది. అయితే, ఇదే సమయంలో పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల సీజన్ నడుస్తుండటంతో చికెన్‌కు డిమాండ్ భారీగా పెరిగింది. సప్లై తక్కువగా ఉండి, డిమాండ్ ఎక్కువగా ఉండటంతో ధరలకు రెక్కలు వచ్చాయి.వీటికి తోడు నిర్వహణ ఖర్చులు పెరగడం వల్ల.. చికెన్ ధరలు పెరిగాయని వ్యాపారస్థులు చెబుతున్నారు.ఈ ధరల పెరుగుదల మరో 15 నుండి 20 రోజుల పాటు ఇలాగే కొనసాగే అవకాశం ఉందని, జూన్ మొదటి వారంలో వర్షాలు పడి వాతావరణం చల్లబడిన తర్వాతే రేట్లు తగ్గుముఖం పడతాయని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్ విస్తరణ...

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమృత్‌భారత్ స్టేషన్ పథకం కింద ఉప్పుగూడ రైల్వేస్టేషన్‌ను రూ. 26 కోట్ల భారీ బడ్జెట్‌తో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ పనులన్నింటినీ రాబోయే డిసెంబరు నాటికి పూర్తి చేసి ప్రజలకు, స్థానిక ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు ఆయన మలక్‌పేట రైల్వేస్టేషన్‌ను కూడా సందర్శించి, అక్కడ జరుగుతున్న ప్రగతి పనుల వేగాన్ని సమీక్షించారు.నగర ప్రయాణికులకు తీపి కబురు అందించారు. హైదరాబాద్ నగర శివార్లకు రవాణా సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ఎంఎంటీఎస్ రెండో దశ ప్రాజెక్టులో భాగంగా నగరంలోని ప్రధాన మార్గం నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ రైలు సర్వీసులను పొడిగించనున్నట్లు ప్రకటించారు. దీనివల్ల నిత్యం వేలాది మంది భక్తులకు, ఉద్యోగులకు తక్కువ ఖర్చుతో కూడిన సురక్షిత ప్రయాణం లభిస్తుందన్నారు. గత పాలకుల హయాంతో పోలిస్తే.. గడిచిన 12 ఏళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 347 కిలోమీటర్ల మేర నూతన రైల్వేలైన్లను నిర్మించిందని చెప్పారు. అనేక మార్గాలను విద్యుద్దీకరణ, డబ్లింగ్ పూర్తి చేసిందని ఈ సందర్భంగా ఆయన గణాంకాలతో వివరించారు.హైదరాబాద్‌లోని సబర్బన్ స్టేషన్ల రూపురేఖలను మార్చడమే ధ్యేయంగా కేంద్రం నిధులు కేటాయిస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఉప్పుగూడ, మలక్‌పేట వంటి స్టేషన్లలో కేవలం ప్లాట్‌ఫారాల పొడిగింపు మాత్రమే కాకుండా.. ఆధునిక వెయిటింగ్ హాళు,, మెరుగైన లైటింగ్ వ్యవస్థ, ఎస్కలేటర్లు, లిఫ్టులు, దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలు, సుందరమైన స్టేషన్ ముఖద్వారాలను నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. రైల్వే స్టేషన్ల అభివృద్ధి ద్వారా స్థానిక ప్రాంతాల్లో వ్యాపార, ఆర్థిక కార్యకలాపాలు కూడా పుంజుకుంటాయని, డిసెంబర్ నాటికి ఈ పనులు పూర్తయితే భాగ్యనగర ప్రజలకు అత్యుత్తమ ప్రయాణ అనుభూతి లభిస్తుందని మంత్రి వెల్లడించారు.

# సీఎంలతోనే హోంశాఖలు..

- మొదటి పేజీ తరువాయి


పోలీస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖల ప్రత్యక్ష బాధ్యతలను స్వయంగా నిర్వహించనున్నారు. ఒక విధంగా ముఖ్యమంత్రిగా బాధ్యలతో పాటు హోం శాఖ కూడా కీలకమే కానీ విజయ్ మాత్రం ప్రతిష్టగా తీసుకుని తమిళనాడులో లా అండ్ ఆర్డర్ కి తానే పూర్తి బాధ్యత వహించాలని అనుకుంటున్నారు. : ఇక తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయితే మొదటి నుంచి తన వద్దనే హోం శాఖను ఉంచుకున్నారు. తెలంగాణా కాంగ్రెస్ లో ఎంతో మంది సీనియర్లు ఉన్నారు. కానీ ముఖ్యమంత్రి ప్రత్యేక ఆసక్తితో శ్రద్ధతో ఈ శాఖను రెండున్నరేళ్ళుగా చూస్తున్నారు.ఆయన స్వయంగా హోం శాఖను నిర్వహిస్తూ రాష్ట్రంలోని శాంతిభద్రతలు సాధారణ పరిపాలన విభాగాలను పర్యవేక్షిస్తున్నారు. అలా గట్టి హోం మంత్రిగానే పేరు తెచ్చుకున్నారు. ఇక మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మహారాష్ట్ర హోం మంత్రిగానూ కొనసాగుతున్నారు. ఆయన ముఖ్యమంత్రిగా తన విధులతో పాటు ఈ పదవిని కూడా నిర్వహిస్తున్నారు. ఒక చాలెంజ్ గా ఆయన స్టేట్ లో లా అండ్ ఆర్డర్ ని నడిపిస్తున్నారుమమతా బెనర్జీని దించేసి పశ్చిమ బెంగాల్ కి తొమ్మిదవ ముఖ్యమంత్రిగా తాజాగా ప్రమాణం చేసిన సువేందు అధికారి హోం మంత్రిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఆయన రాష్ట్ర హోం కొండ ప్రాంతాల వ్యవహారాల విభాగ శాఖలను చూస్తున్నారు. బెంగాల్ లో లా అండ్ ఆర్డర్ కత్తి మీద సాము లాంటిది. దాంతో పాటు ఢీ అంటే ఢీ గా రాజకీయం సాగుతుంది. దాంతో సువేందు అధికారి ఈ అతి ముఖ్య బాధ్యతలను తానే భుజాల మీద వేసుకున్నారు. మంత్రి షేర్ చేసిన క్రేజీ వీడియో వైరల్ ఇక దక్షిణాన కేరళం రాష్ట్రానికి నిన్నటిదాకా ముఖ్యమంత్రిగా పనిచేసిన పినరయి విజయన్ మొదటి రెండవ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వాలు రెండింటిలోనూ హోం మంత్రిగా తానే పనిచేశారు.ఆయన హోం శాఖతో పాటు సాధారణ పరిపాలన, నిఘా సమాచార సాంకేతిక శాఖలను కూడా తన వద్దే ఉంచుకుని రాష్ట్రాన్ని ముందుకు నడిపారు. ఇదే తీరున చూస్తే మధ్యప్రదేశ్‌కు ప్రత్యేకంగా హోం మంత్రి ఎవరూ లేరు. ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ స్వయంగా హోం శాఖను నిర్వహిస్తూ వస్తున్నారు. అలాగే ఉత్తర ప్రదేశ్‌కు ప్రత్యేకంగా హోం మంత్రిని తీసుకోలేదు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వయంగా హోం శాఖను నిర్వహిస్తున్నారు. వీరంతా అదే దారిలో : అంతే కాదు పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ప్రస్తుతం హోం వ్యవహారాలు న్యాయ శాఖలను నిర్వహిస్తున్నారు. ఆయన మార్చి 2022 లో మంత్రివర్గాన్నిఏర్పాటు చేసినప్పటి నుంచి హోం మంత్రిత్వ శాఖ తన వద్దనే ఉంచుకున్నారు. బీహార్ కి కొత్త ముఖ్యమంత్రి అయిన సామ్రాట్ చౌదరి హోం, సాధారణ పరిపాలన, క్యాబినెట్ సెక్రటేరియట్, విజిలెన్స్, పౌర విమానయానం, ఎన్నికలు వంటి కీలకమైన, అత్యంత ప్రాధాన్యత గల పోర్ట్‌ఫోలియోలను పర్యవేక్షిస్తున్నారు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో ఇతర క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేకంగా కేటాయించని అన్ని శాఖలను కూడా ఆయన తన వద్దే ఉంచుకున్నారు. ఇలా అనేక మంది ముఖ్యమంత్రులు హోం శాఖ తమ వద్దనే ఉంచుకున్నారు.

# నిజామాబాద్ జిల్లాకు రేవంత్ రెడ్డి పంగనామాలు పెట్టారు: ధర్మపురి అర్వింద్

**మహేశ్ గౌడ్‌ను అణగదొక్కాలనేది రేవంత్ కుట్ర అన్న అర్వింద్**

**అందుకే నిజామాబాద్ జిల్లాను పట్టించుకోవడం లేదని ఆరోపణ**

**కోమటిరెడ్డిని సీఎం చేయాలన్న అర్వింద్**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై నిజామాబాద్ ఎంపీ, బీజేపీ నేత ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లాను పూర్తిగా విస్మరించి ప్రజలకు 'పంగనామాలు' పెట్టారని మండిపడ్డారు. ముఖ్యంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను రాజకీయంగా అణగదొక్కాలనే కుట్రతోనే, ఆయన సొంత జిల్లా అయిన నిజామాబాద్‌కు రేవంత్ రెడ్డి మొండిచేయి చూపించారని ఆరోపించారు. జిల్లాకు ఇంత అన్యాయం జరుగుతుంటే మహేష్ కుమార్ గౌడ్ ఇంకా ఏ ముఖం పెట్టుకుని ఇక్కడ తిరుగుతున్నారంటూ అరవింద్ ఘాటుగా ప్రశ్నించారు. నిజామాబాద్ నగరానికి ఔటర్ రింగ్ రోడ్ ఇస్తామని నాడు హామీ ఇచ్చి, నేడు ఆ ఊసే ఎత్తకుండా ప్రజలను మోసం చేస్తున్నారని, దీనికి ప్రజలే త్వరలోనే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. నిజామాబాద్ నగరంలో మౌలిక వసతుల కల్పన, డ్రైనేజీ పనుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అర్వింద్ విమర్శించారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల కోసం రూ. 162 కోట్లు అవసరం కాగా, ప్రభుత్వం కేవలం రూ. 10 కోట్లు మాత్రమే కేటాయించిందని, కనీసం 25 శాతం పనులు కూడా పూర్తి కాలేదని వివరించారు. దేవుళ్ళకు ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చకుండా మోసం చేసిన రేవంత్ రెడ్డికి, ప్రజలను మోసం చేయడం ఒక లెక్కా అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ హయాంలో ఈ డ్రైనేజీ పనులు ఎప్పటికీ పూర్తికావని ఆయన కుండబద్దలు కొట్టారు. బుల్లెట్ రైల్ కారిడార్, 'ఫ్యూచర్ సిటీ' వ్యవహారాల్లో కూడా ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని, గతంలో నగరాన్ని అప్‌గ్రేడ్ చేస్తానన్న కేసీఆర్‌నే నమ్మని ప్రజలు, ఇప్పుడు రేవంత్ రెడ్డి చెబుతున్న లేని ఫ్యూచర్ సిటీని అస్సలు నమ్మరని చురకలు అంటించారు. ఇదే సమయంలో కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలు, జాతీయ పరిణామాలపై అర్వింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# తెలంగాణలో నూకల జగడం..

- మొదటి పేజీ తరువాయి

68 శాతం బియ్యాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నిబంధనల ప్రకారం కొంత ఇబ్బందికి అవకాశం ఉన్నా.. కిందామీద పడి రైస్ మిల్లర్లు నిబంధనల ప్రకారమే బియ్యం ఇస్తూ వస్తున్నారు. అయితే తాజాగా (రబీ)లో మరో 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేసేలా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒప్పించారు. అందుకు అనుగుణంగానే సాధారణంగా ఉండే కోటాకు అదనంగా మరో 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేసి తీసుకునేందుకు కేంద్రం (ఎఫ్‌సీఐ) అంగీకరించారు. హమ్మయ్య అని అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కానీ.. అక్కడే అసలు తకరారు మొదలయ్యింది.అదనంగా తీసుకునే 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం విషయంలో ఒక క్వింటాలు ధాన్యానికి ఇవ్వాల్సిన బియ్యం విషయంలో కేంద్రం పాత పద్ధతిని పక్కన పెట్టి కొత్త మార్గదర్శకాలను, నిబంధనలను రూపొందించి.. వాటి ప్రకారమే బియ్యం ఇవ్వాలంటూ హుకుం జారీచేసింది.దీనిని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లకు పురమాయించింది. రా రైస్ విషయంలో 10 శాతం నూకలతో.. 67 శాతం బియ్యాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే బాయిల్డ్ రైస్ విషయంలో 5 శాతం నూకలతో 68 శాతం బియ్యాన్ని ఇవ్వాలని కేంద్రం నిబంధనలను రూపొందించింది.నిజానికి పాత పద్ధతిలో రారైస్ అయితే 25 శాతం బ్రోకెన్, బాయిల్డ్ రైస్ అయితే 15 శాతం బ్రోకెన్‌తో బియ్యం ఇవ్వడానికి రైస్ మిల్లర్లకు కాస్త ఇబ్బంది అయినా.. పాటిస్తూ వస్తున్నారు. అయితే అదనంగా 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం విషయంలో ఈ నిబంధనలను పూర్తిగా మార్చివేసి రా రైస్ అయితే 10 శాతం నూకతో.. బాయిల్డ్ రైస్ అయితే 5 శాతం నూకతో ఇవ్వాలని కేంద్రం విధించిన నిబంధనలను పేర్కొంటూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడంతో రాష్ట్రంలోని రైస్ మిల్లర్ల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్టయ్యింది.వాస్తవంగా ఉష్ణోగ్రతల ప్రభావాన్ని పరిగణలోకి తీసుకోకుండా సిద్ధంచేసిన నిబంధనలు పాటించడం ఈ రబీలో కష్టమని మిల్లర్లు తేల్చి చెబుతున్నారు. సాధారణంగా 36 డిగ్రీల ఉష్ణోగ్రత వరకు రా రైస్ అయితే 25 శాతం నూకతో 67 శాతం బియ్యాన్ని.. బాయిల్డ్ రైస్ అయితే 15 శాతం నూకతో 68 శాతం బియ్యాన్ని ఇవ్వవచ్చు. కానీ.. ప్రస్తుతం రాష్ట్రంలో 43 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు భగ్గుమంటున్నాయి.ఈ వేసవిలో 46 డిగ్రీలకుపైగా కూడా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోందికూడా. ఈ నేపథ్యంలో అత్యధిక ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు ధాన్యం మిల్లింగ్ చేస్తే.. 25 శాతానికి మించి నూకలు వస్తాయని.. అప్పుడు 67 శాతం రైస్, 68 శాతం బాయిల్డ్ రైస్ రావు. మరి ప్రభుత్వానికి బియ్యాన్ని ఎలా ఇవ్వాలని మిల్లర్లు అడుగుతున్నారు. అందుకే తాము పీకల్లోతు నష్టాల్లో ముంచే అవకాశం ఉన్న ఈ నిబంధనల ప్రకారం బియ్యాన్ని ఇవ్వలేమని కరాకండిగా చెబుతూ.. జిల్లాల వారీగా, రాష్ట్ర స్థాయిలోనూ అధికారులకు విజ్ఞాపన పత్రాలు అందిస్తున్నారు.ఇదిలా ఉండగా, కేంద్రం నుంచి వచ్చిన 10 శాతం నూకతో 67 శాతం రా రైస్ బియ్యం ఇవ్వాలనే నిబంధనను యధాతథంగా అమలుచేస్తూ, అదనంగా వచ్చే నూకలను అలాగే మిల్లర్ల వద్ద నిల్వ చేసుకోవాలని, కేంద్రం నుంచి (ఎఫ్‌సీఐ) వచ్చే తదుపరి ఉత్తర్వుల ప్రకారం ఆ నూకలను ఏం చేయాలనేది నిర్ణయిస్తామని పౌర సరఫరాల శాఖ నుంచి స్పష్టమైన ఆదేశాలు అందాయి. ఇక్కడే మిల్లర్లు మరోసారి తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారు.అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా 25 శాతానికి మించి నూకలు వచ్చే నేపథ్యంలో.. 10 శాతం నూకలతో 67 శాతం రారైస్‌ను, అలాగే 5 శాతం నూకలతో 68 శాతం బాయిల్డ్ రైస్‌ను ఇవ్వడం ఎలా సాధ్యమంటూ మిల్లర్లు గగ్గోలు పెడుతున్నారు. వాస్తవ వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే.. రా రైస్ అయితే 25 శాతానికిపైగా, బాయిల్డ్ రైస్ అయితే 15 శాతానికిపైగా నూకలతో ఇవ్వాలనే నిబంధనలు ఉండాలని..కానీ అందుకు విరుద్ధంగా 10 శాతం, 5 శాతం నూకలతో ఇవ్వాలని ఆదేశించడం.. పైగా అదే ఉత్తర్వుల్లో.. మిగిలిన15 శాతం నూకలను రైస్ మిల్లర్ల వద్దే నిల్వ చేయాలని చెప్పడంపై లబోదిబోమంటున్నారు. అంటే ఒకపక్క 25 శాతం నూకలు రావడం సహజమని ఒప్పుకుంటూనే.. 10 శాతం నూకలతో బియ్యాన్ని సెంట్రల్ పూల్ కింద ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కి ఇవ్వాలని చెప్పడంతో నోరెళ్ళబెడుతున్నారు.కేంద్రం రూపొందించిన నిబంధనలను ఒప్పుకుని బియ్యం ఇవ్వాలంటే (10 శాతం, 5 శాతం నూకలతో) అక్రమాలు చే యాల్సిందేనంటూ రైస్ మిల్లర్లు వాపోతున్నారు. నిబంధనల పేరుతో మిల్లర్లను అక్ర మాలు చేసుకునేలా మళ్ళిస్తున్నారా అం టూ మండిపడుతున్నారు. పైగా 25 శాతం నూకలు వస్తాయని చెబుతూనే, 10 శాతం నూకలతో ఎఫ్‌సీఐకి బియ్యం సరఫరా చేయాలని.. మిగిలిన 15 శాతం నూకలను ఏం చేయాలనేది తరువాత నిర్ణయం తీసుకుంటాం.. అప్పటి వరకు మీరే భద్రప ర్చాలని చెప్పడంతో.. వాటిని సంరక్షించలేక.. ఇటు ఇవ్వాల్సినంత బియ్యాన్ని ఇవ్వ లేక.. అక్రమాలకు పాల్పడటమో.. లేక ఆస్తులను అమ్ముకోవడం తప్పితే గత్యంతరం లేదని మిల్లర్లు వాపోతున్నారు.ఈ నూకల కయ్యం కారణంగానే.. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా వేగంగా కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్ళకు అనుగుణంగా రవాణా వేగంగా సాగడం లేదు. ఈ నిబంధనల ప్రకారం తాము బియ్యం ఇవ్వలేమని, అందుకే తాము ధాన్యం తీసుకోమంటూ రైస్ మిల్లర్లు భీష్మించారు. బలవంతంగా లారీల్లో ధాన్యాన్ని పంపిస్తున్నప్పటికీ.. దింపుకోకుండా మిల్లర్లు వెనక్కి పంపించడమో.. లేక వెయిటింగ్‌లో పెట్టడమో చేస్తున్నట్టుగా సమాచారం రాష్ట్ర వ్యాప్తంగా లారీల కొరత, పేరుకు పోయిన ధాన్యం.. కొనుగోళ్లలో స్థంభన.. వెరసి రైతన్నలు రోడ్లపైకి వస్తున్నట్టుగా అధికారులుకూడా అంచనావేస్తున్నారు. మొత్తానికి కేంద్రం రూపొందించిన 'నూకల' శాతం కాస్తా.. ప్రభుత్వం, రైస్ మిల్లర్ల మధ్యన యుద్ధంగా మారడంతో.. ఆ ప్రభావం రాష్ట్ర రైతాంగానికి చుట్టుకుంది.అటు ప్రభుత్వం, ఇటు రైతులు.. మరోవంక రైస్ మిల్లర్ల మధ్యన ట్రయాంగిల్ వార్‌లా మారింది. దీనిపై ప్రభుత్వమే చొరవ తీసుకుని ఉష్ణోగ్రతను దృష్టిలో పెట్టుకుని నిబంధనలు మార్చితే.. ధాన్యాన్ని తీసుకోవడానికి సిద్ధమంటూ రైస్ మిల్లర్లు చెబుతున్నారు. మరి ప్రభుత్వం ఏం చేస్తుందో చూడాలి..!

వార్తాతరంగాలు

మంగళవారం 19 మే 2026

# ట్రోల్స్ కే సోషల్ మీడియా పరిమితమా...




**హైదరాబాద్, మే 18:**తెలంగాణ ప్రధాన ప్రతిపక్షం బీఆర్ ఎస్ పార్టీకి బలమైన మీడియా ఉంది. ఒకవైపు ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు ప్రింట్ మీడియా కూడా సొంతంగా ఏర్పాటు చేసుకుంది. అయితే.. 2023 ఎన్నికల్లో ఈ మీడియా పార్టీని గట్టెంక్కించలేక పోయింది. అంతేకాదు.. గ్రామీణ ఓటరు నాడిని కూడా పట్టుకోలేక పోయింది. ఫలితం గా నగరాల్లో కొంత మేరకు ఫర్వాలేదని అనిపించినా.. గ్రామీణ స్థాయిలో పార్టీ పరాజయం పాలైంది. ఇక, వచ్చే ఎన్నికలకు సంబంధించి పార్టీ ఇప్పటి నుంచే కసరత్తు ముమ్మరం చేస్తోంది. క్షేత్రస్థాయిలో కార్యకర్తలను బలోపేతం చేయడంతోపాటు.. నాయకులను కూడా ముందుండి నడిపించాలని ఇటీవలే సీనియర్ నాయకులకు పార్టీ సుప్రీం కేసీఆర్ తేల్చి చెప్పారు. ఇదే సమయంలో సోషల్ మీడియా ప్రస్తావన కూడా వచ్చింది. ప్రస్తుతం సోషల్ మీడియా చాలా యాక్టివ్‌గా ఉందని కేటీఆర్ చెప్పగా.. అదేం లేదని.. హరీష్ రావు వ్యాఖ్యానించినట్లు తెలిసింది. సోషల్ మీడియా కేవలం ట్రోల్స్, విమర్శలకే పరిమితం అవుతోందన్నది హరీష్ రావు వాదనగా ఉంది. అలా కాకుండా.. క్షేత్రస్థాయిలో ప్రజల నాడిని.. పట్టుకునే ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందని హరీష్ రావు అభిప్రాయపడ్డారు. దీనిపై ఒకరిద్దరు నాయకులు.. ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామీణ, పట్టణ స్థాయిలో ప్రజల నాడిని పట్టుకునే విషయంలో బీఆర్ ఎస్ సోషల్ మీడియా పెద్దగా వర్కవుట్ చేయడం లేదన్న వాదన వినిపించింది. ప్రస్తుతం రాజకీయంగా విమర్శలకు.. పోస్టులకు మాత్రమే పరిమితం అవుతోందన్నది ఎక్కువ మందిలో ఉన్న అభిప్రాయం. ఇది ఓటరు నాడిని పట్టుకునే ప్రయత్నం చేయడం లేదని కూడా చెబుతున్నారు. వాస్తవానికి ప్రధాన మీడియాతో పోల్చుకుంటే సోషల్ మీడియాకు రాజకీయ పార్టీలు ప్రాధాన్యం ఇస్తుంటాయి. ఈ విషయంలో బీఆర్ ఎస్ కూడా భారీ వింగ్‌ను ఏర్పాటు చేసుకుంది. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియా ప్రస్తుతం రాజకీయ విమర్శలకు.. పోస్టులకు పరిమితం అయిందని.. ప్రజల నాడిని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురాలేకపోతోందన్న అభిప్రాయం వచ్చింది. దీనిని బలోపేతం చేసూఏందుకు కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు.

# గోవుల అక్రమ రవాణా.. డీజీపీకి ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ



**హైదరాబాద్, మే :** తెలంగాణలో గోవులను అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌కు ఎమ్మెల్యే బహిరంగ లేఖ రాశారు. శనివారం(మే 16) రాత్రి గోవులతో వెళ్తున్న లారీని గో రక్షక్ దళ్ కార్యకర్తలు అడ్డుకున్నారని.. దీంతో ఎంఐఎం ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అక్కడకు చేరుకొని ఆ లారీని తీసుకెళ్లడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. చట్టం అందరికీ ఒకేలా ఉండాలని.. హిందువైనా, ఎంఐఎం నాయకులైనా ఒకే విధంగా చూడాలని అన్నారు. గోవుల అక్రమ రవాణా చేస్తూ బహిరంగంగా తిరుగుతున్న వారిపై వెంటనే కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. పోలీసులు.. రాజకీయ ఒత్తిడికి లోనుకాకుండా పని చేయాలని తెలిపారు. హిందువులపై మాత్రమే చర్యలు తీసుకుంటే ప్రజల్లో అనుమానాలు వస్తాయన్నారు. గోమాతను కాపాడాలని చెప్పే ప్రభుత్వం.. అక్రమ రవాణాను ఎందుకు ఆపడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. ఎవరైనా చట్టం ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ డీజీపీ వెంటనే ఈ విషయంపై స్పందించి చర్యలు తీసుకోవాలని రాజాసింగ్ లేఖలో స్పష్టం చేశారు.

# 500 మీటర్ల ఎత్తులో విమానాన్ని ఢీకొన్న పక్షి



**హైదరాబాద్, మే 18:** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎయిర్ ఇండియా విమానానికి పెను ప్రమాదం తప్పింది. ఈరోజు(సోమవారం) ఉదయం బెంగళూరు నుంచి శంషాబాద్‌కు ఎయిర్ ఇండియా విమానం బయలుదేరింది. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అవుతున్న సమయంలో విమానాన్ని పక్షి ఢీకొట్టింది. ఆ సమయంలో విమానంలో 76 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. దాదాపు 500 మీట్లర ఎత్తులో విమానాన్ని పక్షి ఢీకొన్నట్లు పైలట్ గుర్తించారు. వెంటనే ఈ ఘటనపై అధికారులకు సమాచారం అందించారు. పైలట్ అప్రమత్తతతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం సురక్షితంగా ల్యాండింగ్ అయ్యింది. దీంతో విమానంలోని ప్రయాణికులతో పాటు ఎయిర్‌పోర్ట్ అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనపై ఎయిర్‌పోర్ట్ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు విమానాలను పక్షులు ఢీకొన్న ఘటనలు మూడు నమోదు అయినట్లు తెలుస్తోంది. బర్డ్ స్ట్రైక్ ఘటనలు తరచుగా జరుగుతున్న నేపథ్యంలో ఎయిర్‌పోర్టు సమీప ప్రాంతాల్లో పక్షుల నియంత్రణ చర్యలను మరింత కట్టుదిట్టం చేసేందుకు ఎయిర్‌పోర్ట్ అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

# ఉస్మానియా యూనివర్సిటీ కీలక ప్రకటన.. డిగ్రీ పరీక్షల రీషెడ్యూల్

**బక్రీద్ పండుగ కారణంగా మే 28న ఓయూ పరీక్షలు రీషెడ్యూల్**

**పరీక్షలను రీషెడ్యూల్ చేస్తామని స్పష్టం చేసిన వైస్ ఛాన్స్‌లర్**

**పరీక్షలు వాయిదా వేయాలని ప్రభుత్వానికి ఎంపీ ఒవైసీ విజ్ఞప్తి**

**త్వరలో కొత్త పరీక్షల తేదీలను ప్రకటించనున్న ఓయూ అధికారులు**

**తదుపరి అప్‌డేట్స్ కోసం అధికారిక వెబ్‌సైట్ చూడాలని సూచన**

బక్రీద్ (ఈద్-ఉల్-అధా) పండుగను పురస్కరించుకుని ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) కీలక నిర్ణయం తీసుకుంది. మే 28వ తేదీన నిర్వహించ తలపెట్టిన పలు డిగ్రీ కోర్సుల పరీక్షలను రీషెడ్యూల్ చేయనున్నట్లు ప్రకటించింది. పండుగ తేదీపై స్పష్టత రావడంతో విద్యార్థుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూనివర్సిటీ వర్గాలు తెలిపాయి. ఈ నిర్ణయానికి ఒకరోజు ముందు ఏఐఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు విజ్ఞప్తి చేశారు. బక్రీద్ పండుగ రోజే బీఏ, బీకాం, బీఎస్సీ వంటి పలు ముఖ్యమైన పరీక్షలను షెడ్యూల్ చేశారని, దీనివల్ల ముస్లిం విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని ఆయన తన ట్విట్టర్ ఖాతాలో పేర్కొన్నారు. బీకాం 4వ, 6వ సెమిస్టర్, బీఎస్సీ ఆనర్స్, బీఎస్సీ బయోమెడికల్ సైన్స్ సహా పలు పరీక్షల జాబితాను ప్రస్తావిస్తూ, వాటిని అనువైన మరో తేదీకి మార్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఓవైసీ విజ్ఞప్తి, విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగురాం ఒక ప్రకటన విడుదల చేశారు.

# కాన్వాయ్ తగ్గించుకున్న రేవంత్



**హైదరాబాద్, మే 18:**పశ్చిమాసియా యుద్ధం, హర్మూజ్ జల సంధి మూసివేత కారణంగా ప్రపంచ వ్యాప్తంగా చమురు సరఫరాకు అంతరాయం కలిగింది. దీంతో చాలా దేశాల్లో చమురు సంక్షోభం నెలకొంది. పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ తదితర దేశాలు ఇప్పటికే ఇంధన ధరలు భారీగా పెంచాయి. క్యూబాలో అయితే లాక్‌డౌన్ ప్రకటించారు. భారత నౌకలకు ఇరాన్ అనుమతి ఇవ్వడంతో తరచుగా నౌకలు వస్తున్నాయి. అయితే చమురు ధరలు పెరగడం, నిల్వలు తగ్గడంతో ప్రధాని మోదీ కూడా ఇంధన పొదుపు పాటించాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇదే సమయంలో ఇంధన ధరలు పెంచారు. మోదీ పిలుపు మేరకు చాలా రాష్ట్రాల సీఎంలు తమ కాన్వాయ్ తగ్గించుకున్నారు. పొదుపు మంత్రం పాటిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. అయినా ప్రధాని పిలుపు, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సీఎం రేవంత్‌రెడ్డి కూడా తన అధికారిక కాన్వాయ్‌లో ముఖ్యమైన మార్పు చేశారు. ఇకపై నాలుగు వాహనాలతో మాత్రమే కాన్వాయ్ కదులుతుందని ప్రకటించారు. ఇంధన పొదుపు: ప్రధాని మోదీ పిలుపు నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు, మంత్రులు తమ వాహనాల వినియోగాన్ని తగ్గించాలనే సందేశం స్పష్టంగా ఉంది. సీఎం రేవంత్ ఈ సందేశానికి ఆచరణాత్మక రూపం ఇచ్చారు. కాన్వాయ్‌లో అధిక వాహనాలు ఉండటం వల్ల ట్రాఫిక్ జామ్, ప్రజల ప్రయాణాలకు అంతరాయం ఏర్పడుతుంది. ఈ సమస్యను గుర్తించి సీఎం సాధారణ ట్రాఫిక్‌లోనే ప్రయాణించాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి స్వయంగా ఉదాహరణగా నిలవడం ద్వారా ప్రభుత్వ యంత్రాంగం మొత్తం మీద ప్రభావం చూపవచ్చు. ఇది 'పైనుంచి కిందికి' మార్పు తీసుకురావడానికి సహాయపడుతుంది. ప్రభుత్వ ఖజానాకు అదనపు భారం తగ్గడం, ఇంధన ఖర్చు తగ్గడం దీర్ఘకాలికంగా మంచి ఫలితాలనిస్తుంది. చిన్న చిన్న మార్పులు కూడా పెద్ద మొత్తంలో పొదుపు తెస్తాయి. ట్రాఫిక్ మధ్యనే ప్రయాణించడం ద్వారా సాధారణ ప్రజల జీవన విధానాన్ని ముఖ్యమంత్రి అనుభవించే అవకాశం ఏర్పడుతుంది. ఇది రాజకీయ నాయకులు -- ప్రజల మధ్య దూరాన్ని కొంతవరకు తగ్గించే అవకాశం ఉంది. ఈ నిర్ణయం అమలులో కొన్ని సవాళ్లు ఉండవచ్చు. ముఖ్యంగా భద్రతా పరమైన అంశాలు, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన కదలిక, ట్రాఫిక్ నిర్వహణలో పోలీసు బాధ్యతలునాయకత్వం నిజమైన పరీక్షకేవలం ప్రకటనలు కాకుండా వ్యక్తిగత స్థాయిలో మార్పు తీసుకురావడం రేవంత్ రెడ్డి నాయకత్వ శైలిలో భాగమని చెప్పవచ్చు. ఈ చిన్న అనుసరణ ఇతర రాష్ట్రాలు, అధికారులకు కూడా స్ఫూర్తినివ్వాలి. ఇంధన పొదుపు, ప్రజా సౌకర్యం, ప్రభుత్వ ఖర్చు తగ్గింపు వంటి అంశాల్లో ఈ నిర్ణయం సానుకూల ముద్ర వేస్తుందని ఆశించవచ్చు.

# కరీంనగర్ మంత్రులకు పవర్ కట్



**కరీంనగర్, మే 18:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తన కేబినెట్‌ను పూర్తిస్థాయిలో విస్తరించకుండా ఇప్పటికీ ఎమ్మెల్యేలను ఊరిస్తున్నారు. అసంతృప్తి వ్యక్తమైన ప్రతీసారి విస్తరణ అంశాన్ని తెరపైకి తెస్తున్నారు. అయితే రెండున్నరేళు ్లగా కోఆర్డినేషన్‌తో పాలన సాగిస్తున్నారు. కరీంనగర్ మంత్రులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ముఖ్యంగా శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సీఎం పాల్గొనే ప్రతీ కార్యక్రమంలో పాల్గొనడమే ఇందుకు నిదర్శనం. అయితే తాజాగా సీఎం సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ఉమ్మడి జిల్లాకు చెందిన శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌తోపాటు తొలిసారి ఎమ్మెల్యే అయి మంత్రివర్గంలో స్థానం దక్కించుకున్న ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పవర్ కట్ చేశారు. సీఎంఆర్‌ఎఫ్ విషయంలో నిన్నటి వరకు మంత్రులు తమ ఉమ్మడి నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులతోపాటు రాష్ట్రవ్యాప్తంగా సిఫార్సు చేయడానికి సౌలభ్యం ఉండేది. కానీ ఇప్పుడు ఆ వెసులుబాటును కట్ చేశారు. ఇకపై ముగ్గురు మంత్రులు ఉమ్మడి జిల్లా వరకు మాత్రమే సిఫారసు చేయాల్సి ఉంటుంది. రాష్ట్రస్థాయిలో చేస్తే పరిగణనలోకి తీసుకోరు. సీఎంఆర్‌ఎఫ్‌కు సంబంధించి దరఖాస్తులు, చెక్కుల సవరణ ప్రక్రియలను పూర్తిగా డిజిటల్ పరిష్కారంగా మార్చారు. ఇది అభ్యర్థుల సమాచార నమోదు నుంచి చెక్కుల పంపిణీ, భౌన్స్ వరకు ట్రాక్ చేయడానికి, మినహాయింపులు తగ్గించడానికి, మేనేజిమెంట్‌లో జోక్యాలను తగ్గించడానికి ఉపయోగపడుతుంది. ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా పాలనలో పత్రాలు, నిర్ణయాలపై పారదర్శకతతో పాటు వేగవంతమైన తనిఖీలు కూడా సులభమవుతాయి. సిఫార్సుల పరిమితి స్థానిక స్థాయిలో నిధుల సమకూర్పు ఫోకస్‌ను పెంచే అవకాశం కలిగిస్తుంది. ఈ కారణంగా నియోజకవర్గ ధోరణుల పరంగా మంత్రుల బాధ్యతలుస్పష్టమవుతాయి. మరిన్ని పారదర్శక చర్యలు వల్ల సిఫార్సుల వ్యక్తిగత నియంత్రణ పెరుగుతుంది. అయితే రాజకీయసంబంధాలలో వ్యతిరేక భావనలను పెంచే అవకాశం ఉంది. డిజిటలైజేషన్ దశ అధికారిక ప్రక్రియలను వేగవంతం చేసినప్పటికీ, సాంకేతిక ప్రాప్తి లేని ప్రాంతాల ప్రజల కోసం సాయంగా ఏర్పాటు చేయకపోతే కొందరు లబ్ధిదారులు నష్టపోయే అవకాశముంది. ఈ నిర్ణయం మంత్రుల రాజకీయ వ్యూహాలకు, స్థానిక అభివృద్ధి ప్రాధాన్యాలకు ప్రభావం చూపుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోనే ఫోకస్ పెరగడంతో మెరుగైన సామాజిక బహుమతి కార్యక్రమాలు సాధ్యమవుతాయని సమర్థకులు అంటున్నారు. మరోవైపు, రాష్ట్రీయ స్థాయిలో సమానమైన ప్రాజెక్టుల కోసం పోటీ తగ్గడంతో కీలక ప్రాజెక్టులకు సమయస్ఫూర్తి తగ్గే ప్రమాదం ఉండొచ్చు

# జిహాదీ డ్రగ్ 'క్యాప్టగన్ కలకలం...



**న్యూఢిల్లీ, మే 18:**దేశంలో తొలిసారి భారీ ఎత్తున జీహాదీ డ్రగ్ పట్టుబడింది. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో చేపట్టిన ఆపరేషన్‌లో భాగంగా వివాదాస్పద సింథటిక్ డ్రగ్ ' క్యాప్టగన్ 'ను స్వాధీనం చేసుకున్నట్టు కేంద్ర హోం మంత్రి అమిత్ షా శనివారం ప్రకటించారు. 'ఆపరేషన్ రేజ్‌పిల్'లో భాగంగా నిర్వహించిన సోదాల్లో దాదాపు రూ.182 కోట్ల విలువైన 'క్యాప్టగన్' ట్యాబ్లెట్లను గుర్తించినట్టు తెలిపారు. ఢిల్లీలోని నెబ్ సరాయ్ ప్రాంతంలో ఎన్సీబీ మే 11న ఈ ఆపరేషన్ నిర్వహించింది. ఢిల్లీలో 31.5 కిలోల క్యాప్టగన్ టాబ్లెట్లు దొరికాయని, వీటిని చపాతీ కటింగ్ మెషీన్‌లో రహస్యంగా దాచిపెట్టారని అన్నారు. జెడ్డా, సౌదీ అరేబియా గల్ఫ్ దేశాలకు ఈ డ్రగ్స్‌ను అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించినట్లు అమిత్ షా తెలిపారు. అంతర్జాతీయ డ్రగ్స్ అక్రమ రవాణాతో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సిరియా పౌరుడ్ని అరెస్టు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. టూరిస్ట్ వీసాపై 2024 నవంబరు 11న భారత్‌కు వచ్చాడని, జనవరి 1, 2025తో గడువు ముగిసినా అక్రమంగా దేశంలో ఉన్నట్టు గుర్తించారు. అతడి ఇచ్చిన సమాచారం ఆధారంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్ట్‌లో మే 14 సోదాలు నిర్వహించి, మూడు బ్యాగుల్లో దాచిన 196.2 కిలోల టాబ్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై అధికారులు విచారణ చేపట్టినట్టు పేర్కొన్నారు. అత్యంత చౌక ధరకు లభించే 'క్యాప్టగన్'ను 'జిహాదీ డ్రగ్', 'పేదవాడి కొకైన్'గా పిలుస్తారు. పశ్చిమాసియా దేశాలు, యుద్ధ ప్రాంతాల్లో ఈ డ్రగ్‌ను ఎక్కువగా వినియోగిస్తారు. సిరియా అంతర్యుద్ధం సమయంలో ఐసిస్ ఉగ్రవాదులు పెద్ద ఎత్తున దీనిని ఉపయోగించారు. ఈ డ్రగ్‌ను తీసుకుంటే ఎక్కువ గంటలు నిద్ర లేకుండా ఉండటం, అలసట, భయం లేకపోవడం వంటి ప్రభావాలను కలిగిస్తుంది. అందుకే దీనిని 'జిహాదీ డ్రగ్' అని అంటారు. 1960 దశకంలో దృష్టిలోపం, నార్కోలెప్సీ ఉన్న రోగులకు చికిత్సలో ఈ ఔషధాన్ని ఉపయోగించేవారు. అయితే, దీనిని ఉపయోగిస్తే ఆ మత్తు అలవాటుగా మారుతుందని చాలా దేశాలు నిషేధించాయి. కానీ ఇది అసలైంది కాదు. ప్రస్తుతం బ్లాక్ మార్కెట్‌లో మాత్రమే లభిస్తోంది. ఈ డ్రగ్‌లో రహస్యంగా యాంఫెటమైన్, మెతాంఫెటమైన్ వంటి హానికారక రసాయనాలను కలుపుతున్నారు. ఈ డ్రగ్ తీసుకున్న తర్వాత కొద్దిసేపు ఉత్సాహంగా ఉన్నప్పటికీ దీర్ఘకాలికంగా తీవ్ర మానసిక సమస్యలు, హింసాత్మక ప్రవర్తన వంటి దుష్పరిణామాలను కలిగిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈక్వెడార్ నుంచి వచ్చిన ఒక కంటైనర్‌లో దాచి ఉంచిన 349 కిలోగ్రాముల కొకైన్‌ను ముంబయిలో ఇటీవల పట్టుబడిన నేపథ్యంలో తాజా ఘటన ప్రాధాన్యతను సంతరించుకుంది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కోసం అంతర్జాతీయ సిండికేట్లు వాణిజ్య సరుకులను, కంటైనర్ల ద్వారా జరిగే వ్యాపార మార్గాలను వినియోగించుకుంటున్నారనడానికి ఇదో ఉదాహరణ. ఈ సిండికేట్‌కు సంబంధించిన సేకరణ మూలాలు, ఆర్థిక మరియు హవాలా సంబంధాలు, లాజిస్టిక్స్ మధ్యవర్తులు, అంతర్జాతీయ స్వీకర్తలు, మరియు విస్తృత అంతర్జాతీయ నెట్‌వర్క్‌ను గుర్తించడానికి ఎన్‌సిబి ఒక సమగ్ర దర్యాప్తును ప్రారంభించింది. మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు దుర్వినియోగం అనే ప్రపంచ సమస్యకు సామూహిక ప్రతిస్పందనను నిర్ధారించడానికి, నిఘా సమాచార మార్పిడి, మాదకద్రవ్యాల కింగ్‌పిన్‌ల అప్పగింత, మరియు మాదకద్రవ్య ఉగ్రవాదం, డ్రగ్ కార్టెల్స్‌పై సమన్వయ చర్యల ద్వారా అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడానికి భారతదేశం కట్టుబడి ఉంది.

# క్రీడా,యువజన వారోత్సవాల్లో పాల్గోన్న మంత్రులు పొన్నం, వాకిటి

**హైదరాబాద్:**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన క్రీడా, యువజన వారోత్సవాలలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, ఏపీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి తదితరులు పాల్గొన్నారు. ఎల్బీ స్టేడియం టెన్నిస్ కాంప్లెక్స్ లో జరిగిన జుంబా కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ఏపీ జితేందర్ రెడ్డి, శివసేన రెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి, సోనీ బాలాదేవి ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 18 నుండి 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా యువజన మరియు క్రీడా వారోత్సవాలు జరగనున్నాయి. ఐదు కిలోమీటర్ల వాకథాన్ మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, ఏపీ జితేందర్ రెడ్డి, శివసేన రెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి, సోనీ బాలాదేవిచ ను జెండా ఊపి ప్రారంభించారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం..


**నల్గొండ జిల్లా యువతి మృతి**



**నల్గోండ:**అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నల్గోండ జిల్లాకు చెందిన యువతి మృతి చెందింది. నల్గొండ జిల్లా నార్కెట్పల్లి మండలం చెరువుగట్టుకు చెందిన గడసు శ్రీనివాస్ రెడ్డి, శోభ దంపతుల పెద్ద కూతురు నవ్య(24), షికాగోలోని రూజ్ వెల్ట్ యూనివర్సిటీలో ఎంఎస్ చదువుతోంది. స్నేహితులతో కలిసి కారులో పార్ట్ టైమ్ ఉద్యోగానికి వెళ్తుండగా, వారి కారును వెనుక నుండి మరో కారు ఢీకొట్టింది. ప్రమాద సమయంలో వెనుక సీటులో కూర్చోవడంతో నవ్య తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందింది.

# బండి భగీరథ్ పోక్సో కేసులో కీలక మలుపు..

**జీవితఖైదు పడే సెక్షన్ నమోదు**



సంచలనం సృష్టించిన పోక్సో కేసులో అరెస్టయిన బండి భగీరథ్‌పై దర్యాప్తు అధికారులు కేసును మరింత తీవ్రతరం చేశారు. బాధితురాలిపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్టు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని 64(2)(వీ) సెక్షన్‌ను అదనంగా చేర్చారు. ఈ సెక్షన్ కింద నేరం రుజువైతే నిందితుడికి పదేళ్లకు పైగా జైలు శిక్ష, కొన్ని సందర్భాల్లో జీవిత ఖైదు కూడా విధించే అవకాశం ఉంది. ఈ నెల 8న బాధితురాలైన మైనర్‌పై లైంగిక వేధింపులు జరిగాయంటూ ఆమె తల్లి పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పుడు, కేసు నమోదు విషయంలో పోలీసులు హైడ్రామా సృష్టించారని, బలహీనమైన సెక్షన్లు నమోదు చేశారని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. బాధితురాలి నుంచి వాంగ్మూలం తీసుకునే క్రమంలో పోలీసులు నిజం చెప్పకుండా ఒత్తిడి చేశారన్న విమర్శలు రావడంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం సోమవారం కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్‌ను ఈ కేసుకు ప్రత్యేక దర్యాప్తు అధికారిగా నియమించింది. వెంటనే రంగంలోకి దిగిన డీసీపీ రితిరాజ్, సోమవారం సాయంత్రం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కేసు ఫైళ్లను పరిశీలించారు. పోలీసులు నమోదు చేసిన వాంగ్మూలంలో స్పష్టత లేదని గుర్తించి, దర్యాప్తును లోతుగా చేపట్టారు. మంగళవారం డీసీపీ స్వయంగా బాధితురాలి ఇంటికి వెళ్లి, ఆమెతో స్నేహపూర్వక వాతావరణంలో మాట్లాడారు. పోక్సో కేసుల దర్యాప్తు నిబంధనల ప్రకారం, ఆమె నుంచి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించారు. బాధితురాలు చెప్పిన విషయాలకు, పోలీసులు మొదట నమోదు చేసిన సెక్షన్లకు పొంతన లేదని గ్రహించారు.

# విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

**యోగ, వ్యాయామం మన జీవితంలో ఒక భాగం కావాలి**

**పిలుపునిచ్చిన అదనపు కలెక్టర్ నర్సింగరావు**

**ఘనంగా ప్రారంభమైన యూత్ వీక్ సెలబ్రేషన్స్**

**మారథాన్, వాక్ థాన్, హెరిటేజ్ వాక్ నిర్వహణ**






**జోగులాంబ గద్వాల, మే 18(స్కై న్యూస్):**విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, యోగ, వ్యాయామం ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగం కావాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా యువజన, క్రీడల, టూరిజం శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూత్, టూరిజం వీక్ సెలబ్రేషన్స్ ను సోమవారం గద్వాల ఇండోర్ స్టేడియం వద్ద ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ నర్సింగరావు 5కే, 2కె మారథాన్, వాక్ థాన్, హెరిటేజ్ వాక్ లను జెండా ఊపి ప్రారంభించారు. పట్టణ ప్రధాన రహదారుల మీదుగా నిర్వహించిన ఈ వాక్ లో విద్యార్థులు, క్రీడాకారులు, యువత, వ్యాయామ ఉపాధ్యాయులు, పలువురు విశ్రాంత ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే వివిధ శాఖల ఆధ్వర్యంలో సంబంధిత వారోత్సవాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందులో యూత్ వీక్ సెలబ్రేషన్స్ ప్రధానమైనవని, వారం పాటు నిర్వహించే కార్యక్రమాల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని పేర్కొన్నారు. స్టేడియం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, వివిధ క్రీడా సంఘాల ఆధ్వర్యంలో స్టేడియంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకొని, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మనిషి ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. మన శరీరం నియంత్రణలో ఉండేందుకు యోగ, వ్యాయామాన్ని కూడా ప్రతిరోజు చేస్తుండాలని సూచించారు. పౌష్టికాహారం, తగినంత నిద్ర, మంచి అలవాట్లు కూడా మనిషి ప్రశాంత జీవనం గడపడానికి ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకొని, సెల్ ఫోన్స్ చూడడం తగ్గిస్తే మంచి పౌరులుగా ఎదగవచ్చున్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డివైఎస్ఓ రామలింగేశ్వర గౌడ్, ఎస్ జిఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, విశ్రాంత ఉద్యోగులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు, యువత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**రంగారెడ్డి జిల్లా మే 18: ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిపారసుతో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు బిఆర్ఎస్ కొందుర్గ్ మండలం లోని కొందుర్గ్ గ్రామానికి చెందిన నస్కంటి చెన్నయ్య, ఉత్తరస్పల్లి గ్రామానికి చెందిన ఎండీ ఆక్బాల్, లక్ష్మీదేవుపల్లి గ్రామానికి చెందిన కావాలి ఉమ్మ,చిన్న ఉమేంత్యాల అనేకాల రాములు చిన్నెల్కిచర్ల్ గ్రామానికి చెందిన జె. వెంకటమ్మ తదితరులకు మంజూరైనా 2,37000 విలువగల చెక్కులను పంపిణీ చేశారు తన సిపారసుతో మంజూరైనా చెక్కులను అందించినందుకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారికి చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ తనయుడు రామకృష్ణ, కొందుర్గ్ సర్పంచ్ చౌడాపురం ప్రభాకర్, ఉమేంత్యాల గ్రామ సర్పంచ్ జ్యోతి శ్రీనివాసరెడ్డి,మహదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,ఉత్తరస్పల్లి గ్రామ సర్పంచ్ గీతానందు గారు,విశ్వనాథపూర్ గ్రామ సర్పంచ్ సుండు శ్రీలత రాములు, లక్ష్మీదేవునిపల్లి గ్రామ సర్పంచ్ అనుషదమోదర్, మాజీ సర్పంచులు మహదేవపూర్ రామచంద్రయ్య,ఉమేంత్యాల నర్సిలు, అయోధ్యాపూర్ గోపాల్ నాయక్,చెర్కుపల్లి ప్రేమ్ కుమార్,ఉప సర్పంచ్లు హలీం, మాజీ ఉప సర్పంచ్ నర్సిలు గౌడ్, కొందుర్గ్ వార్డ్ మెంబర్స్ వాసూరి, లింగం, నవీన్, మహదేవపూర్ వార్డ్ మెంబర్ గణేష్,తంగేడుపల్లి వార్డ్ మెంబెర్ ప్రవీణ్, లక్ష్మీదేవునిపల్లి పసుపుల నర్సిలు, కొనింటి సందీప్, గంగానగూడం బాలరాజ్, గూడం చెన్నయ్య, వెంకటేష్ కుంటోళ్ల, అనరం రవీందర్ గౌడ్, శ్రీరంగాపూర్ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు యాదయ్య, లక్ష్మణ్, అనంతరాములు,చిట్యాల రవీందర్, పామిడి నగేష్, నక్క రమేష్, డి. చంద్రయ్య, పి. పర్మల రెడ్డి, బి. నగేష్, వీరేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బోయ ప్రశాంత్, అనగల ఆనంద్, పవన్ కల్యాణ్, చింటూ మండల్ సోషల్ మీడియాతదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలులో జాప్యం ఎందుకు

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**కొడంగల్ లోని దౌల్తాబాద్ మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతులతో కలిసి ధర్నా**





**రంగారెడ్డి జిల్లా మె 18: ( స్కై న్యూస్ )** కొడంగల్ నియోజక వర్గం దౌల్తాబాద్ మండలం వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద వడ్ల కొనుగోలులో జాప్యం ఎందుకని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రైతుల తరపున ప్రభుత్వాని ప్రశ్నించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిలతో కలిసి ధర్నా నిర్వహించి రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధ్యానని సరిపడ గణి భ్యాగులు ఇవ్వకపోవడం, పూర్తిగా ఎండిన ధాన్యం కల్లాలలోనే ఉండడంతో అక్కడకడ అకాల వర్షంతో దాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాల్లో సరైన సదుపాయాలు కల్పించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహించడం వల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి గింజను కొనుగోలు చేయాని, తూకములో ఎటువంటి దోపిడీ జరగకుండా కొనుగోలు చేసి మద్దతు ధరతో కలిపి రైతులకు సకాలంలో చెల్లింపులు చేయాలనీ డిమాండ్ చేశారు ఈ ధర్నా కార్యక్రమంలో రైతులు మాజీ జడ్పిటిసిలు,మాజీ ఎంపిపిలు, సర్పంచులు,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి సిఐటియు డిమాండ్

**జోగులాంబ గద్వాల,మే18(స్కై న్యూస్):**ఆశ వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సునీత, ఆశ వర్కర్ల యూనియన్ (సిఐటీయూ అనుబంధం)జిల్లా అధ్యక్షురాలు పద్మ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇస్తామని, ఇన్సూరెన్స్ సౌకర్యం 50 లక్షల రూపాయలు, మట్టి ఖర్చులకు 50,000 అర్హులైన ఆశ వర్కర్లకు ఏఎన్ఎంలుగా ప్రమోషన్లు కల్పిస్తామని తదితర అనేక హామీలు ఇచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా నెలనెల సక్రమంగా వేతనాలు కూడా ఇవ్వకుండా ఆశ వర్కర్ల ను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయంగా రావలసిన హక్కుల కోసం, హామీల అమలు కోసం పోరాడుతుంటే పోలీసుల ద్వారా నిర్బంధాలు ప్రయోగించి ఆశ వర్కర్ల ఉద్యమాన్ని అణచివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమతో జాబ్ చార్ట్ లో లేని అనేక రకాల పనులు చేయిస్తూ, అదనపు పని భారాలను మోపుతు ఆశ వర్కర్ల అనారోగ్యాలకు కారణం అవుతున్నారని విమర్శించారు. ఖాళీగా ఉన్న గ్రామాలలో ఆశ వర్కర్ల పోస్టులను భర్తీ చేయకుండా వేరే గ్రామాలలోని ఆశ వర్కర్లతో ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. దశల వారి ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా ఈరోజు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మెల్యే గారికి వినతిపత్రం ఇస్తున్నామని, తమ సమస్యల పరిష్కారం కాకపోతే పోరాటం ఉధృతం చేస్తామని తెలిపారు.ఇప్పటికైనా ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కాంతమ్మ పద్మ, నాగ ప్రమీల, నర్సింగమ్మ సునీత, శ్రీదేవి, జయమ్మ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం...



**అచ్చంపేట మే 18( స్కైన్యూస్)** పదవ తరగతి వరకు కలిసిమెలిసి చదివిన స్నేహితుడు మరణించిన విషయం తెలుసుకొని స్నేహితుల బృందం కుటుంబాన్ని పరామర్శించి 50 వేల ఆర్థిక సాయం అందించారు. పెద్ద ఎత్తున కోల్పోయి సమస్యలతో సతమతమవుతున్న కుటుంబానికి చిన్ననాటి మిత్రులు చలించి స్నేహ బంధాన్ని చాటుకునే విధంగా జంపుల లింగం కుటుంబానికి సహాయం అందించినట్లు మిత్రులు తెలిపారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని ఈ సందర్భంగా మనోవేదనకు గురయ్యారు ఫ్రెండ్స్ ఫరెవర్ పేరుతో జట్టుగా ఏర్పడిన మిత్రులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సానుభూతి తెలియజేశారు. వారి పిల్లల చదువుకు సహాయం అందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మృతుడి మిత్రులు పర్వతాలు వెంకటేశ్వర్లు సత్యనారాయణ శ్రీశైలం శివశంకర్ కృష్ణయ్య గౌస్ అహ్మద్ కరీం తదితరులు పాల్గొన్నారు

## గద్వాల గడ్డపై సరితమ్మకు ఘన స్వాగతం పలికిన - ధరూర్ రవి..!



**జోగులాంబ గద్వాల,మే18(స్కై న్యూస్):**?తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్పర్సన్గా బాధ్యతలు స్వీకరించి,తొలిసారి తన సొంత నియోజకవర్గం గద్వాలకు విచ్చేసిన సందర్భంగా జమ్మిచేడు జమ్ములమ్మ దగ్గర సరిత తిరుపతయ్య కి మరియు ముఖ్య అతిథులు ఎంపి మల్లు రవి కి ధరూర్ రవి పుష్పగుచ్చాం ఇచ్చి స్వాగతం పలికారు..పట్టణ,ఆయా మండలాల గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు చైర్పర్సన్ సరితమ్మ ని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు...

# నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి...





**నాణ్యత పాటించకపోతే చర్యలు**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**నాగర్ కర్నూల్ మే 18( స్కై న్యూస్)** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల నిర్మాణపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సూచించారు సోమవారం మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో 200 కోట్ల నిధులతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణపు పనులను ఆయన పరిశీలించారు అనంతరం ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులతో చర్చించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేయడం జరుగుతుందని వాటి నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని లేదంటే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో పేద ప్రజల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని లబ్ధిదారులు సకాలంలో నిర్మాణాలను పూర్తి చేసుకొని ప్రభుత్వ బిల్లులను పొందాలని సూచించారు. ప్రభుత్వం రూపొందించిన నిబంధనల మేరకు నిర్మాణాలను చేపట్టాలని త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలోనూ విద్యార్థులకు కూడా అంతర్జాతీయ స్థాయి విద్యా సౌకర్యాలను అందించేందుకే ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మిస్తున్నట్లు వివరించారు. ప్రతి తరగతి గది విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా హాస్టల్ గదులు తాగునీటి వసతి పరిశుభ్రమైన మరుగుదొడ్లు విద్యుత్ సదుపాయాలు క్రీడా మైదానాలు నిర్మించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు

## గిరిజన ప్రాంత అభివృద్ధికి సమస్యలు పరిష్కరించాలి....



**అచ్చంపేట మే 18 (స్కైన్యూస్)** నల్లమల్ల అటుపి ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనుల సమస్యలను పరిష్కరించడం వల్లే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని సీఎం ప్రభాసి ప్రజావాణి రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి అన్నారు సోమవారం రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని కలిసి ఆయనను సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గల్ఫ్ బాధితులు అనేకమంది సమస్యలతో సతమతమవుతున్నారని వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు. ప్రస్తుతం పచ్చిమాసియా దేశాలలో నెలకొని ఉన్న యుద్ధ వాతావరణం కారణంగా అక్కడ నివసిస్తున్న ప్రవాస భారతీయులు ముఖ్యంగా తెలంగాణ గల్ఫ్ కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. యుద్ధ సంక్షేమ సమయంలో విదేశాలలో చిక్కుకుపోయిన తెలంగాణ వాసులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభాస్ భారతీయులకు ప్రత్యేక హోటల్లు సురక్షిత ప్రాంతాలలో నివాస సౌకర్యాలు ఇప్పించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నట్లు వివరించారు

# కృషి అంకితభావం ప్రోత్సాహం వల్లే ఉన్నత విజయాలు..

**ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి.**



**నాగర్ కర్నూల్ మే 18( స్కైన్యూస్)** విద్యార్థుల కృషి ఉపాధ్యాయుల అంకితభావం తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్ల విద్యార్థులు అత్యధిక మార్కులతో విజయం సాధించటం తో పాటు ప్రపంచానికి తమ ప్రతిభను చాటుతారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు సోమవారం పట్టణంలోని కాకతీయ ఉన్నత పాఠశాలలో ఐఐటి మెయిన్స్ మరియు ఎడ్ సెట్ పరీక్షలలో జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిన విద్యార్థులను ఆయన అభినందించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు నలుగురు 99 శాతం మార్పులు సాధించి రికార్డు సృష్టించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఇదే స్ఫూర్తితో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఈ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని మిగిలిన విద్యార్థులు విద్యను కొనసాగించాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర కుమార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కా రాజ్ కుమార్ రెడ్డి మునిసిపల్ కౌన్సిలర్లు నిజాముద్దీన్ రాజేశ్వరి సింధు రాజేష్ మాధవి రాజు చంద్రకళ పద్మమ్మ శ్రీనివాసులు యువజన కాంగ్రెస్ నాయకులు హరీష్ గౌడ్ పాఠశాల డైరెక్టర్లు పాలమూరు సతీష్ మల్లికార్జున్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్లతో పేద ప్రజల కళ్ళలో ఆనందం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర కొత్తకోట మే 18 (స్కై న్యూస్);** కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేసి, అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నూతన వస్త్రాలను బహుకరించిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తూ వారు కట్టుకుంటున్న నిర్మాణాన్ని బట్టి డబ్బులు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేయడంతో పేదవారు కొంత డబ్బు వేసుకొని కట్టుకోవడంతో వాళ్ళ కళ్ళలో ఎంతో ఆనందం చూస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఇంటి లబ్ధిదారులు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు మంగళవారం 19 మే 2026

## ప్రణాళికతో నడుద్దాం..
# పుర ప్రగతిని గెలుద్దాం..

**షాద్‌నగర్‌లో "మార్ దాన్ రన్" నిర్వహణ**

**జెండా ఊపి ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




**రంగారెడ్డి జిల్లా మే 18: ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ కమిషనర్ సునీతా రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పేరుతో కొనసాగుతున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా యువత క్రీడలు అంశంపై మార్ దాన్ రన్" నిర్వహించారు మున్సిపాలిటీ కార్యాలయం నుంచి పట్టణ ప్రధాన కూడలి వరకు నిర్వహించిన ఈ ర్యాలీని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రణాళికబద్ధంగా ముందడుగు వేసి పట్టణాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే వార్డులు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, మున్సిపల్ కమిషనర్ సునీతా రెడ్డి, ఎంపీడీవో బన్సీలాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కౌన్సిలర్లు పెంటయ్య, మురళీమోహన్ (అప్పి), సంతోషి బాయ్ చందూలాల్, రాజు నాయక్, దిలీప్, బచ్చలి నరేష్, ఎస్పీ శివ, పిన్నమోని గోపాల్, ముబారక్ అలీ ఖాన్, సాధిక్, మాజీ జెడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి, మండల విద్యాధికారి మనోహర్, నల్లమోని శ్రీధర్, మాధవులు యాదవ్, భరత్ లావోటి, మంగ అశోక్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగులకు నిరంతరం సేవలు అందిస్తాం...

**విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్**



**నాగర్ కర్నూల్ మే 18 (స్కైన్యూస్)** వేలాదిమంది విశ్రాంత ఉద్యోగుల కు నిరంతరం సేవలు అందిస్తూ విశ్రాంత ఉద్యోగుల సంఘం పనిచేస్తుందని విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నూతన అధ్యక్షుడు సోమిశెట్టి శ్రీధర్ అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలోని రాధాకృష్ణ భవనంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అసోసియేట్ అధ్యక్షులు జంగి రెడ్డి అధ్యక్షతన జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గత ఆరు నెలలుగా చేపట్టిన కార్యక్రమాలను సమీక్షించారు. జిల్లా అధ్యక్షులుగా కొనసాగి ఇటీవల మృతి చెందిన రామచంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం జిల్లా అధ్యక్ష నూతన కార్యవర్గ అధ్యక్షులుగా సోమిశెట్టి శ్రీధర్ ప్రధాన కార్యదర్శిగా వెంకటశెట్టి కోశాధికారిగా శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సందర్భంగా అసోసియేట్ అధ్యక్షులు జంగి రెడ్డి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు సకాలంలో అన్ని పనులు నెరవేరుస్తూ సంఘ సభ్యులకు మానసిక ఆందోళన లేకుండా సంఘం పనిచేస్తుందని వివరించారు అనంతరం నూతన అధ్యక్షులు శ్రీధర్ మాట్లాడుతూ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు సహకరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ అధ్యక్ష కార్యదర్శులు పాపల్ రావు నీలం రెడ్డి నాగర్ కర్నూల్ మండల శాఖ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి యుగంధర్ రెడ్డి అచ్చంపేట ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ కల్వకుర్తి మండల ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య అసోసియేట్ అధ్యక్షులు అబ్దుల్ కరీం బిజినేపల్లి మండల అధ్యక్షుడు మల్లయ్య గౌడ్ కార్యదర్శి బాలయ్య పాలెం అధ్యక్షులు కృష్ణా గౌడ్ కార్యదర్శి సురేందర్ తోపాటు పలువురు పాల్గొన్నారు

## వరి కొనుగోలు ప్రారంభించాలి



**నాగర్ కర్నూల్ మే 18 (స్కై న్యూస్):**జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారంసిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం లో ఆయన మాట్లాడుతూ జిల్లాలో వరి కోతలు ప్రారంభమై 15 రోజులు కావస్తున్న నేటికీ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలలో ఉన్నటువంటి ధాన్యాన్ని కొనుగోలు చేయక కాంటాలు చేయక నిర్లక్ష్యం వహిస్తున్నారని తక్షణమే కొనుగోలు చేసి వెంటనే లారీలకు ఎత్తి గోదాములకు తరలించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వరి కొనుగోలు కేంద్రాలకు దాన్యం వస్తున్న గన్ని బ్యాగులు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని గన్ని బ్యాగులు రైతులే కొనుగోలు చేసి తీసుకురావాలని రైతులే బస్తాలకు నింపాలని రకరకాల నిబంధనలతో రైతాంగాన్ని ఇబ్బందులు గురిచేస్తున్నారని తక్షణమే జిల్లాలోని రైతులందరికీ వరి, మొక్కజొన్న రైతులకు సరిపడా గన్ని బ్యాగులు ఇవ్వాలని కొనుగోలు చేసిన మొక్కజొన్నలు, ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించాలని ఆయన కోరారు ఇప్పటికీ చాలా గ్రామాలలో వరి మొక్కజొన్న కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని భారీ వర్షాల వలన మొక్కజొన్న , వడ్లు తడిసి రైతులు ఆందోళన చెందుతున్నారని వర్షానికి తడిసిన ధాన్యం మొక్కజొన్నలను సైతం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు రైతులతో హమాలీల పేరుతోటి బస్తాకు 45 రూపాయలు వసూలు చేస్తున్నారని కొనుగోలు కేంద్రాలలో అనేక కొర్రీలు పెట్టి రైతులను ఇబ్బందులు పెట్టకుండా సజావుగా కొనుగోలు చేసి కొనుగోలు చేసిన వారం రోజుల లోపల రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు జిల్లాలోని చాలా చోట్ల మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో ప్రైవేటు వ్యాపారులు జోక్యం చేసుకొని రైతులు వ్యవసాయ శాఖ దగ్గర కూపన్లు తీసుకువచ్చి ఇస్తే క్వింటాలకు 2000 రూపాయలు కు కొనుగోలు చేస్తామని కూపన్ లేకుంటే 1600,1700 రూపాయలకే కొనుగోలు చేస్తామని రైతులను నట్టేట ముంచుతున్నారని కూపన్ తెచ్చిన రైతుల పేర్లతోటి నేరుగా సింగల్ విండో కొనుగోలు కేంద్రాలలో ప్రైవేటు వ్యాపారులు అమ్మకాలు చేస్తూ లాభాలు గడిస్తున్నారని తక్షణమే మార్కెట్ అధికారులు జోక్యం చేసుకొని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో ప్రైవేటు వ్యాపారుల జోక్యాన్ని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు వరి కొనుగోలు సైతం జిల్లా వ్యాప్తంగా తరుగు, తాలు పేరుతో బస్తాకు నాలుగు నుంచి ఐదు కిలోలు తరుగు తీస్తున్నారని ఇది దుర్మార్గమైన చర్య అని తక్షణమే ఎలాంటి తరుగు లేకుండా 40 కిలోల బస్తాకు 40 కిలోల వడ్లు ఖాళీ బస్తా తూకమే వేసే విధంగా జిల్లా డిఆర్డిఏ పిడి జోక్యం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు ఈ సమావేశం లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎల్ దేశీయ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు సి బాల్ రెడ్డి, సి. ఆంజనేయులు సహాయ కార్యదర్శులు బి బాల పేరు, నాగరాజు గౌడు లు పాల్గొన్నారు

# సమసమాజ స్థాపన ప్రజానాట్యమండలి లక్ష్యం...







**చారిత్రాత్మక పోరాటాలు కీలకపాత్ర**

**సామాజిక అంశాలపై గళం విప్పుతాం**

**ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్**

**నాగర్ కర్నూల్ మే 18 (స్కై న్యూస్)** దేశంలో అంతరాలు లేని సమ సమాజ స్థాపన కోసం ప్రజానాట్యమండలి కళాకారులు తమ గళం విప్పుతూ లక్ష్యాన్ని చేదించేందుకు ప్రజా చైతన్యానికి కృషి చేస్తున్నట్లు ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే శ్రీనివాస్ వివరించారు సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన నాలుగవ జిల్లా మహాసభల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1943 మే 25న ప్రజానాట్యమండలి దేశ స్వాతంత్రం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని నాటి నుండి అనేక సామాజిక అంశాలపై ప్రజలను చైతన్యం చేస్తూ పోరాటాలు నిర్వహించినట్లు వివరించారు. దేశ స్వాతంత్రోద్యమంలో నైజాం నవాబుకు గోరి కట్టి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించడంతోపాటు మళ్లీ దశ తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిందని వివరించారు. సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు వివక్షత మతోన్మాదం లపై చరమగీతం పాడేందుకు ఎన్నో పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ రాజకీయ రంగంలో స్వాతంత్ర ఉద్యమంలో ప్రముఖ శని రంగంలో ఎందరినో తీర్చిదిద్దిన ఘనత ప్రజానాట్యమండలికి ఉందన్నారు ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల నరసింహ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ నిర్వహించే పోరాటాలకు ప్రజానాట్యమండలి అండగా నిలుస్తుందని అన్నారు. ప్రజల చైతన్యం కోసం నిర్వహించే పోరాటాలలో గళం వినిపించే సందర్భంలో సిపిఐ అండగా ఉంటుందని తెలిపారు. నేటికీ అనేక మంది కళాకారులు ఆర్థిక ఇబ్బందుల్లో సతమతమవుతున్నారని వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ఆదుకోవాలని కోరారు. అంతరించిపోతున్న గ్రామ కళా ప్రదర్శనలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అందుకు సిపిఐ పోరాటం నిర్వహిస్తుందన్నారు కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లేష్ విజయుడు సీనియర్ నాయకులు నరసింహ గోపాల్ వాసు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ తో పాటు రవీందర్ సలేశ్వరం చందు యాదగిరి కేశవులు రామస్వామి శ్రీనివాస్ సురేష్ ఉషన్న కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

# మహిళలు, నిరుద్యోగులు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి...

**యూబీఐ సామాజిక సేవలు అభినందనీయం**

**తెలంగాణ రాష్ట్రం దేశానికి మోడల్ గా నిలుస్తోంది**

**ఆర్ఎస్ఈటిఐ ప్రారంభోత్సవంలో ఎంపీ మల్లు రవి**



**జోగులాంబ గద్వాల, మే 18(స్కై న్యూస్):**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలను మహిళలు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మల్లు రవి అన్నారు. యూబీఐ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమంలో భాగంగా గద్వాలలో ఏర్పాటు చేసిన ఆర్ఎస్ఈటిఐ (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్) ను సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎంపీ మల్లు రవి ప్రారంభించారు. పూజ కార్యక్రమాల అనంతరం శిక్షణ కేంద్రం వివిధ విభాగాలను రిబ్బన్ కట్ చేసి ముఖ్య అతిథులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ యువతకు కుట్టు మిషన్ తో పాటు వివిధ అంశాల్లో బ్యాచ్ లవారీగా శిక్షణ ఇస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్స్ ఇవ్వడమే కాక కుట్టుమిషన్లను కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారికి సంబంధిత అధికారులు ప్రైవేటు రంగంలోనూ ఉద్యోగాలు కల్పిస్తారన్నారు. ముద్ర, విశ్వకర్మ, పీఎం ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ పథకాల ద్వారా నిరుద్యోగులకు వివిధ బ్యాంకులలో రుణాలు మంజూరు చేస్తున్నందున స్వయం ఉపాధి పొందవచ్చన్నారు. డెయిరీ, కోళ్ల ఫారం వంటి రంగాల్లోనూ రాణించవచ్చన్నారు. యువత ప్రభుత్వ ఉద్యోగాలపైనే ఆధారపడకుండా బ్యాంకులు ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. మెప్మా, ఐకెపి ఆధ్వర్యంలోనూ స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు పెద్ద ఎత్తున రుణాలు ఇస్తుండడంతో సద్వియోగం చేసుకుంటున్నారన్నారు. నిరుద్యోగ యువత ఆర్థిక ప్రగతికి సహకరిస్తున్న యూబీఐ సామాజిక సేవ కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. గద్వాలతోపాటు నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుకు కూడా గతంలో యూబీఐ సహకరించిందన్నారు. ఆయా జిల్లాల్లో ఆర్ఎస్ఈటిఐ నూతన భవన నిర్మాణాలకు ఎకరా చొప్పున స్థలం కేటాయించినందున యూబీఐ ఉన్నతాధికారులు బడ్జెట్ మంజూరు చేస్తే వచ్చే ఆరు నెలల్లోనే నిర్మాణాలను పూర్తి చేయవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, గృహజ్యోతి పథకంతో గృహ అవసరాలకు నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందిస్తుండడంతో పలు రాష్ట్రాలు స్ఫూర్తి పొంది ఇటువంటి పథకాలను అక్కడ కూడా అమలు చేస్తుండడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే మోడల్ గా నిలుస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు వివిధ అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు ఆర్ఎస్ఈటిఐ గతంలో ఉమ్మడి జిల్లాల్లోనే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేదని, ప్రస్తుతం కొత్త జిల్లాలలోనూ ప్రారంభించడం అభినందనీయమన్నారు. కనీసం పదవ తరగతి చదివి 19 నుంచి 50 సంవత్సరాల లోపు ఉన్న నిరుద్యోగులకు టైలరింగ్, ఎలక్ట్రీషియన్, ఫోటోగ్రఫీ, ప్లంబింగ్, తదితర రంగాల్లో శిక్షణ ఇస్తున్నారని భవిష్యత్తులో కంప్యూటర్ ఆధారిత కోర్సులను కూడా నేర్పించేందుకు అవకాశం ఉందన్నారు. శిక్షణ కేంద్రంలో భోజన వసతి సౌకర్యాలు కూడా కల్పిస్తున్నందున నిరుద్యోగులు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. మొదటి బ్యాచ్ లో టైలరింగ్ లో శిక్షణ తీసుకుంటున్న వారిని చూసి మిగతా అంశాల్లో కూడా శిక్షణ పొందేందుకు నిరుద్యోగులు పెద్ద ఎత్తున కేంద్రానికి వస్తారని పేర్కొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారు ఇందిర మహిళ శక్తి పథకం, పీఎంఈజిపి, ముద్ర, పిఎం ఇంటర్నషిప్ వంటి పథకాలతో రుణాలు తీసుకొని స్వయం ఉపాధి పొందవచ్చన్నారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ లో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు పొంది ఆర్థికంగా ఎదగాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో చింతలపేట వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ సమీకృత బాలుర వసతిగృహంలో నిర్మించిన మరుగుదొడ్లను ఎంపీ, కలెక్టర్, ఇతర అతిథులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ నరసింహులు, అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఆర్డిఓ ముషాహిదా బేగం, యుబీఐ హైదరాబాద్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్ రవీంద్రబాబు, మహబూబ్ నగర్ రీజినల్ హెడ్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ హెడ్ మురళీకృష్ణ, డీఈవో విజయలక్ష్మి ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత, ఎల్డిఎం శ్రీనివాసరావు, ఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నేతలు, యుబిఐ వివిధ శాఖల మేనేజర్స్, తదితరులు పాల్గొన్నారు.

# 60 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు కనీస పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలి...

**సి రాజు తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం(టి యు సి ఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి**



**దేవరకద్ర మదనపురం మే 18 (స్కై న్యూస్);** వనపర్తి జిల్లా మదనాపురం మండలం కొత్తపల్లి గ్రామంలో సోమవారం భవన నిర్మాణ కార్మికులతో కలిసి కరపత్రాలు పంచి గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా సి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ఉన్న కార్మికులకు పూర్తిస్థాయిలో ఫలితాలు అందడం లేదు రాష్ట్రంలో ఉన్న కార్మికులందరికీ బిఓసి కార్డులు లేవు కార్డు తీసుకున్న కార్మికులు రెన్యువల్లు చేసుకోలేకపోతున్నారు అన్నారు. కార్డు ఉండి రెన్యువల్ అయినా కార్మికులకు క్లెయిమ్స్ సక్రమంగా అందడం లేదు అన్నారు. ఏ రకంగా చూసిన నిరక్షరాసులైన భవన నిర్మాణ కార్మికులకు సులభతరంగా లబ్ధి దొరకడం లేదు అన్నారు. దాంతో తీర్వమైన నష్టాలకు గురవుతున్నారు అన్నారు. 60 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికుడికి కార్డు ఉపయోగపడటం లేదు అన్నారు. భవన నిర్మాణ కార్మికుడిగా నెలకు 1 చొప్పున సంవత్సరానికి 12 రూపాయలు చెల్లిస్తున్న ఆ కార్మికుడికి పెన్షన్స్ సౌకర్యం లేదు అన్నారు. ప్రభుత్వ వాగ్దానంలో భాగంగా సహజంగానే పెన్షన్లు ప్రకటిస్తున్న ప్రభుత్వాలు కార్మికుడిగా నమోదు చేసుకున్నప్పటికీ పెన్షన్లు ప్రకటించడానికి ప్రభుత్వం వెనకాడుతున్నది అన్నారు. చలిలో వణుకుతూ, వానలో తడుస్తూ, ఎండలో ఎండుతూ, ఆరుగాలం కష్టపడి నిర్మాణాలు ( ప్రాజెక్టులు, పెద్ద పెద్ద బిల్డింగులు) చేస్తున్న జాతి నిర్మాణం కోసం కృషి చేస్తున్న పెన్షన్ ఇవ్వడం లేదు అన్నారు.60 సంవత్సరాల పైబడిన వారికి నెలకు 9000 పెన్షన్ ఇవ్వాలని కోరుతున్నాం అన్నారు. ప్రస్తుతం ఉన్న సంక్షేమ పథకాలు డెలివరీ, మ్యారేజ్ గిఫ్ట్, సహజ మరణం, పథకాలను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. తదితర డిమాండ్ల సాధన కోసం ఈనెల 25 వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమానికి మదనపురం మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు తిమ్మరాజు, కార్తీక్, సుధాకర్, మాసన్న, శేఖర్, కొల్లం, మహేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## యన్నం వెంకట్ రెడ్డి పుత్రుల సారీ, ధోతి కార్యక్రమానికి హాజరైన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**రంగారెడ్డి జిల్లా మే 18: ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ బైపాస్ రోడ్డులోని కేకేఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన యన్నం వెంకట్ రెడ్డి పుత్రులు హయాతి రెడ్డి, యువన్ రెడ్డి వారి సారీ ఌ ధోతి కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించిన విష్ణువర్ధన్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు విద్యలో జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి ఇసునాథి శ్రీనివాస్, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు మెద్దె గణేష్, బీజేపీ నాయకులు సుధాకర్ అప్పా గారు, భాస్కర్ గారు, శ్రవణ్ గారు, ఆనంద్, బాబ్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వార్తాతరంగాలు


# భూదాన్ భూముల పరిరక్షణ పై దృష్టి సారించాలి....

**భూదాన్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి**

**జిల్లా సర్వోదయ మండల్ నూతన అధ్యక్షుడుగా నవీన్**

**కల్వకుర్తి మే 18 (స్కైన్యూస్)** చాకు గురవుతున్న భూదాన్ భూములను ప్రభుత్వం పరిరక్షించేందుకు తెలంగాణ రాష్ట్రంలో భూదాన్ బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని సర్వోదయ మండల్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ నాయక్ కార్యదర్శి గిరి ప్రసాద్ డిమాండ్ చేశారు సోమవారం పట్టణంలోని యుటిఎఫ్ భవనంలో నిర్వహించిన జిల్లా సర్వోదయ మండల్ మహాసభలో నూతన అధ్యక్షుడిగా నవీన్ ను కార్యదర్శిగా అవుట వెంకటస్వామిని నియమించారు ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీలో జిల్లా ప్రతినిధిగా రాములు, ఉపాధ్యక్షులుగా శివశంకర్ చిన్న స్వామి సహాయ కార్యదర్శులుగా నాగయ్య రాము యాదవ్ కోశాధికారిగా జగుపతి కార్యవర్గ సభ్యులుగా గోపి పాండయ్య తో పాటు పలువురిని నియమించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో భూదాన్ భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం భూదాన భూముల పరిరక్షణకు ప్రత్యేక చట్టాన్ని



తీసుకురావాలని అన్యాక్రాంతమవుతున్న భూములను పరిరక్షించి భూదాన్ బోర్డు ద్వారా పంపిణీ చేయాలని కోరారు అనంతరం సర్వోదయం మండల్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలుగా ప్రవీణ ఉపాధ్యక్షురాలుగా శశికళ కార్యదర్శిగా



రాణి సాయి కార్యదర్శిగా శివాని లను నియమించారు యువత జిల్లా అధ్యక్షులుగా శ్రీనివాసులు కార్యదర్శిగా వెంకటేష్ లను నియమించి పలు తీర్మానాలను చేశారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ జిల్లాలోని అనేక ప్రాంతాలలో భూదాన్ భూములు ఉన్నాయని ప్రజా ప్రతినిధుల సహకారంతో వాటిని స్వాధీనం చేసుకొని పేదలకు పంపిణీ చేస్తామని తెలిపారు

## నూతన పీ హెచ్ సీ ని పరిశీలించిన కలెక్టర్

**నారాయణపేట మే 18 (స్కైన్యూస్)** నారాయణ పేట జిల్లా కృష్ణా మండల కేంద్రంలో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ. కోటి 43 లక్షల తో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ సీహెచ్. ప్రియాంక పరిశీలించారు. కేంద్రంలోని వివిధ విభాగాల గదులను చూశారు. ఇంత వరకు కృష్ణా



మండలానికి పీ హెచ్ సీ లేదా అని ప్రశ్నించగా కృష్ణా మండలం కొత్తగా ఏర్పడిందని, గతంలో మాగనూరు పీ హెచ్ సీ లోనే కృష్ణ మండలానికి చెందిన ప్రజలు సేవలు పొందేవారని, ఇప్పుడు కొత్తగా నిర్మించిన పీ హెచ్ సీ అందుబాటులోకి రానుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ కలెక్టర్ కు తెలిపారు. నూతన పీ హెచ్ సీ లో ఇంకా ఏమైనా పనులు మిగిలి పోయాయా? అని కలెక్టర్ అడగడంతో .. పనులన్నీ పూర్తయ్యాయని డీ ఎం అండ్ హెచ్ ఓ తెలిపారు. అయితే జూన్ 2 న నూతన పీ హెచ్ సీ ప్రారంభోత్సవానికి జిల్లా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సమయం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ తహసిల్దార్ శ్రీనివాస్, డిపివో బిక్షపతి, కృష్ణా గ్రామ సర్పంచి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి

**మంత్రి పదవిలో ఉంటే కేసు తప్పుదోవ పట్టే ప్రమాదం ఉంది**

**సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్**

**రంగారెడ్డి జిల్లా మే 18:( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి వెంటనే



బర్తరఫ్ చేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు, జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో సీపీఐ పార్టీ మండల కౌన్సిల్ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి కె. రామస్వామి అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపై నమోదైన కేసులో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా వెంటనే విచారణ పూర్తి చేసి తగిన శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని కోరారు మంత్రి పదవిలో కొనసాగితే కేసును తప్పుదోవ పట్టించే అవకాశం ఉందని ఆయన ఆరోపించారు "బేటీ పడావో -- బేటీ బచావో" అనే నినాదం ఇచ్చే నాయకులు మహిళల భద్రతపై బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. ప్రభులింగం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి ఎం. సత్తిరెడ్డి, ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్, ఇన్‌సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, ఎన్ఎఫ్ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, గీత పనివాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, కౌన్సిల్ సభ్యులు పాపయ్య, పెంటయ్య, బండ ఎలీషా, సాయిలు, పోచయ్య, మల్లేష్, వినోద్, లలిత, మీనాక్షి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు పెరిగిన పెట్టుబడులకు తగ్గట్టుగా పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

**తెలంగాణ రక్షణ సేన ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి. ముస్తఫా డిమాండ్**

**రంగారెడ్డి జిల్లా మే 18: ( స్కై న్యూస్ )** కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన మద్దతు ధరలు (ఎం ఎస్ పి) ఏమాత్రం సరిపోవని, అరకొర పెంపుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలంగాణ రక్షణ సేన ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి. ముస్తఫా ఆవేదన వ్యక్తం చేశారు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, కూలీల రేట్లు వ్యవసాయ యంత్రాల అద్దెలు విపరీతంగా పెరిగిపోయిన ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్రం పెంచిన ఈ స్వల్ప ధరలు రైతుల పెట్టుబడి ఖర్చులకు కూడా సరిపోవడం లేదని వారు పేర్కొన్నారు మొక్కజొన్న గత ఏడాది క్వింటాలుకు రూ. 2,400 ఉండగా, ఈ ఏడాది కేవలం రూ. 10 మాత్రమే పెంచి రూ. 2,410 గా నిర్ణయించడం అత్యంత విచారకరం జొన్నలు గత ఏడాది రూ. 3,749 ఉండగా, ఈ ఏడాది రూ. 4,073 గా నిర్ణయించారు (రూ. 324 పెంపు) అదేవిధంగా ఆకాశాన్ని అంటుతున్న సాగు ఖర్చులతో పోలిస్తే ఈ పెంపు ఏమాత్రం గిట్టుబాటు కాదు ప్రస్తుతం ఒక ఎకరంలో వరి సాగుకు రూ. 30 వేలు, పత్తి సాగుకు రూ. 40 వేల వరకు పెట్టుబడి అవుతోంది స్వామినాథన్ కమిషన్ ( సి ఏ సి పి ) సిఫార్సుల ప్రకారం పెట్టుబడి ఖర్చుకు అదనంగా కనీసం 50 శాతం కలిపి మద్దతు ధరలు ప్రకటించాల్సి ఉండగా, ఆ నిబంధనలను తుంగలో తొక్కారు తెలంగాణ ప్రభుత్వం తక్షణమే స్పందించాలన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అరకొర మద్దతు ధరలపై ఆధారపడకుండా, రాష్ట్ర ప్రభుత్వమే ప్రత్యేక చొరవ తీసుకోవాలి రాష్ట్రవ్యాప్తంగా తక్షణమే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులు పండించిన జొన్నలు, మొక్కజొన్న పంటలను పూర్తి



స్థాయిలో కొనుగోలు చేయాలన్నారు కేంద్రం ఇచ్చిన తక్కువ మద్దతు ధరకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం బోనస్ అందించి రైతులను ఆదుకోవాలని ముస్తఫా పేర్కొన్నారు రైతులు ఆశించిన విధంగా జొన్నలకు, మొక్కజొన్నలకు లాభసాటి ధర దక్కేలా చూడాలి అన్నదాత సుఖీభవ అనేది కేవలం నినాదంగా మిగిలిపోకూడదని ముస్తఫా అన్నారు పెట్టుబడులు పెరిగి, అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రైతాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది తెలంగాణ రక్షణ సేన ముస్లిం మైనార్టీ విభాగం ఎల్లప్పుడూ రైతు పక్షపాతిగా నిలుస్తుంది ప్రభుత్వం వెంటనే స్పందించి జొన్న, మొక్కజొన్న రైతులను ఆదుకోకపోతే రైతాంగంతో కలిసి పెద్ద ఎత్తున నిరసనలు చేపడతాం అని ముస్తఫా హెచ్చరించారు

## ఎస్ ఐ ఆర్ పకడ్బందీగా జరిగేలా బి ఎల్ ఏ లు కృషి చేయాలి

**సర్ జిల్లా ఇంఛార్జి రఘువీర్ యాదవ్**

**నారాయణపేట మే 18: (స్కైన్యూస్)** ఎన్నికల కమిషన్ ఓట్ల ప్రక్షాళనకు నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ నారాయణపేట జిల్లాలో పకడ్బందీగా జరిగేలా బిజెపి బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది, సర్ జిల్లా ఇంఛార్జి రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి బి ఎల్ ఏ లు దగ్గరుండి అధికారులకు సహకరించాలని అన్నారు. ముఖ్యంగా దొంగ ఓట్లను తొలగించాలని, రోహిగ్యాల ఒక్క ఓటు ఉండకుండా చూడాలని, వలస వెళ్లి



అక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న వారి ఓట్లను తొలగించాలని, చనిపోయిన వారి ఓట్లను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఓట్లను తొలగించాలని సూచించారు. అధికార కాంగ్రెస్, మైనార్టీ ఓట్లకు కక్కుర్తి పడే బి ఆర్ ఎస్ పార్టీలు పక్షిమ బెంగాల్ నుంచి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో రోహిగ్యాలు జొరబడుతున్నారని అట్టి వారి ఓట్ల నమోదుకు ఆపార్టీలు పని చేస్తాయని హెచ్చరించారు. దీని పట్ల ప్రతి ఏజెంట్ అప్రమత్తంగా ఉండి దొంగ ఓట్లను నమోదు చేయకుండా అడ్డుకోవాలని కోరారు.

## ప్రతి ఒక్కరూ సన్మార్గంతో భగవంతుడి సేవలో తరించాలి...

**స్వామి విద్యా సింధు మాధవ తీర్థులు**

**నారాయణపేట మే 18: (స్కైన్యూస్)** ప్రతి ఒక్కరు దైనందిన కార్య క్రమాలతో పాటు సన్మార్గంలో నడిచి భగవంతుడి సేవలో తరించాలని బెంగళూరుకు చెందిన స్వామి విద్యా సింధు మాధవ తీర్థులు అన్నారు. అధిక మాసాన్ని పురస్కరించుకొని



సోమవారం నారా యణపేట లక్ష్మీ నరసింహ సహిత రాఘవేంద్ర స్వామి ఆలయంలో భాగవత సప్త కార్యక్రమం ప్రారంభం నిర్దే శించి స్వామీజీ ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. ఏడు రోజులపాటు ఉదయం సాయంత్రం స్వామీజీ అనుగ్రహ భాషణం చేస్తారు. మధ్యాహ్నం శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహాలకు సంస్థాన పూజ స్వామీజీ నిర్వహించారు. కార్యక్ర మంలో యజ్ఞ నారాయణ పురోహిత్, జోషి రఘు ప్రేమాచారి రాఘవేంద్ర సేవాసమితి సభ్యులు నరసింహ చారి అనిల్ జయ సాయి శ్రీవత్స నరసింహ సీతారాం రావు ధరణి ధర్ దీక్షిత్ శేషు శక్తిపీఠం స్వామి శాంతానందా యజుర్వేద స్మార్త పండితులు విద్వాన్ విభావసు పురోహిత్, విద్వాన్ ధీరజ్ ప్రహ్లాద తదితరులు ఉన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతినిత్యం నడక

**క్రీడలతో ఆత్మవిశ్వాసం పెంపు**

**దూర అలవాట్లకు దూరంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**నాగర్ కర్నూల్ మే 18 (స్కై న్యూస్)** ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా జీవించేందుకు ప్రతినిత్యం కొంత సమయం వ్యాయామం క్రీడలకు సమయం కేటాయించాలని వృద్ధులకు కూడా నడక ఎంతో శక్తిని ఇస్తుందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలో జిల్లా యువజన క్రీడల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో భాగంగా క్రీడలు యువత ఆరోగ్యం అనే అంశాలకు సంబంధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం నుండి ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత ఆరోగ్యం సమాజానికి ఎంతో కీలక మన్నారు. క్రీడలలో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణతో పాటు ఆత్మవిశ్వాసం పెరుగుతాయని వివరించారు. ట్యాంక్ బండి



వరకు నిర్వహించిన2ఖ రన్ లో పాల్గొన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం యువత శక్తి క్రీడా సంస్కృతిని కాపాడేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలలో ఆసక్తిని కనబరుచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల శాఖ అధికారి సీతారాం నాయక్ అదనపు ఎస్పీ




నోముల వెంకటేశ్వర్లు మునిసిపల్ చైర్మన్ తీగల సురేంద్ర కుమార్ వైస్ చైర్మన్ బాదం రమేష్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవికుమార్ నాయక్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జక్కా రాజ్ కుమార్ రెడ్డి తోపాటు వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# సనాతన ధర్మంలో గోవు మన కామధేనువు

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**రంగారెడ్డి జిల్లా మే 18: ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో శ్రీ అనంత పద్మనాభ స్వామి టెంపుల్ లోని గోశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మన్నే జీవన్ రెడ్డి, ఈ సందర్భంగా ఆలయ కమిటి బెజవాడ అనిత రెడ్డి మాజీ జడ్పిటిసి శ్యామ్ సుందర్ రెడ్డి ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ సనాతన ధర్మంలో గోవును కామధేనువుగా భావిస్తారనీ గోశాలలలో గోసేవ చేయడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని అదేవిధంగా గోశాలల నిర్వహణ ద్వారా స్థానికులకు, రైతులకు ఉపాధి



లభిస్తుందనీ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ఉమ్మడి మండల



మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, గ్రామ సర్పంచ్ జగన్, కొమ్ము కృష్ణ సుదర్శన్ గౌడ్ సిద్దాపూర్ శేఖర్ రెడ్డి, అంబటి ప్రభాకర్ విగ్నేష్ రెడ్డి కుమారస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎప్ సెట్ 50వ ర్యాంక్ సాధించిన విద్యార్థిని సాత్విక్ రెడ్డి ని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు మురళీకృష్ణ యాదవ్

**రంగారెడ్డి జిల్లా మే 18: ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం సాయిబాబ కాలనీకి చెందిన రమణ రెడ్డి కుమారుడు సాత్విక్ రెడ్డి ఇటీవల నిర్వహించిన ఎప్ సెట్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 50వ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువనాయకులు మురళీకృష్ణ యాదవ్ వారి స్వగృహానికి వెళ్లి సాత్విక్ రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాత్విక్ రెడ్డి సాధించిన విజయం షాద్ నగర్ ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చని, యువతకు సాత్విక్ ఆదర్శంగా నిలుస్తాడని అన్నారు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ



కార్యక్రమంలో కౌన్సిలర్ ఎస్పీ శివ నాయకులు రాజేందర్ సింగ్, భాను శర్మ, రామకృష్ణ యాదవ్, మాధవ రెడ్డి, బంగ్లకాడి శ్రీనివాస్, వేణు, పృథ్వీరాజ్, సందీప్ ఆంజనేయులు, రహమాన్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

వార్తాతరంగాలు

మంగళవారం 19 మే 2026

# ఐకెపి వివోఏల సమస్యలు పరిష్కరించాలి...

**చేవెళ్లలో ప్రారంభమైన ఐకెపి వివోఏల సమ్మె**

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**



**రంగారెడ్డి జిల్లా మే 18: ( స్కై న్యూస్ )** రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో వివోఏల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఐకెపి వివోఏలు చేవెళ్ల పట్టణ కేంద్రంలో సమ్మెకు దిగారు ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, ఐకెపి వివోఏ మండల సలహాదారు చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే వివోఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు వివోఏల సమస్యలను పరిష్కరించాలంటూ అనేక దఫాలుగా ప్రభుత్వానికి వివిధ రూపాల్లో వినతులు అందించినప్పటికీ ప్రభుత్వం స్పందించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వివోఏలకు పలు హామీలు ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి 28 నెలలు గడిచినా ఇప్పటివరకు ఒక్క హామీ కూడా అమలు కాలేదని ఆరోపించారు వెంటనే కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతులు ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఐకెపి వివోఏ సంఘం చేవెళ్ల మండల అధ్యక్షురాలు కవిత, ప్రధాన కార్యదర్శి ఆలూరు ప్రమీల, కోశాధికారి జ్యోతి, వివోఏలు శంకర్, సుజాత, ప్రేమలత, అమృత, నిర్మల, సల్మా, అస్రా బేగం, లలిత, స్వప్న, హేమలత, కవిత, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక, చారిత్రక, పరిశోధన కేంద్రంగా మూడ్ మల్ నిలువు రాళ్ళు

**నిలువురాళ్ల ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిది**

**జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక**



**నారాయణపేట మే 18 (స్కైన్యూస్)** ముడుమల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణమని నారాయణపేట జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా కృష్ణా మండలం ముడుమల్ నిలువు రాళ్ల (మెన్హిర్స్) ను ఆమె సందర్శించారు. నిలువు రాళు ,, సప్తర్షి మండలంతో ఖగోళ పరిజ్ఞానాన్ని, కాలాలను, వాతావరణ మార్పులను ఆనాడే తెలుసుకునేవారని, కాలాలను గుర్తించడానికి ఆది మానవులు నిలువురాళ్లను ఓ క్రమంలో ఏర్పాటు చేసినట్లు ఆర్కియాలజీ శాఖకు చెందిన అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఎలాంటి సాంకేతికత లేని 4 వేల సంవత్సరాల క్రితమే రాళ్ల ద్వారా తెలుసుకోవడం అనేది ఆబ్బురపరిచేలా, అద్భుతంగా ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఈ నెల 18 నుంచి 23 వరకు యువజన క్రీడా/పర్యాటక వారోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని ఆమె సూచించారు. రాష్ట్ర పర్యాటక శాఖ కు సంబంధించిన వారోత్సవాల టూరిస్ట్ గైడ్ పోస్టర్ తో పాటు మూడ్ మల్ నిలువు రాళ్ళ విశిష్టత ను తెలిపే ప్రచార పత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీపీ ఆర్ వో రషీద్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటేశ్ శెట్టి, మూడ్ మల్ సర్పంచి, పురావస్తు శాఖ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా దృక్పథంతో పేదలకు సేవలు అందించాలి...

**ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్ రెడ్డి**





**నాగర్ కర్నూల్ మే 18 (స్కై న్యూస్)** ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలు కొంత వ్యాపార దృక్పథం తో పాటు మానవత దృక్పథంతో ఆసుపత్రులకు వచ్చే రోగులకు కొంత ఉచితంగా సేవలు అందించినప్పుడు పేదల గుండెల్లో చిరస్మరణీయంగా నిలుస్తారని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలో మల్లికార్జున న్యూరో ఆసుపత్రి ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని వివిధ నిష్ణాతులైన వైద్యులు సేవలు అందించేందుకు ఆసుపత్రులను ప్రారంభించడం ఎంతో సంతోషమని అన్నారు. చిన్న చిన్న సమస్యలకు ఇతర ప్రాంతాలకు వెళ్లి అనేక ఇబ్బందులు ఎదుర్కొనే రోగులకు ఈ ప్రాంతంలోనే వివిధ విభాగాలకు చెందిన ఆస్పత్రిలో మెరుగైన సేవలు అందుతున్నాయని పేద రోగులను కూడా ప్రత్యేక దృష్టితో వైద్యం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు మున్సిపల్ చైర్మన్ తీగల సునింద్ర కుమార్ వైస్ చైర్మన్ బాదం రమేష్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రాగెస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట సాయిబాబా పట్టణ అధ్యక్షులు జక్కా రాజ్ కుమార్ రెడ్డి కౌన్సిలర్లు నిజాం సింధు మాధవి రాజు సునీత గౌడ్ పద్మమ్మ శ్రీనివాసులు రాజేశ్వరి చంద్రకళ తోపాటు ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బద్వేల్ లో పెట్రోల్ రేటు పెంపు పై వైసీపీ శ్రేణులు పోరుబాట

**ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి పత్రం**

**బద్వేలు:** బద్వేలు లో సోమవారం పెట్రోలు రేటు పెంపుకు నిరసనగా వైయస్ఆర్సిపి బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించి, బద్వేలు ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న రాష్ట్రంలో ఒక్క సంక్షేమ పథకం అమలు చేసిన ఆనవాలే లేవని ఎమ్మెల్యే తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఐదు సంవత్సరాలకు గాను చేసిన అప్పు 3.3 లక్షల కోట్లు అయితే, ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలకె 3,56,455 లక్షల కోట్లు అప్పు చేశారని, ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరో శ్రీలంకగా మారిందని చెబుతూ, రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సంపద సృష్టిస్తానని అదే సంపద రాష్ట్ర ప్రజలకు పంచి పెడతానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన వ్యాఖ్యలు ఏమయ్యా అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, పక్క రాష్ట్రంలో 103 రు పెట్రోల్ రేటు ఉంటే మన రాష్ట్రంలో 113 రు పెట్రోల్ రేటు ఉందని, పెట్రోల్ రేటు తగ్గించి ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించాలని, రాష్ట్రంలో రోజుకి డీజిల్ పై 3 కోట్లు, పెట్రోల్ పై 6 కోట్లు భారం ప్రజలపై పడుతుందని, గత ప్రభుత్వ హయాంలో పెరిగిన పెట్రోల్ డీజిల్ రేట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ సెల్ఫీలు తీసుకున్నారని, ప్రస్తుతం పెట్రోల్ డీజిల్ పై రేట్లు పెరిగి సామాన్య ప్రజలపై భారం పడుతున్న ఎందుకు స్పందించడం లేదని ఆమె తెలిపారు.

# ఎట్టకేలకు దొంగ అరెస్ట్

**10 దొంగతనాలు చేసిన నిందితుడు.**

**భారీ మొత్తంలో నగదు బంగారు వెండి స్వాధీనం**




**నారాయణపేట మే 18: (స్కైన్యూస్)** మక్తల్ ,మరికల్ పోలీస్ స్టేష న్ల పరిధిలో వరుస దొంగత నాలకు పాల్పడుతున్న నేరస్తుడిని ఎట్టకేలకు మక్తల్ పోలీసులు అరెస్ట్ చేసి, భారీ మొత్తంలో నగదు, బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ నారాయణపేట లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వివరాలు వెల్లడించారు. తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో మక్త ల్ ఎస్ఐ వై. భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో నారాయణపేట క్రాస్ రోడ్డులో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, ద్విచక్ర వాహనంపై వచ్చిన వ్యక్తి పోలీసులను చూసి అనుమానాస్పదంగా బైక్‌ను వదిలేసి పారిపోవడానికి ప్రయత్నించాడనీ తెలిపారు. ఎస్ఐ సిబ్బంది వెంటాడి అతడిని అదుపులోకి తీసు కుని విచారించగా అతని పేరు కర్రెం సూర్యనారాయణ ఏ తిమ్మప్ప ఏ తిప్పి ఏ సూర్య మక్తల్ అంబేద్కర్ కాలని వాసి అని తెలిపారు. మక్తల్ లో పలు దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. అతని వద్ద ఉన్న బ్యాగ్‌ను తనిఖీ చేయ గా మంకీ క్యాప్, దొంగతనా లకు ఉపయోగించిన పని ముట్లు, చోరీ చేసిన ఆస్తికి సంబంధించిన వివరాలు లభించాయన్నారు. నిందితుడు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బానిసై డబ్బుల కోసం దొంగతనాలకు పాల్ప డుతున్నాడు. సోషల్ మీడి యా ప్రభావంతో గత ఏడాది కాలంగా మక్తల్ ప్రాంతంలోని షాపులు, వైన్ షాపులు, తాళం వేసిన ఇండ్లను పగటి సమయంలో రెక్కీ నిర్వహిం చేవాడనీ రాత్రి సమయంలో మంకీ క్యాప్, గ్లౌజులు ధరించి గుర్తుపట్టకుండా ముసుగు వేసుకొని జాగ్రత్తలు తీసుకు నేవాడనీ తెలిపారు. ఎలక్ట్రిక్ కట్టర్, భారీ సుత్తి, కట్టింగ్ ప్లేయర్స్, స్క్రూడ్రైవర్లు వంటి పనిముట్లతో షట్టర్ల తాళాలు, తలుపులు పగు లగొట్టి నగదు, బంగారం, వెండి ఆభరణాలు చోరీ చేసేవాడన్నారు. గత సంవ త్సరం మే నెల నుంచి ఇప్ప టివరకు మొత్తం 10 దొంగత నాలకు పాల్పడ్డాడనీ తెలిపారు. వీటిలో 9 కేసులు మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధి లో కాగా, 1 కేసు మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైందన్నారు. నిదితుడు ఇప్పట్ వరకు 9,28,000 నగదు, 2 తులాలు బంగా రం,3 కిలోలు వెండి, 7,200విలువైన 2 బాటిళ్ళు,సిగరెట్లుమొత్తం 12,12,000 దొంగలించాడని స్వాదీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. నిందితుని ద్వారా 5,04,000 నగదు,13 గ్రాముల బంగారం,60 తులాలు వెండి,వి ఓ వి 50 మొబైల్ ఫోన్,రియల్ మీ 3 మొబైల్ ఫోన్ 35,000 విలువ చేసే సిగరెట్లు మొత్తం స్వాధీనం 9,19,500 స్వాదీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

**ప్రజలకు ఎస్పీ సూచనలు...**

ప్రజలు తమ ఇళ్లు, వ్యాపార సంస్థలకు బలమైన తాళాలు ఏర్పాటు చేసుకోవాలని, ముఖ్యంగా వ్యాపారులు తమ దుకాణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకో వాలని ఎస్పీ వినీత్ సూచిం చారు. ఎలాంటి అనుమానా స్పద వ్యక్తులు కనిపించినా లేదా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 100 కు సమాచారం అందించాలని కోరారు. ఈ కేసులను ఛేదించి, చోరీ సొత్తును స్వాధీనం చేసు కున్న పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ప్రశంసాపత్రాలు , రివార్డులు అందజేయ నున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ మహేష్, మక్తల్ సీఐ కె. రాంలాల్, ఎస్ఐ లు వై. భాగ్యలక్ష్మి రెడ్డి, పురుషోత్తం, విజయ్ భాస్కర్,సిసిఎస్ టాస్క్ ఫోర్స్ బృందాలు, మక్తల్ క్రైమ్ ఏ ఎస్సై శంకరయ్య పి సి లు అశోక్,నరేష్ ,శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మజిలీస్ పార్టీకి కొమ్ముకాస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**: ధర్మాచార్య సంపర్క ప్రముక్ పగుడాకుల బాలస్వామి**

**గోవులను అక్రమంగా తరలిస్తున్నప్పటికీ చోద్యం చూస్తున్న పోలీసు యంత్రాంగం**

**పోలీసులను భయభ్రాం తులకు గురిచేస్తున్న ఎంఐఎం నేతలు పట్టించుకోని పాలకులు**



**నారాయణపేట మే 18: (స్కైన్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా భాగ్యనగర్ లో గో హత్యలు విపరీతంగా పెరుగుతున్నాయని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కారణమని విశ్వహిం దూ పరిషత్ రాష్ట్ర ధర్మాచా ర్య సంపర్క ప్రముక్ పగడా కుల బాలస్వామి ఆరోపించా రు. ఓటు బ్యాంకు రాజకీయా లకు కక్కుర్తి పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎంఐఎం ఆదేశాలకు తలొగ్గిందని విమ ర్శించారు. ఎంఐఎం ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, కార్పొరేట ర్లు నడిరోడ్డుపై వచ్చి పోలీ సులపైనే దౌర్జన్యం చేస్తున్న ప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం అత్యంత హేయమని ఆయన విమ ర్శించారు. ఈ మేరకు సోమ వారం బాలస్వామి ఓ ప్రకట న విడుదల చేశారు. స్వయం గా రైతు బిడ్డ అయిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిజిపి సి వి ఆనంద్ గోరక్షణలో ప్రత్యేక చొరవ చూపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అత్యాధు నిక గోషాలలు నిర్మిస్తానని చెప్పిన ముఖ్యమంత్రి మరి గోవులను విపరీతంగా కోత కు తరలిస్తుంటే ఎందుకు స్పందించడం లేదని నిలదీ శారు. ముస్లిం అంటే కాంగ్రెస్ కాంగ్రెస్ అంటే ముస్లిం అనే మాటను నిలబెట్టుకోవడంలో రేవంత్ రెడ్డి సఫలీకృతుడు అవుతున్నాడని ఎద్దేవా చేశా రు. ముస్లింల మెప్పుకోసం హిందువుల గొంతు కోస్తా రా..? అని ప్రశ్నించారు. హిందువుల మనోభావాలు తాకట్టుపెట్టి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటు అన్నారు. గోరక్ష చట్టాలు అమలు చేయడం లో పోలిస్ యంత్రాంగం ఘోరంగా విఫలమైందని బాలస్వామి ఆరోపించారు. విధి నిర్వహణలో ఉన్న పోలీ సులకే సవాల్ సవాల్ చేస్తూ భయభ్రాంతులను సృష్టిస్తు న్న ఎంఐఎం నేతలను కట్టడి చేయడంలో చేతులు ముడు చుకుంటున్నారని విమ ర్శించారు. బక్రీద్ దగ్గర పడు తున్న కొద్దీ వేలాది గోవులు భాగ్యనగర్ పాతబస్తీకి చేరు కున్నాయని, వాటిని కాపాడి గోశాలలకు తరలించాలని పోలీసులను డిమాండ్ చేశా రు. నడిరోడ్డుపై పోలీసులను ఎంఐఎం నేతలు భయపెడు తుంటే కూడా స్పందించక పోవడం దారుణం అన్నారు. పైగా గోరక్ష చట్టాలను కఠినం గా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న హిందూ సంస్థల నాయకులపై కేసులు పెట్టడం అత్యంత దారుణం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ సంస్థల నాయకులను భయపెట్టి గోవుల హంతకులకు మద్దతి స్తున్న రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవడం తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు పేరుకు మాత్ర మే ఉన్నాయని, ఎక్కడ కూడా ఆవులను పట్టుకోవ డం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం స్పందిం చి అక్కడక్కడ దంపు చేసిన గోవులను వెంబడే విడుదల చేసి గోషాలకు తరలించాలని బాలస్వామి డిమాండ్ చేశారు.

# దివ్యాంగుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి**





**నాగర్ కర్నూల్ మే 18 (స్కై న్యూస్):** దివ్యాంగుల విద్యార్థుల సంక్షేమం, వారి విద్యా హక్కుల పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. దివ్యాంగ విద్యార్థుల విద్యాభివృద్ధి, స్వయం సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఆయన తెలిపారు. సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని భవిత కేంద్రంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని 81 మంది దివ్యాంగ విద్యార్థులకు 14 రకాల 108 ఉపకరణాలు, సహాయక కిట్లను పంపిణీ చేశారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వీల్‌చైర్లు, హియరింగ్ ఎయిడ్స్, ట్రైసైకిళ్లు, వాకర్లు, విద్యా సామగ్రి తదితర ఉపకరణాలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమాజంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గమనిస్తోందని, వారికి అన్ని విధాలుగా అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. దివ్యాంగులు కూడా సమాజంలో సమాన హక్కులతో జీవించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. విద్య, ఉపాధి, వైద్య సేవలు, పునరావాసం వంటి రంగాల్లో ప్రత్యేక పథకాల ద్వారా దివ్యాంగులకు ప్రోత్సాహం అందిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దివ్యాంగ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని, ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దివ్యాంగ పిల్లలకు కూడా నాణ్యమైన విద్య, అవసరమైన సహాయక ఉపకరణాలు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ మాట్లాడుతూ, దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రభుత్వం "నా విద్య" కార్యక్రమం ద్వారా ప్రత్యేక సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు స్కాలర్షిప్‌లు, ఫిజియోథెరపీ సేవలు, ప్రత్యేక శిక్షణతో పాటు అవసరమైన విద్యా సహాయక ఉపకరణాలను అందిస్తున్నామని చెప్పారు. ప్రతి దివ్యాంగ విద్యార్థి సాధారణ విద్యతో పాటు నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ.కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, విలీన విద్య కోఆర్డినేటర్ వెంకటయ్య, వెంకటేశ్వర శెట్టి, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్, ఉపాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 2కె రన్ ప్రారంభించిన ఎంపీడీవో సుభాషిని

**గౌతమ్ పూర్ నుండి రుద్రంపూర్ ప్రగతి మైదానం వరకు టు కే రన్**







**చుంచుపల్లి మే 18 (:స్కై న్యూస్ ):** ప్రజా పాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా యువజనోత్సవ వారోత్సవాలు యూత్ వీక్ యోగ, ఏరోబిక్స్ 2 కే రన్ ప్రారంభం..తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తేదీ 18 మేనుండి 23 మే వరకు జిల్లా మండల స్థాయిలలో యువజన వారోత్సవాలు యూత్ వీక్ అత్యంత ఘనంగా గౌతమ్ పూర్ నుండి ప్రారంబించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చించుపల్లి ఎంపీడీవో సుభాషిని టూ టౌన్ ఎస్ఐ కిషోర్ ఎం పి ఓ సంధ్య పాల్గొన్నారు. ప్రజా ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఫిట్ ఉ యాక్టివ్ తెలంగాణ అనే నినాదంతో యోగ, ఏరోబిక్స్ 2 కే మారథాన్ రన్ కార్యక్రమాన్ని గౌతమ్ పూర్ కాలనీ పంచాయతీ కార్యాలయం నుండి రుద్రంపూర్ సింగరేణి ప్రగతి వనం వరకు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ముందుగా జండా ఊపి ప్రారంభించిన ఎంపీడీవో సుభాషిని. ఈ కార్యక్రంలో డ్వాక్రా మహిళలు యూత్, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఎంపీడీవో సుభాషిని టు టౌన్ ఎస్ఐ కిషోర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక శ్రమ ద్వారానే ఆరోగ్యం పొందడానికి అవకాశం ఉందని, ఆరోగ్య తెలంగాణ ఫిట్ ఫిట్ ఉ ఆక్టివ్ తెలంగాణ సాదన ధ్యేయంగా ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని క్రీడల ద్వారా చిన్న పిల్లల దగ్గర నుంచి అన్ని వయసుల వారు ఆరోగ్యం ఫిట్నెస్ కలిగి ఉండాలని అందరూ కుడా క్రీడలలో భాగస్వామిలవటం మన ఆరోగ్యాన్ని రక్షించుకోవడం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో గౌతంపూర్ ఉపసర్పంచ్ గంగారం రుద్రంపూర్ ఉపసర్పంచ్ తోటరాజు వివోఏ లు ఆశ వర్కర్లు అంగన్వాడీలు స్కూల్ టీచర్లు పంచాయతీ సెక్రటరీలు గౌతమ్ పూర్ ప్రజలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాక్టస్ పండును తినవచ్చు, సురక్షితమే..



ముళ్లతో కప్పి ఉండే కాక్టస్ పండును చూసిన వెంటనే చాలామందికి దాన్ని తినాలనే ఆసక్తికంటే భయం ఎక్కువగా ఉంటుంది. కానీ సరైన విధంగా పట్టుకుని తొక్క తీస్తే ఈ పండు చాలా రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో దీనిని ప్రిక్లీ పియర్ అని పిలుస్తారు. బయట భాగం గట్టిగా, ముళ్లతో ఉండినా లోపల భాగం మాత్రం తియ్యగా, రసంతో నిండుగా ఉంటుంది. వేసవిలో శరీరానికి చల్లదనాన్ని ఇవ్వడంలో కూడా ఈ పండు ఉపయోగపడుతుంది. కాక్టస్ పండ్లు ఆకుపచ్చ, పసుపు, గులాబీ, గాఢ ఊదా వంటి రంగుల్లో కనిపిస్తాయి. లోపలి గుజ్జు తేమగా ఉండి స్వల్ప తీపి రుచిని ఇస్తుంది. కొంతమంది దీనిని పుచ్చకాయ, బెర్రీల రుచుల మిశ్రమంలా ఉంటుందని చెబుతారు. ఇందులో చిన్న గింజలు ఉంటాయి. అవి తినడానికి సురక్షితమే. ఈ పండులో ఫైబర్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటంతో శరీరానికి పోషణ అందుతుంది.

**ఇలా కట్ చేయాలి..**

ఈ పండుపై ఉండే ముళ్లు మొక్కను రక్షించేందుకు సహజంగా ఏర్పడినవి. పెద్ద ముళ్లతో పాటు కంటికి సరిగ్గా కనిపించని చిన్న రోమాల్లాంటి గ్లోచిడ్స్ కూడా ఉంటాయి. ఇవి చర్మానికి అంటుకుని దురద లేదా అసౌకర్యాన్ని కలిగించవచ్చు. అందుకే పండును చేతులతో నేరుగా పట్టకుండా జాగ్రత్తగా హ్యాండిల్ చేయడం అవసరం. కాక్టస్ పండును కట్ చేయడానికి ముందుగా పదునైన కత్తి, గట్టి కటింగ్ బోర్డు, టాంగ్స్ లేదా మందమైన గ్లౌజులు, తొక్క తీసిన పండును పెట్టడానికి శుభ్రమైన బౌల్ సిద్ధంగా ఉంచుకోవాలి. గ్లౌజులు లేదా టాంగ్స్ ఉపయోగిస్తే ముళ్లు చేతికి గుచ్చుకునే ప్రమాదం తగ్గుతుంది. మొదట పండును టాంగ్స్ సహాయంతో పట్టుకుని నీటితో బాగా కడగాలి. పైభాగంలో ఉండే చిన్న ముళ్లు తొలగేలా మెల్లగా రుద్దాలి. తర్వాత కత్తితో పండు పై భాగం, కింది భాగాన్ని కోయాలి. ఆపై పొడవుగా ఒక చిన్న కోత పెట్టాలి. కోత చాలా లోతుగా కాకుండా కేవలం తొక్క వరకు మాత్రమే ఉండాలి. తర్వాత కత్తి అంచు లేదా వేళ్ల సహాయంతో తొక్కను మెల్లగా పైకి లేపి తొలగించాలి. సాధారణంగా తొక్క ఒకటి లేదా రెండు ముక్కలుగా సులభంగా ఊడిపోతుంది. తొక్కను వెంటనే పారేయాలి. ఎందుకంటే దానిపై ఇంకా చిన్న ముళ్లు ఉండే అవకాశం ఉంటుంది. తొక్క పూర్తిగా తీసిన తర్వాత పండును చేతులతో సురక్షితంగా పట్టుకోవచ్చు.

**అనేక రకాలుగా తీసుకోవచ్చు..**

తొక్క తీసిన కాక్టస్ పండును నేరుగా ముక్కలుగా కట్ చేసి తినవచ్చు. ఇది జ్యూసీగా, చల్లదనాన్ని ఇచ్చేలా ఉండటంతో వేసవిలో మంచి స్నాక్‌గా ఉపయోగపడుతుంది. గింజలు కూడా తినవచ్చు. ఈ పండును ఫ్రూట్ సలాడ్లలో కలిపి తినొచ్చు. సిట్రస్ పండ్లు, బెర్రీలు లేదా మెలన్‌తో కలిపితే మంచి రుచి వస్తుంది. అలాగే స్మూతీలు, జ్యూసుల్లో కూడా ఉపయోగించవచ్చు. మరింత మృదువైన టెక్స్చర్ కావాలనుకుంటే గింజలను వడకట్టుకోవచ్చు. కాక్టస్ పండుతో సోర్బెట్, పాప్సికల్స్, తేలికపాటి పుడ్డింగ్స్ వంటి చల్లని డెజర్ట్స్ కూడా తయారు చేస్తారు. కొన్ని దేశాల్లో దీన్ని సాల్సా వంటి కారంగా ఉండే వంటకాలతో కూడా వడ్డిస్తారు. దీని స్వల్ప తీపి రుచి మసాలా రుచిని సమతుల్యం చేస్తుంది. కాక్టస్ పండ్లు కొనేటప్పుడు గట్టిగా ఉండి స్వల్పంగా మెత్తగా అనిపించే వాటిని ఎంచుకోవాలి. చాలా గట్టిగా ఉంటే ఇంకా పండని అవకాశం ఉంది. మరీ ఎక్కువగా మెత్తబడితే పండు పాతదై ఉండొచ్చు. తొక్క తీసిన తర్వాత ఫ్రిజ్‌లో గాలి చొరబడని డబ్బాలో పెట్టి రెండు రోజుల్లోపు తింటే తాజాగా ఉంటుంది. మొదట చూసినప్పుడు భయపెట్టేలా కనిపించినా సరైన విధంగా కట్ చేసి తింటే కాక్టస్ పండు ఎంతో రుచికరమైనది. పోషకాలు, తేమ, చల్లదనాన్ని అందించే ఈ ప్రత్యేక పండును ఆహారంలో చేర్చుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.

దీన్ని కట్ చేయడంలో జాగ్రత్తలు పాటించాలి..



## శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను గణనీయంగా తగ్గించే అవకాడో..

# రోజూ తీసుకుంటే ఎంతో మంచిది..



మనం ఆహారంగా తీసుకోదగిన పండ్లల్లో అవకాడో ఒకటి. ప్రస్తుతం అవకాడో ఫిట్‌నెస్ ప్రియులు ఎక్కువగా తీసుకుంటున్న ఆహారాల్లో ఒకటిగా మారింది. సలాడ్లు, స్మూతీలు, టోస్ట్‌లు, గ్వాకమోలే వంటి వంటకాలలో దీనిని విరివిగా ఉపయోగిస్తున్నారు. తక్కువ చక్కెరలు, మంచి కొవ్వులు అధికంగా ఉండటంతో అవకాడోకు ప్రత్యేక స్థానం ఏర్పడింది. మృదువైన వెన్నలాంటి గుజ్జుతో ఉండే ఈ పండు ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా రెండు వారాల పాటు ప్రతిరోజూ అవకాడో తింటే శరీరంలో కొన్ని మార్పులు కనిపిస్తాయని పేర్కొంటున్నారు.

**కొలెస్ట్రాల్ తగ్గేందుకు..**

అవకాడోలో మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌గా భావించే ఎల్‌డీఎల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. దీంతో గుండె ఆరోగ్యం మెరుగుపడే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ పండులో ఫైబర్‌తోపాటు కొన్ని మొక్కల సమ్మేళనాలు కూడా ఉంటాయి. ఇవి పేగుల్లో మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు సహాయపడతాయి. ఫలితంగా జీర్ణక్రియ మెరుగుపడి జీర్ణాశయ ఆరోగ్యానికి మేలు జరుగుతుందని పేర్కొంటున్నారు. అవకాడోలో పొటాషియం కూడా అధికంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే గుండె సంబంధిత ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. అంతేకాకుండా ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వుల కలయిక వల్ల అవకాడో ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. దీంతో అతిగా తినే అలవాటు తగ్గే అవకాశం ఉంటుంది. రోజుకు అర అవకాడో నుంచి ఒక అవకాడో వరకు తీసుకోవడం చాలామందికి సరిపోతుందని సూచిస్తున్నారు.

**యాంటీ ఆక్సిడెంట్లు అధికం..**

వెన్న, మయోనైస్ లేదా ఎక్కువ క్రీమ్ ఉండే డ్రెస్సింగ్‌లకు బదులుగా అవకాడోను ఉపయోగిస్తే ఆహారంలోని కొవ్వుల నాణ్యత మెరుగుపడుతుందని కూడా నిపుణులు చెబుతున్నారు. అవకాడోలో గ్లుటాథయోన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల కాలేయం హానికర పదార్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుందని పేర్కొంటున్నారు. అలాగే ఇందులో విటమిన్ సి, బి9, ఇ లాంటి యాంటీ ఆక్సిడెంట్ విటమిన్లు ఉండటంతో శరీర కణాలను రక్షించడంలో ఉపయోగపడతాయి. కాలేయ ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే ఖనిజాలు కూడా ఇందులో లభిస్తాయని చెబుతున్నారు. ఒలెక్ యాసిడ్ అనే ఆరోగ్యకరమైన కొవ్వు కూడా అవకాడోలో ఉండటం వల్ల శరీరానికి మంచి శక్తిని అందించడంలో ఇది సహాయపడుతుంది. సరైన మోతాదులో తీసుకుంటే అవకాడో సమతుల ఆహారంలో ఆరోగ్యకరమైన ఎంపికగా ఉపయోగపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

## చియా సీడ్స్, గుమ్మడి విత్తనాలు వంటి సీడ్స్‌ను రోజులో ఏ సమయంలో ఎలా తీసుకుంటే మేలు చేస్తాయి?

నేటి తరుణంలో ఆరోగ్యం మీద అవగాహన రావడంతో చాలా మంది విత్తనాలను ఆహారంగా తీసుకుంటున్నారు. విత్తనాలు చాలా మందికి ఇప్పుడు ఆరోగ్యకరమైన ఆహారంలో ముఖ్యమైన భాగంగా మారిపోయాయని చెప్పవచ్చు. చియా సీడ్స్ నుంచి గుమ్మడి గింజలు, సన్‌ఫ్లవర్ సీడ్స్ వరకు చాలామంది రోజూ తీసుకుంటున్నారు. వీటిలో ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంతో శరీరానికి ఎన్నో ప్రయోజనాలు అందుతాయి. అయితే వీటిని సరైన సమయంలో, సరైన విధంగా తీసుకోకపోతే పూర్తి పోషకాలు శరీరానికి అందకపోవచ్చని నిపుణులు చెబుతున్నారు. చిన్న చిన్న మార్పులతోనే వీటి ప్రయోజనాలను మరింతగా పొందవచ్చని సూచిస్తున్నారు. ఏయే విత్తనాలను ఎలా, ఎప్పుడు తీసుకోవాలో వారు వివరిస్తున్నారు. చియా సీడ్స్ ప్రస్తుతం ఎక్కువగా ఉపయోగిస్తున్న విత్తనాలలో ఒకటి. ఇవి ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు. ఇందులో ఉండే సొల్యూబుల్ ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే రోజంతా రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో కూడా ఉపయోగపడుతుంది. ఇది శరీరంలో శక్తి సమతుల్యతకు, కొవ్వు తగ్గించుకోవడానికి తోడ్పడుతుంది. అలాగే చియా సీడ్స్‌ను నేరుగా తినడం కంటే ముందుగా నీటిలో నానబెట్టడం మంచిదని సూచిస్తున్నారు. ఒక గ్లాస్ నీటిలో వేసి కొంతసేపు ఉంచితే అవి విస్తరించి జెల్‌లా మారతాయి. ఆ తరువాత అదే నీటితో కలిసి తీసుకుంటే శరీరం పోషకాలను సులభంగా గ్రహిస్తుంది.



**పొద్దు తిరుగుడు, గుమ్మడి విత్తనాలు..**

సన్‌ఫ్లవర్, గుమ్మడి విత్తనాలను చాలామంది ఎప్పుడైనా స్నాక్‌లా తింటుంటారు. అయితే మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల మధ్య తీసుకుంటే మరింత ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు. మధ్యాహ్న భోజనంలో ఉండే మంచి కొవ్వులు ఈ విత్తనాల్లోని జింక్, మెగ్నీషియం వంటి ఖనిజాలను శరీరం బాగా గ్రహించేందుకు సహాయపడతాయి. ఈ విత్తనాలను తేలికగా డ్రై రోస్ట్ చేసి తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల వాటి పోషకాలు నిల్వ ఉండటమే కాకుండా జీర్ణం కావడం కూడా సులభమవుతుంది. అదే విధంగా బేసిల్ సీడ్స్ వేసవిలో ఎక్కువగా ఉపయోగపడే విత్తనాలుగా భావిస్తారు. ఇవి శరీరానికి చల్లదనాన్ని అందించడంలో సహాయపడతాయి. మధ్యాహ్న భోజనం ముందు, అంటే మిడ్ మార్నింగ్ సమయంలో తీసుకుంటే శరీరం పోషకాలను బాగా గ్రహిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

**బేసిల్ సీడ్స్..**

వేసవిలో శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచడంలో కూడా బేసిల్ సీడ్స్ కూడా ఉపయోగపడతాయి. ఈ సీడ్స్‌ను కూడా ముందుగా నీటిలో నానబెట్టాలి. అవి విస్తరించిన తర్వాత తీసుకుంటే చల్లదనంతో పాటు హైడ్రేషన్ ప్రయోజనాలు మరింతగా అందుతాయి. విత్తనాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసినా, వాటిని ఎలా తీసుకుంటున్నామన్నది కూడా అంతే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. సరైన సమయంలో తీసుకోవడం, కొన్ని విత్తనాలను నానబెట్టి తీసుకోవడం వల్ల ఫైబర్, ఖనిజాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరానికి మెరుగ్గా అందుతాయి. కాబట్టి ఇకపై విత్తనాలను తీసుకునేటప్పుడు సమయం, విధానం రెండింటినీ గమనిస్తే ఆరోగ్య ప్రయోజనాలు మరింతగా పొందవచ్చని వారు సూచిస్తున్నారు.

బిజినెస్

## అంతర్జాతీయ మార్కెట్ల ఎఫెక్ట్..
## దిగివస్తున్న బంగారం, వెండి ధరలు..
## ఒక్కరోజే రూ15 వేలు తగ్గిన వెండి..!




అంతర్జాతీయ మార్కెట్లలోని పరిణామాల ప్రభావంతో దేశీయంగా బంగారం, వెండి ధరలు దిగివస్తున్నాయి. దేశీయ బులియన్ మార్కెట్‌లో ఇవాళ కూడా బంగారం, వెండి ధరలు నేలచూపులు చూశాయి. అంతర్జాతీయ అనిశ్చితులు, యూఎస్ డెట్ సెక్యూరిటీలపై రాబడులు పెరగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం లాంటి అంశాలు దేశంలో పసిడి, వెండి ధరలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా ఈ విలువైన లోహాల ధరలు మరోసారి భారీగా తగ్గాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ అందించిన సమాచారం ప్రకారం.. ఇవాళ ఉదయం 10 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో ధరలు గణనీయంగా తగ్గాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర శుక్రవారంతో పోలిస్తే రూ.980 తగ్గి రూ.1,56,930కి పడిపోయింది. అదేవిధంగా 22 క్యారెట్ల ఆభరణాల బంగారం ధర కూడా 10 గ్రాములకు రూ.900 తగ్గి రూ.1,43,850 వద్ద స్థిరపడింది. బంగారం బాటలోనే వెండి ధర కూడా నడిచింది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధరపై ఏకంగా రూ.15,000 మేర పతనం నమోదైంది. ఈ భారీ తగ్గుదలతో ఇవాళ కిలో వెండి ధర రూ.2.9 లక్షలకు దిగివచ్చింది. గ్లోబల్ మార్కెట్‌లోని మార్పులే దేశీయంగా ధరల తగ్గుదలకు కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

### ఆ రాష్ట్రంలో క్యాబ్, బైక్ ట్యాక్సీలపై నిషేధం!




నగరాల్లో ఎక్కడికి వెళ్లాలన్నా.. ఓలా, ఉబర్, ర్యాపిడో వంటివి బుక్ చేసుకుని వెళ్లిపోతుంటారు. అయితే మహారాష్ట్ర స్టేట్ గవర్నమెంట్ క్యాబ్, రైడ్ సేవలను నిలిపివేయాలని.. యాపిల్, గూగుల్ తమ యాప్ స్టోర్స్ నుంచి సంబంధిత యాప్స్ తొలగించాలని నోటీసులు జారీ చేసింది. రాష్ట్రంలో అక్రమంగా బైక్, ట్యాక్సీ సేవలను నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వచ్చిన తరువాత ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. మహారాష్ట్రలో బైక్ ట్యాక్సీలు చట్టవిరుద్ధంగా నడుస్తున్నాయి, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని వాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్ సైబర్ విభాగానికి రాసిన లేఖలో వెల్లడించారు. ఆ కంపెనీల యజమానులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాపిడోకు అగ్రిగేటర్ లైసెన్స్ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిరాకరించడంతో, 2022 చివరిలో బైక్ ట్యాక్సీలతో కొనసాగుతున్న వివాదం ప్రారంభమైంది. రాపిడో సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ, జనవరి 2023 నాటికి అన్ని బైక్ ట్యాక్సీ సేవలు నిలిపివేశారు. చివరికి బైక్ ట్యాక్సీల కోసం ఒక అగ్రిగేటర్ విధానాన్ని రూపొందించమని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రపంచ ఏఐ దిగ్గజంగా టీసీఎస్

భారతీయ ఐటీ రంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతూ ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన, అతిపెద్ద ఏఐ ఆధారిత టెక్నాలజీ సర్వీసెస్ కంపెనీగా అవతరించడమే తమ అంతిమ లక్ష్యమని దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ప్రకటించింది. కంపెనీ వార్షిక నివేదిక (2025-26)లో భాగంగా వాటాదారులకు రాసిన లేఖలో టీసీఎస్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ కె.కృతివాసన్ ఈ కీలక విషయాలను వెల్లడించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అంతర్జాతీయ కార్పొరేట్ రంగంలో ఏఐ సాంకేతికతకు ఒక కీలక మలుపు అన్నారు. క్లయింట్లు కేవలం ప్రయోగాత్మక పైలట్ ప్రాజెక్టులకే పరిమితం కాకుండా తమ వ్యాపార సామ్రాజ్యాల్లో పెద్ద ఎత్తున ఏఐని విస్తరిస్తున్నారని స్పష్టం చేశారు. టీసీఎస్ గ్లోబల్ మార్కెట్‌లో తన పట్టును ఎంత బలంగా నిలుపుకుందో ఈ గణాంకాలు నిరూపిస్తున్నాయి. ఏడాదికి 50 మిలియన్ డాలర్లకు పైగా ఆదాయాన్ని అందించే కంపెనీ అగ్రశ్రేణి 139 క్లయింట్లలో.. ఏకంగా 130 మంది తమ ఏఐ సేవల భాగస్వామిగా టీసీఎస్‌ను ఎంచుకున్నారని కృతివాసన్ ప్రకటించారు. 'ఏఐ సృష్టిస్తున్న అపారమైన అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ-నేతృత్వంలోని టెక్నాలజీ సర్వీసెస్ కంపెనీగా మారాలనే సాహసోపేతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. మౌలిక సదుపాయాలు నుంచి ఇంటెలిజెన్స్ వరకు ఫుల్ స్టాక్ ఏఐ సేవలను అందించడమే మా వ్యూహం' అని కృతివాసన్ చెప్పారు.

**మూడు రెట్లు పెరిగిన ఏఐ శ్రామిక శక్తి**

ఈ భారీ సాంకేతిక మార్పును తట్టుకునేందుకు వీలుగా టీసీఎస్ తన శ్రామిక శక్తిని దూకుడుగా సన్నద్ధం చేస్తోంది.




ప్రస్తుతం కంపెనీలో 2,70,000 మందికి పైగా ఉద్యోగులు అధునాతన ఏఐ నైపుణ్యాలను కలిగి ఉన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సంఖ్య ఏకంగా మూడు రెట్లు పెరగడం గమనార్హం.

**డిజిటల్ ప్రాజెక్టులు..**

గ్లోబల్ మార్కెటతోపాటు భారతదేశ డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో టీసీఎస్ అత్యంత కీలక పాత్ర పోషించిందని సీఈఓ హైలైట్ చేశారు. గవర్నమెంట్ ఇ-మార్కెట్ ప్లేస్: రూ. 5 లక్షల కోట్లకు పైగా ప్రభుత్వ కొనుగోళ్లతో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్‌గా దీనిని విస్తరించింది. ఎస్‌బీఐ యోనో 2.0: 10 భాషల్లో ఏకంగా 20 కోట్ల మంది వినియోగదారులకు అత్యంత వేగవంతమైన సేవలు అందించేలా దీనిని అప్‌గ్రేడ్ చేసింది. ఈ-పాస్‌పోర్ట్: కోటికి పైగా ఈ-పాస్‌పోర్ట్‌ల జారీతో పౌర సేవలను ఆధునీకరించింది. ఆర్‌బీఐ డేటా మేనేజ్‌మెంట్: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక విశ్లేషణల కోసం 250 టీబీ డేటాను నిర్వహించగల అత్యాధునిక డేటా మేనేజ్మెంట్ సిస్టమ్‌ను నిర్మించింది.

# 600 మీటర్ల దూరం.. అందుకే జాబ్ రిజెక్ట్!

ఈ మధ్యకాలంలో ఉద్యోగ నియామక ప్రక్రియలో విచిత్రమైన సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఇందులో భాగంగానే ఒక ఉద్యోగ అభ్యర్థికి వచ్చిన రిజెక్షన్ మెయిల్ అందరి దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా కంపెనీలు అభ్యర్థిని తిరస్కరించేటప్పుడు.. క్వాలిఫికేషన్, స్కిల్స్ వంటివి చూస్తాయి. తమకు అవసరమైన స్కిల్ ఉన్నవారిని ఎంపిక చేసుకుంటాయి. లేకుంటే రిజెక్ట్ చేస్తాయి. కానీ.. అభ్యర్థి పనిచేసిన పాత ఆఫీస్ 600 మీటర్ల దూరంలో ఉండటం వల్ల రిజెక్ట్ చేస్తున్నట్లు కంపెనీ మెయిల్ ద్వారా వెల్లడించింది. కంపెనీకి సంబంధించిన భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ కారణం చదివిన తరువాత చాలా మంది ఆశ్చర్యపోయారు. సాధారణంగా కంపెనీలలో గోప్యత అనేది ఉద్యోగి బాధ్యత. కాబట్టి దీనికి కొన్ని సెక్యూరిటీ పాలసీలు ఉంటాయి. కానీ.. కేవలం భౌగోళిక దూరం ఆధారంగా ఉద్యోగిని తిరస్కరించడం అనేది చాలా మందికి అర్థం కాని విషయం అయ్యింది. సోషల్ మీడియాలో ఈ పోస్ట్ వైరల్ అయిన తరువాత, చాలామంది వినియోగదారులు దీనిపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కొందరు ఇది



పాతకాలపు ఆలోచన అని విమర్శించారు. నేటి డిజిటల్ ప్రపంచంలో సమాచారం ఎప్పుడైనా, ఎక్కడైనా చేరవచ్చు. కాబట్టి, కేవలం ఆఫీసుల మధ్య దూరం ఆధారంగా గోప్యత భంగం కలుగుతుందని భావించడం సరైనది కాదని అన్నారు.

స్పోర్ట్స్

# కెప్టెన్‌గా ఫాతిమా సనా..
# ఐదుగురికి తొలిసారి ప్రపంచకప్ ఛాన్స్!

పదో సీజన్ మహిళల పొట్టి వరల్డ్‌కప్ కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు స్క్వాడ్‌ను ప్రకటించింది. ముక్కోణపు సిరీస్‌ను, ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకొని ఫాతిమా సనా కెప్టెన్‌గా 15 మందితో కూడిన బృందాన్ని సెలెక్టర్లు ఎంపిక చేశారు. సీనియర్లతో పాటు ప్రతిభావంతులైన జూనియర్లకు ప్రాధాన్యమిచ్చారు. అంతేకాదు రిజర్వ్ ప్లేయర్లుగా ఏకంగా ఆరుగురిని పాక్ బోర్డు తీసుకుంది. వన్డే ప్రపంచకప్‌లో పాక్‌ను నడిపించిన ఫాతిమా సనా పొట్టి కప్‌లోనూ కెప్టెన్‌గా ఎంపికైంది. సీనియర్లు మునీబా అలీ, అలియా రియాజ్, సదియా ఇక్బాల్, డయానా బైగ్, తస్మియా రుబబ్, తుబ హసన్‌లకు స్క్వాడ్‌లో చోటు దక్కింది. అండర్ -19 క్రికెట్‌లో అదరగొట్టిన ఇమన్ ఫాతిమా, నటాలియా పర్వేజ్, రమీన్ షమీమ్, సైరా జుబీన్‌లు మొదటిసారి ప్రపంచకప్ ఆడబోతున్నారు. ఈ పదిహేను మంది పోను.. ఆరుగురు రిజర్వ్ ప్లేయర్లుగా ఎంపికయ్యారు.

**పాకిస్థాన్ స్క్వాడ్ :** ఫాతిమా సనా(కెప్టెన్), అలియా రియాజ్, అయేషా జఫర్, డయానా బైగ్, ఎమన్ ఫాతిమా, గుల్ ఫెరోజా, ఇరామ్ జవేద్, మునీబా అలీ(వికెట్ కీపర్), నష్రా సంధు, నటాలియా పర్వేజ్, రమీన్ షమీమ్, సడియా ఇక్బాల్, సైరా జబీన్, తస్మియా రుబబ, తుబ హసన్.

రిజర్వ్ ప్లేయర్లు -- అంబర్ కైనత్, మొమినా రియాసత్, సదాఫ్ షమాస్, సిద్రా అమిన్, సైయదా అరూబ్, ఉమే హనీ. జూన్ 12 నుంచి ఇంగ్లండ్ వేదికగా టీ20 వరల్డ్‌కప్




మొదలవ్వనుంది. అంతకంటే ముందు ఐర్లాండ్, పాకిస్థాన్, వెస్టిండీస్ ముక్కోణపు సిరీస్‌లో తలపడనున్నాయి. ఈ మూడు జట్ల మధ్య డబ్లిన్‌లో మే 28 నుంచి జూన్ 4 వ తేదీ ఈ సిరీస్ జరుగనుంది. ప్రపంచకప్ లీగ్ దశ తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్ జూన్ 14న భారత జట్టును ఢీకొట్టనుంది. జూన్ 17న దక్షిణాఫ్రికాతో, జూన్ 20 వ తేదీన బంగ్లాదేశ్‌తో, జూన్ 23న ఆస్ట్రేలియా, జూన్ 27వ తేదీన నెదర్లాండ్స్‌తో పాక్ తలపడనుంది.

### కొంప ముంచిన ఆకాశ్ సింగ్!..
### ఐపీఎల్‌లో వాటిపై నిషేధం?



చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ పేసర్ ఆకాశ్ మహరాజ్ సింగ్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. నాలుగు ఓవర్ల కోటా పూర్తి చేసిన ఈ లెఫ్టార్మ్ ఫాస్ట్ బౌలర్.. 26 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు కూల్చాడు. తన అద్భుత స్పెల్‌తో చెన్నై టాపార్డర్‌ను ఆకాశ్ సింగ్ కుదేలు చేశాడు. ఓపెనర్లు సంజూ శాంసన్ (20), రుతురాజ్ గైక్వాడ్ (13).. వన్‌డౌన్ బ్యాటర్ ఉర్విల్ పటేల్ (6)ను పెవిలియన్‌కు పంపి చెన్నైని నామమాత్రపు స్కోరు (187)కు పరిమితం చేయడంలో కీలక పాత్ర పోషించాడు. అయితే, కీలక వికెట్లు తీసిన సంతోషంలో ఆకాశ్ సింగ్ సెలబ్రేషన్స్ చేసుకున్న తీరు క్రీడా వర్గాల్లో చర్చకు దారితీసింది. "అక్కీ ఆన్ ఫైర్.. టీ20 మ్యాచ్‌లో వికెట్లు ఎలా తీయాలో ఆకాశ్‌కు తెలుసు" అని రాసి ఉన్న నోట్ చూపించాడు. ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఆకాశ్ సింగ్ చర్యపై విమర్శల వర్షం కురుస్తోంది. 'పేపర్ ట్రెండ్' మానుకుంటే మంచిదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్ అభిషేక్ శర్మ.. "ఇది ఆరెంజ్ ఆర్మీ కోసం" అంటూ తన విధ్వంసకర ఇన్నింగ్స్‌ను అభిమానులకు అంకితమిస్తూ నోట్ చూపించాడు. అప్పటి నుంచి ఈ ట్రెండ్ మొదలైంది. ఇక ఇటీవల ముంబై ఇండియన్స్ బౌలర్ రఘు శర్మ సైతం ఇదే తరహాలో నోట్ చూపిస్తూ సెలబ్రేట్ చేసుకున్నాడు. గత మ్యాచ్‌లో చెన్నై స్టార్ ఉర్విల్ పటేల్ సైతం.. "ఈ ఇన్నింగ్స్ నీకోసమే నాన్నా" అని రాసి ఉన్న పేపర్ చూపించాడు. తాజాగా ఆకాశ్ ఇదే పనిచేశాడు. ఈ నేపథ్యంలో సౌతాఫ్రికా దిగ్గజ పేసర్ డేల్ స్టెయిన్ ఘాటుగా స్పందించాడు. "ఈ పేపర్లను పక్కనపెట్టాల్సిన సమయం వచ్చింది. ఇకపై ఇదేమీ ట్రెండ్ కాబోదు. నిజం చెప్పాలంటే గతంలోనూ దీనిని ట్రెండ్‌గానూ ఎవరూ గుర్తించలేదు" అని ఎక్స్ వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నాడు. ఇక భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ఈఎస్‌పీఎన్‌క్రిక్ఇన్ఫోతో మాట్లాడుతూ.. "అతడి అభివ్యక్తి అది. అయితే, చాలా మందికి ఇది నచ్చలేదు. ఇదొక రకంగా సరదాగా.. అదే సమయంలో చెత్తగా ఉంది.

### త్వరలో భారత్-పాక్ టెస్ట్ సిరీస్..?



క్రికెట్ అభిమానులకు శుభవార్త. భారత్-పాక్ మధ్య టెస్ట్ మ్యాచ్‌లు మళ్లీ మొదలుకానున్నాయని ప్రచారం జరుగుతుంది. ఈ దిశగా ఐసీసీ అడుగులు వేస్తున్నట్లు తెలుస్తుంది. త్వరలో ఐసీసీ నిర్వహించబోయే కీలక సమావేశాల్లో ఈ అంశంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ భవిష్యత్ నిర్మాణంపై చర్చించేందుకు ఐసీసీ ఈ నెలాఖర్లో (మే 30, 31) అహ్మదాబాద్‌లో బోర్డు సమావేశాలు నిర్వహించనుంది. ఈ సమావేశాల్లో టెస్టు క్రికెట్ విస్తరణతో పాటు భారత్, పాక్ మధ్య ద్వైపాక్షిక టెస్టు సిరీస్ పునరుద్ధరణ అంశం ప్రధాన చర్చగా మారే అవకాశముంది. ఈ సమావేశాలకు బీసీసీఐ, పీసీబీ అధ్యక్షులు హాజరవుతారు. పీసీబీ చీఫ్ నక్వీ ఈ మీటింగ్‌కు వర్చువల్‌గా అటెండ్ అవుతాడని తెలుస్తుంది. కాగా, భారత్, పాక్ మధ్య మళ్లీ టెస్టు సిరీస్ జరగొచ్చన్న చర్చ ఇరు దేశాల క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి రేపుతోంది. ఇటీవల బంగ్లాదేశ్ పర్యటనలో నక్వీ మాట్లాడుతూ.. తదుపరి ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్‌లో అన్ని దేశాలతో టెస్టులు ఆడేందుకు సిద్ధంగా ఉన్నామని వ్యాఖ్యానించారు. దీంతో భారత్‌తో టెస్టు సిరీస్‌పై ఊహాగానాలు మరింత పెరిగాయి. భారత్, పాక్ చివరిసారిగా 2007-08లో టెస్టు సిరీస్ ఆడాయి. ఆ తర్వాత రెండు దేశాల మధ్య రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ద్వైపాక్షిక టెస్టు క్రికెట్ పూర్తిగా నిలిచిపోయింది. ప్రస్తుతం ఐసీసీ సమావేశాల్లో దీనిపై ప్రత్యక్ష నిర్ణయం వచ్చే అవకాశం లేకపోయినా, భవిష్యత్ చర్చలకు ఇది బాటలు వేయొచ్చని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి.

**12 జట్లు**

టెస్టు క్రికెట్ భవిష్యత్‌పై అధ్యయనం చేసేందుకు ఐసీసీ గతేడాదే మాజీ న్యూజిలాండ్ క్రికెటర్ రోజర్ ట్వోస్ ఆధ్వర్యంలో ప్రత్యేక వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ను ప్రస్తుతం ఉన్న 9 జట్ల నుంచి 12 జట్లకు విస్తరించాలని సూచించినట్లు సమాచారం. ఈ ప్రతిపాదనకు ఆమోదం లభిస్తే ఆఫ్ఘనిస్తాన్, జింబాబ్వే, ఐర్లాండ్ వంటి జట్లకు కూడా డబ్ల్యూటీసీలో చోటు దక్కే అవకాశం ఉంటుంది.

**ఒకే టెస్ట్‌తో సిరీస్**

ఈ సమావేశాల్లో ఒకే టెస్టుతో సిరీస్ నిర్వహించే ప్రతిపాదన కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రతి డబ్ల్యూటీసీ సిరీస్‌లో కనీసం రెండు టెస్టులు తప్పనిసరి. అయితే చిన్న క్రికెట్ బోర్డుల ఆర్థిక భారం తగ్గించేందుకు, మరిన్ని జట్లకు టెస్టు అవకాశాలు కల్పించేందుకు ఒకే టెస్టు సిరీస్ మోడల్‌పై ఐసీసీ ఆలోచిస్తున్నట్లు సమాచారం.

# వ్యూస్ కోసం దిగజారొద్దు.. జర్నలిస్టులకు మాళవిక మోహనన్ స్ట్రాంగ్ కౌంటర్



ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో తమిళనాడు మీడియా ప్రతినిధులు అడిగిన కొన్ని ప్రశ్నలపై ప్రముఖ నటి మాళవిక మోహనన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. నిన్న తాను ఒక కార్యక్రమానికి హాజరయ్యానని, తమిళనాడు మీడియా మరియు జర్నలిస్టుల పట్ల తనకు ఎంతో గౌరవం ఉన్నప్పటికీ, అక్కడ జరిగిన సంఘటన తనను బాధించిందని ఆమె పేర్కొన్నారు. నిన్నటి ఈవెంట్‌లో ఒకరిద్దరు రిపోర్టర్లు పదే పదే చాలా అసభ్యకరమైన, అనవసరమైన ప్రశ్నలు అడిగారని, కేవలం వ్యూస్, పాపులారిటీ కోసమే వారు అలా ప్రవర్తించారని ఆమె మండిపడ్డారు. దళపతి విజయ్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఆయనతో తనకు గత ఏడేళ్లుగా మంచి పరిచయం ఉందని మరియు ఆయనపై తనకు ఎంతో గౌరవం ఉందని తెలిపారు. విజయ్‌ని తన మంచి స్నేహితుడిగా భావించడానికి తాను ఎప్పుడూ గర్వపడతానని, ఒక నటుడిగా మరియు వ్యక్తిగా ఆయన సాధించిన ఎదుగుదలను, అద్భుతమైన ప్రయాణాన్ని పక్కనుండి చూడటం ఒక గొప్ప అనుభూతి అని ఆమె వివరించారు. భవిష్యత్తులో జరిగే ప్రెస్ మీట్‌లలో లేదా మీడియా సమావేశాలలో సెలబ్రిటీలను గౌరవిస్తూ, మర్యాదపూర్వకంగా ప్రశ్నలు అడగాలని, అది అందరికీ మంచిదని ఆమె కోరారు.

# అనుపమ పరమేశ్వరన్ 'మరీచిక' ట్రైలర్ విడుదల





టాలీవుడ్ యంగ్ హీరో విరాజ్ అశ్విన్, స్టార్ హీరోయిన్లు రెజీనా కాసాండ్రా, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మరీచిక' సతీష్ కాసెట్టి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా చిలకా ప్రోడక్షన్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, మేఘన చిలకా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సస్పెన్స్, లవ్ అండ్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా అధికారిక ట్రైలర్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది. ఈ సినిమా ట్రైలర్ చూస్తుంటే.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రానికి 'మ్యూజికల్ మాస్ట్రో' ఇళయరాజా సంగీతం అందించడం విశేషం. ఆయన అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అద్భుతమైన కథాంశంతో వస్తున్న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా మే 29న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.

# కెనీషాతో బ్రేకప్.. మీడియా ముందు జయం రవి కన్నీటి పర్యంతం!




తమిళ స్టార్ హీరో జయం రవి (రవి మోహన్) మీడియా ముందు కన్నీళ్లుపెట్టుకున్నాడు. అతడి ప్రియురాలు పాప్ సింగర్ కెనీషా ఫ్రాన్సిస్ రవితో ఉన్న రిలేషన్‌షిప్‌కి బ్రేకప్ చెబుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. జయం రవి తన భార్య ఆర్తితో విడాకులు ప్రకటించిన రోజు నుంచి, ఈ విడాకులకు కెనీషానే కారణమంటూ సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్, ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలోనే కెనీషాకు సోషల్ మీడియాలో తీవ్రమైన వేధింపులు, చంపేస్తామనే హత్యా బెదిరింపులు కూడా వచ్చాయి. ఈ వివాదాలపై తాజాగా కెనీషా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక సుదీర్ఘమైన ఎమోషనల్ పోస్ట్ పెడుతూ, తాను ఈ వ్యవహారం నుంచి పూర్తిగా తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ వివాదాలు, ట్రోలింగ్స్ వల్ల తీవ్ర మనస్తాపానికి గురయ్యానని, అందుకే చెన్నై నగరాన్ని సైతం వదిలి వెళ్లిపోతున్నట్లు ఆమె తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో మీడియా ముందుకు వచ్చిన నటుడు జయం రవి తీవ్ర ఆవేదనకు లోనై, కన్నీటి పర్యంతమయ్యారు. జయం రవి మీడియా ముందు మాట్లాడుతూ.. ఒక ప్రముఖ నటి తన జీవితాన్ని నాశనం చేసిందని ఆరోపించిన ఆయన, గత 14 ఏళ్ల వైవాహిక జీవితంలో తాను ఒక బానిసలా బతికానని ఆవేదన చెందారు. తాను కష్టపడి సంపాదించిన కోట్లాది రూపాయల ఆస్తులన్నీ భార్య వైపు వాళ్లే ఉంచుకున్నారని, కనీసం తన పేరు మీద ఒక్క బ్యాంక్ అకౌంట్ కూడా లేకుండా చేశారని, ప్రస్తుతం తాను అద్దె ఇంట్లో ఉంటున్నానని తెలిపారు. ఇల్లు వదిలి వచ్చేటప్పుడు తన చేతిలో ఏమీ లేదని, తన డబ్బును తన ఇష్టప్రకారం ఖర్చు పెట్టుకునే స్వేచ్ఛ కూడా ఇవ్వలేదని చెప్పారు. సినిమాల్లో మహిళల హక్కుల గురించి మాట్లాడే తాను, మహిళలను ఎప్పుడూ తప్పుగా మాట్లాడనని, 45 ఏళ్ల వయసులో తాను అమ్మాయిల వెంట పడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. తనను అర్థం చేసుకుని తోడుగా నిలిచిన కెనీషాను కూడా టార్గెట్ చేసి పంపించేశారని మండిపడ్డారు. తన పిల్లల కోసమే తాను ఇన్నాళ్లూ బతికానని, కానీ ఇప్పుడు కనీసం తన పిల్లలను కూడా చూడనివ్వడం లేదని, వాళ్లను స్కూలుకు కూడా సెక్యూరిటీ గార్డుల కాపలాతో పంపుతున్నారని రవి మోహన్ తీవ్ర ఆక్రోశం వెళ్లగక్కారు. నా పిల్లల భవిష్యత్తు కోసమే ఇన్నాళ్లూ నోరు మూసుకుని ఉన్నానని.. నా వ్యక్తిగత జీవితాన్ని సరిదిద్దుకున్నాకే మళ్లీ సినిమాల్లోకి వస్తానని, అంతవరకు తాను నటించనని రవి స్పష్టం చేశారు. చివరగా రవి మోహన్ మాట్లాడుతూ 'మూడక్షరాల ఇడ్లీ నటి' ఒకరు తన జీవితాన్ని నాశనం చేశారని, ఆమె ఎన్ని కుటుంబాలను కూల్చిందో తాను చెప్పాలా అని నిలదీశారు. తాను అనుకుంటే ఒకే రోజులో విడాకులు తీసుకునేవాడినని, కానీ తన పిల్లల కోసమే ఇన్నాళ్లూ మౌనంగా ఉన్నానని, ఇకపై నన్ను రెచ్చగొట్టవద్దంటూ మండిపడ్డారు. రవి మోహన్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ పరిశ్రమలో తీవ్ర దుమారం రేపుతుండగా, ఆ 'మూడక్షరాల నటి' ఎవరనే దానిపై సర్వత్రా చర్చ నడుస్తోంది.

# స్టార్ హీరో సినిమాలో ఎన్టీఆర్ గెస్ట్ రోల్.. ఊహించని పాత్రలో తారక్..!!



ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ డ్రాగన్ (ప్రచారంలో ఉన్న పేరు) చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో కన్నడ భామ రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తుంది. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. సాధారణంగా టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఎప్పుడూ రకరకాల గాసిప్స్, క్రేజీ కాంబినేషన్ల గురించిన వార్తలు చక్కర్లు కొడుతూనే ఉంటాయి. తాజాగా ఫిల్మ్‌నగర్ వర్గాల్లో విపరీతమైన హల్‌చల్ సృష్టిస్తున్న ఒక వార్త నందమూరి, మాస్ మహారాజా అభిమానులను ఎంతగానో ఆకర్షిస్తోంది. మాస్ మహారాజా రవితేజ హీరోగా, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఇరుముడి' (=77). ఇదివరకే ఈ మూవీపై అధికారిక ప్రకటన వచ్చింది. ఈ సినిమాకు సంబంధించిన ఒక సంచలన గాసిప్ ఇప్పుడు టాలీవుడ్ 'గాసిప్ గ్యారేజ్'లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో అత్యంత కీలకమైన, దైవిక ప్రాధాన్యత కలిగిన అయ్యప్ప స్వామి పాత్రలో గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ (చీ=) గెస్ట్ రోల్‌లో కనిపించబోతున్నారనే ప్రచారం గట్టిగా సాగుతోంది. అయితే దీనిపై ఇప్పటివరకు క్లారిటీ రాలేదు. కానీ ఫిల్మ్ వర్గాల్లో ఈ న్యూస్ మాత్రం హల్చల్ చేస్తుంది. ఇటీవలే విడుదలైన 'ఇరుముడి' ఫస్ట్ లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచేసింది. రవితేజ ఇందులో నల్లటి దుస్తులు ధరించి, మెడలో మాల వేసుకుని భక్తిభావంతో ఉన్న ఒక పవర్‌ఫుల్ అయ్యప్ప స్వామి భక్తుడిగా (స్వామి మాలధారిగా) కనిపిస్తున్నారు. ఒకవైపు భక్తి, మరోవైపు తండ్రి-కూతుళ్ల మధ్య సాగే ఎమోషనల్ డ్రామాగా ఈ సినిమాను శివ నిర్వాణ మలుస్తున్నారు. కథ ప్రకారం చిత్రంలో ఒక ప్రత్యేక సన్నివేశంలో గానీ, లేదా క్లైమాక్స్ వైపు వెళ్లే క్రమంలో గానీ అయ్యప్ప స్వామి వారి దివ్య రూపం లేదా దైవికమైన ఎపిసోడ్ ఒకటి ఉంటుందని తెలుస్తోంది. ఈ పాత్ర కేవలం కొన్ని నిమిషాల పాటే ఉన్నప్పటికీ, సినిమా మొత్తాన్ని ఒక ఊపు ఊపేసేలా ఎంతో పవర్‌ఫుల్‌గా డిజైన్ చేశారట. ఈ పాత్రకు ఎవరైనా పెద్ద స్టార్ హీరో అయితేనే న్యాయం జరుగుతుందని భావించిన చిత్ర బృందం, జూనియర్ ఎన్టీఆర్ పేరును పరిశీలిస్తున్నట్లు ఇండస్ట్రీ టాక్. ఎన్టీఆర్ గతంలో నిజ జీవితంలో కూడా పలుమార్లు అయ్యప్ప దీక్షను ఎంతో నిష్ఠతో తీసుకున్నారు. ఆయన గంభీరమైన వాయిస్, నటనలోని దైవిక తీక్షణత ఈ పాత్రకు నూటికి నూరు పాళ్ళు సరిపోతాయని దర్శకుడు భావిస్తున్నట్లు సమాచారం. రవితేజ , జూనియర్ ఎన్టీఆర్ మధ్య రియల్ లైఫ్‌లో ఎంతో మంచి స్నేహబంధం ఉంది. ఒకవేళ ఈ వార్త కనుక నిజమైతే, వీరిద్దరి కాంబినేషన్‌ను ఒకే స్క్రీన్‌పై చూడటం అభిమానులకు పూనకాలు తెప్పించే విషయమే అవుతుంది. ముఖ్యంగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థతో ఎన్టీఆర్‌కు ఉన్న సాన్నిహిత్యం కారణంగా ఈ క్యామియో రోల్ నిజమయ్యే అవకాశాలు ఉన్నాయంటూ నెటిజన్లు లెక్కలు వేస్తున్నారు. ఈ క్రేజీ కాంబినేషన్, 'అయ్యప్ప' పాత్రపై చిత్ర యూనిట్ గానీ, లేదా జూనియర్ ఎన్టీఆర్ టీమ్ గానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇది కేవలం చర్చల దశలోనే ఉందా లేదా కేవలం పుకారు మాత్రమేనా అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.



# జస్ట్ వావ్.. 'పెద్ది' ట్రైలర్‌పై మెగాస్టార్ చిరంజీవి ప్రశంసలు

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది' (రావసంఱ). ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. కాగా, ఈ చిత్రం మే 18న విడుదల కాబోతున్న ట్రైలర్‌ను మెగాస్టార్ చిరంజీవి ముందే వీక్షించారు. ట్రైలర్ చూసిన అనంతరం ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, చిత్ర యూనిట్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ట్రైలర్ గురించి చిరంజీవి ట్వీట్ చేస్తూ.. ఇప్పుడే పెద్ది ట్రైలర్ చూశాను, జస్ట్ వావ్ అంతే! 3 నిమిషాల పాటు సాగిన ఈ ట్రైలర్ ప్యూర్ పవర్ ప్యాక్డ్‌గా ఉంది. చరణ్, బుచ్చిబాబు, రెహమాన్.. ఇలా ఒక్కొక్కరు తమ బెస్ట్ అవుట్‌పుట్ ఇచ్చారు. అందరూ కలిసి బాక్సాఫీస్‌ను రఫ్ఫాడించేశారు. ఈ సినిమా గురించి మనం ఎంత ఊహించుకున్నా, ఈ ట్రైలర్ దాన్ని మించి ఉంటుంది. ఇందులో ఎమోషన్, ఎలివేషన్, మ్యాడ్నెస్ అన్నీ నెక్స్ట్ లెవెల్‌లో ఉన్నాయి అని చిరు కొనియాడారు. ఎప్పటికప్పుడు తన సినిమాలకు లేదా చరణ్ సినిమాలకు సంబంధించిన ఆసక్తికర విషయాలను లీక్ చేస్తూ అభిమానులను అలరించే చిరంజీవి, ఈసారి కూడా తన అలవాటును రిపీట్ చేశారు. "చాలా రోజులయ్యింది మీకు 'చిరు లీక్స్' ఇచ్చి" అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తూ, పెద్ది ట్రైలర్‌లోని ఒక పవర్‌ఫుల్ డైలాగ్‌ను ఆయన లీక్ చేశారు. "మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు... నేను పోరాడాను సారు.. అంటూ ట్రైలర్‌లోని ఈ డైలాగ్ ఎంతో అద్భుతంగా ఉందంటూ మెగాస్టార్ ప్రశంసించారు. ఈ క్రమంలోనే దర్శకుడు బుచ్చిబాబుకు క్షమాపణలు చెబుతూ.. "సారీ బుచ్చిబాబు.. ట్రైలర్ చూశాక కంట్రోల్ తప్పి లీక్ చేయాల్సి వచ్చింది" అంటూ చిరంజీవి చమత్కరించారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం యొక్క ట్రైలర్ మే 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. మెగాస్టార్ స్వయంగా ఇచ్చిన ఈ రివ్యూతో మెగా అభిమానుల్లో, సినీ ప్రేక్షకుల్లో 'పెద్ది' ట్రైలర్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి.

